**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:59 | ఆదివారం, సెప్టెంబర్ 21, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# బతుకమ్మ పండగ..

## గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్ శుభాకాంక్షలు



మిగతాది 2లో

## ట్రంప్ ఉత్తర్వులు..

### ఉమ్మడి ఏపీలోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులపై తీవ్ర ప్రభావం

హైదరాబాద్: హెచ్-1బీ వీసా రుసుం పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెలువరించిన ఉత్తర్వుల వల్ల భారతీయ టెక్ కంపెనీలకు తీవ్రనష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలంగాణ ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.




వివరాలు 2 లో..

## రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి ఫోబియా..



2లో

## దసరా సమీపిస్తున్న వేళ.. భారీగా అక్రమ మద్యం పట్టివేత



2లో

## స్వచ్ఛ ఆంధ్రతో సీజనల్ వ్యాధులు తగ్గింపు



మిగతాది 2లో

- పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం
- నూజివీడు ఉర్దూ పాఠశాలలో మొక్కల నాటకం, ప్రతిజ్ఞ
- రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యంపై భారీగా ఖర్చు
- త్వరలో నూజివీడులో కొత్త శానిటేషన్ మిషన్లు
- రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

## మోదీ బలహీన ప్రధాని : రాహుల్ గాంధీ

- హెచ్1బీ వీసా రుసుముపై కాంగ్రెస్ విమర్శలు
- 2017లోనే హెచ్చరించినా పట్టించుకోలేదన్న రాహుల్
- లక్షలాది మంది యువతకు నష్టం
- ట్రంప్ అవమానిస్తున్నా మోదీ సైలెంట్‌గా ఉన్నారన్న పవన్ ఖేరా
- ఒక పద్ధతి ప్రకారమే భారత్‌పై అమెరికా పట్టు బిగిస్తోందని మనీష్ తివారీ ఆరోపణ
- ట్రంప్ కుట్రలను మోదీ దృష్టికి తీసుకురాలేదని విమర్శ



మిగతాది 2లో

## రూ.100 కోట్ల పరకామణి దొంగ వెనుక వైకాపా నేతలు

- మంత్రి నారా లోకేశ్
- జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలింది
- తితిదే చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతోనే దొంగతనం
- దొంగతనం సొమ్మును రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడిగా పెట్టారు
- హుండీని దోచిన పాపాలతో జగన్ గ్యాంగ్ పాపం పండింది
- పరకామణి వీడియోలు బయటపడ్డాయి, త్వరలో నిందితులే వాస్తవాలు వెల్లడిస్తారు



వైకాపా గజదొంగలు శ్రీవారి సొత్తును కూడా దోచుకున్నారని, వంద కోట్ల పరకామణి దొంగతనం వెనుక ఆ పార్టీ నేతలు ఉన్నారని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. ఈ మేరకు ఒక వీడియోను 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు.

పేజి 2లో ▶

## కీలక డేటాను స్వాధీనం చేసుకున్న అధికారులు

మద్యం ముడుపుల కుంభకోణంలో అనిల్ రెడ్డి
నివాసాలపై సిట్ దాడులు
హైదరాబాద్, చెన్నైలో సోదాలు పూర్తి
సునీల్ రెడ్డి కంపెనీల నుంచి నిధుల బదిలీ
మద్యం ముడుపులను విదేశీ షెల్ కంపెనీలకు బదిలీ
చేసినట్లు అనుమానం
వైసీపీలో ఉక్కపోత

2లో




## ఉల్లి రైతులకు ఆర్థిక చేయూత

- హెక్టారుకు రూ.50 వేలు ఆర్థిక సాయం
- 24,218 మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని మంత్రి టి.జి భరత్ వెల్లడి
- వంద కోట్లకు పైగా భారం పడినా వెనక్కి తగ్గని ప్రభుత్వం
- వైసీపీ ప్రభుత్వం ఉల్లి రైతులను పట్టించుకోలేదు
- రైతుల కష్టానికి కూటమి ప్రభుత్వం గౌరవం ఇస్తోంది



మిగతాది 2లో

## ఎంజేపీ గురుకులాల్లో పదోన్నతులు

మంత్రి సవిత జోక్యంతో కదలిక

30 మందికి ప్రమోషన్లు

టీజీటీలకు పీజీటీలుగా, పీజీటీలకు

ప్రిన్సిపాళ్లుగా ప్రమోషన్

ఆనందం వ్యక్తం చేసిన ఉద్యోగులు

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత జోక్యంతో ఎంజేపీ గురుకులాల్లో పదోన్నతుల సందడి నెలకొంది. గత కొన్నేళ్లుగా పదోన్నతులు లేకపోవడంతో నిరాశలో ఉన్న ఉద్యోగులకు ఊరట లభించింది. మంత్రి సవిత ఆదేశాలతో 30 మందికి పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



టీజీటీలుగా పనిచేస్తున్న 16 మందికి పీజీటీలుగా, పీజీటీలుగా పని చేస్తున్న 14 మందికి ప్రిన్సిపాళ్లుగా ప్రమోషన్లు కల్పించారు. ఈ పదోన్నతులు పొందిన ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తూ, మంత్రి సవితకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఉత్తర్వులను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖా మంత్రి కార్యాలయం జారీ చేసింది.

# బతుకమ్మ పండగ..

## గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్ శుభాకాంక్షలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: బతుకమ్మ పండగ నేపథ్యంలో ఆడబిడ్డలందరికీ సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక అని, ప్రకృతిని ఆరాధిస్తూ చేసుకునే గొప్ప పండగని పేర్కొన్నారు. కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు నిదర్శనమని చెప్పారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని గౌరమ్మను ప్రార్థించినట్లు వెల్లడించారు. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ సైతం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గౌరీమాత అందరికీ ఆయుష్షు, ఆరోగ్యం ఇవ్వాలని ఆకాంక్షించారు.

కష్టాల నుంచి రక్షించి రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని బతుకమ్మను భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ప్రార్థించారు. ప్రజలకు పూల పండగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అస్తిత్వం, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ ప్రతీకగా నిలిచిందన్నారు. ప్రపంచ సంస్కృతీ, సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటుతోందని చెప్పారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని గుర్తుచేసుకున్నారు.

# దసరా సమీపిస్తున్న వేళ.. భారీగా అక్రమ మద్యం పట్టివేత

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా మద్యం అక్రమ రవాణాపై ఎక్సైజ్ అధికారులు దాడులు ముమ్మరం చేశారు. ప్రత్యేక తనిఖీల్లో రంగారెడ్డి, హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో పెద్దఎత్తున నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 585 బాటిళ్లు స్వాధీనం చేసుకోగా, వాటి విలువ సుమారు రూ.21.80 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ జీవన్ కిరణ్ ఆధ్వర్యంలో పహాడీషరీఫ్ వద్ద వాహనాల తనిఖీల్లో గోవా, దిల్లీ, హరియాణా నుంచి మద్యం తీసుకువస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఒక్కొక్కరు 10 నుంచి 15 బాటిళ్లను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. ఈ తనీఖీలో 449 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ డీటీఎఫ్ అధికారులు ధూల్‌పేట్‌లోని ఓ ఇంటిపై దాడి చేసి 72 సీసాలు పట్టుకున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో తనిఖీలు జరిపి 47 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. నాంపల్లి పిస్తా హౌజ్ ప్రాంతంలో దాడి చేసి 136 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.6.80 లక్షలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అక్రమ రవాణా వల్ల తెలంగాణ ఎక్సైజ్ ఆదాయానికి నష్టం వాటిల్లుతుందని, దసరా వరకు ప్రత్యేక దాడులు కొనసాగుతాయని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు.

# హెచ్-1బీ వీసా కొత్త నిబంధనలు.. భారత్ ఏమన్నదంటే..!



హెచ్-1బీ వీసాకు సంబంధించి అమెరికా కొత్త నిబంధనలపై భారత్ స్పందించింది. ఇది ఇరు దేశాల్లో సంస్థలను ప్రభావితం చేయడంతోపాటు ఎన్నో కుటుంబాలకు ఇబ్బందికర అంశమని పేర్కొంది. వీటి పరిణామాలను సంబంధిత భారత సంస్థలు సహా భాగస్వామ్య పక్షాలన్నీ అధ్యయనం చేస్తున్నాయని తెలిపింది. ఇప్పటికే ప్రాథమిక విశ్లేషణల ఆధారంగా కొన్ని ఊహాగానాలపై స్పష్టతనిచ్చే ప్రయత్నం చేశాయని భారత విదేశాంగశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది.

భారతీయులకు పిడుగులాంటి వార్త.. హెచ్-1బీ వీసాదరఖాస్తు రుసుం లక్ష డాలర్లు ఆవిష్కరణలు, సృజనాత్మకత వంటి అంశాల్లో రెండు దేశాల్లోని సంస్థలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని భారత్ పేర్కొంది. నిపుణుల రాకపోకల వల్ల సాంకేతిక, ఆవిష్కరణలు, పోటీతత్వం, ఆర్థిక వృద్ధితోపాటు సంపద సృష్టితో ఇరు దేశాలు పరస్పర లబ్ధి పొందాయని తెలిపింది. అయితే, ప్రస్తుతం అమెరికా నిర్ణయంతో ఎన్నో కుటుంబాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఇరుదేశాల ప్రజలతో ముడిపడిన అంశంపై జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని,

# రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి ఫోబియా..: రామచందర్‌రావు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిసారి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని నిందించడం మానుకోవాలని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌గా ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డికి భాజపా ఫోబియాతో పాటు కిషన్‌రెడ్డి ఫోబియా కూడా అంటుకుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఉద్యోగులకు జీతాల డబ్బులు ఇవ్వలేని రేవంత్ రెడ్డి యూనివర్సిటీకి వెయ్యి కోట్లు ఎలా ఇస్తారని నిలదీశారు.

"విద్యా వ్యవస్థ పూర్తిగా దుర్భర పరిస్థితుల్లోకి వెళ్లింది. రేవంత్ రెడ్డికి దిల్లీకి వెళ్లడమే సరిపోతోంది. శ్యామ్ పిట్రోడా ట్రైనింగ్ ఇవ్వడం వల్లే రాహుల్ గాంధీ అలా తయారయ్యారు. ఓట్ల చోరీ అనే కొత్త నాటకాన్ని తెరమీదకు తెచ్చి దేశ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. బోగస్ ఓట్లు వేరు.. ఓట్ల చోరీ వేరు. ఈ చిన్న విషయం కూడా తెలియని రాహుల్ గాంధీ ఓట్ల చోరీ అంటారు.. హైడ్రోజన్ బాంబ్ అంటారు.. ఇంకేదో అంటున్నారు. ఎన్డీఎస్ఏ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారమే కాళేశ్వరంపై పీసీ ఘోష్ విచారణ చేపట్టింది. కమిషన్ విచారణలో నిందితులు ఎవరన్నది తేల్చిందా? రాజకీయ నేతలను ఎవరినైనా అరెస్ట్ చేశారా?" అని రామచందర్‌రావు ప్రశ్నించారు.

# విదేశాలపై ఆధారపడటం అన్నింటికన్నా పెద్ద శత్రువు

మొదటిపేజీ తరువాయి

విదేశాలపై ఆధారపడటమే అన్నింటికన్నా పెద్ద శత్రువని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. విదేశాలపై ఆధారపడొద్దని తాను ఎప్పటినుంచో చెబుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. హెచ్1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము విధించడంపై స్పందిస్తూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.

మనమంతా కలిసి ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉందని, విదేశాలపై మనం ఎంతగా ఆధారపడితే మన దేశం అంతలా విఫలమవుతుందని మోదీ అన్నారు. మనమంతా కలిసి భారత్‌ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థగా మార్చాలని, ఇతరులతో కలిసి నడుద్దాం కానీ ఆత్మాభిమానంతో బతుకుదామని తెలిపారు. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోమని స్పష్టం చేశారు. డొనాల్డ్ ట్రంప్ ఈ నిర్ణయంపై నిన్న సంతకం చేయగా, ఈ ఉత్తర్వులు రేపటి నుంచి అమల్లోకి రానున్నాయి.

**ట్రంప్ నిర్ణయంతో భారత్‌కు మేలు**

హెచ్1బీ వీసాలపై ట్రంప్ తీసుకున్న అధిక రుసుము నిర్ణయం అంతర్జాతీయ టాలెంట్‌కు తలుపులు మూయడం లాంటిదని, ఇది అమెరికాకు తీరని నష్టమని, భారత్‌కు ఎంతో మేలు జరుగుతుందని నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్ అన్నారు. బెంగళూరు, హైదరాబాద్, పుణె, గురుగ్రామ్ వంటి ప్రాంతాల్లో కొత్త స్టార్టప్‌లు, ల్యాబ్‌లు పుట్టుకొస్తాయని, అమెరికాలో జరగాల్సిన అభివృద్ధి ఇండియాలో జరుగుతుందని ఆయన తెలిపారు. భారత దేశానికి చెందిన టాప్ డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు ఇండియా కోసం పనిచేసే అవకాశం లభిస్తుందని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

# మోదీ బలహీన ప్రధాని : రాహుల్ గాంధీ

మొదటిపేజీ తరువాయి

హెచ్1బీ వీసాలకు సంబంధించి లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని తప్పుపట్టారు. మోదీ బలహీన ప్రధాని అని ఆయన ఎద్దేవా చేశారు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఈ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకురాకపోవడంపై తాను 2017లోనే మోదీని ప్రశ్నించానని రాహుల్ గుర్తుచేశారు.

రాహుల్ అభిప్రాయాన్నే కాంగ్రెస్ నేత పవన్ ఖేరా వ్యక్తం చేశారు. ట్రంప్ కుట్రలపై రాహుల్ 2017లోనే హెచ్చరించారని, కానీ మోదీ అప్పుడు ఏమీ చేయలేదని, ఇప్పుడు కూడా అంతేనని అన్నారు. దీని ఫలితంగా లక్షలాది మంది దేశ యువత నష్టపోతారని పేర్కొన్నారు. ట్రంప్ ప్రతిరోజూ అవమానిస్తున్నా మోదీ సైలెంట్‌గా ఉన్నారని, పార్లమెంటులో ట్రంప్ అబద్ధాలకోరని చెప్పే అవకాశం వచ్చినా చెప్పలేదని అన్నారు. ఇప్పుడు యావద్దేశం మోదీని ప్రశ్నిస్తోందని పవన్ ఖేరా తెలిపారు.

భారత్‌పై అమెరికా పట్టు బిగిస్తోంది

భారతదేశంపై ఒక పద్ధతి ప్రకారం అమెరికా పట్టు బిగిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత మనీష్ తివారీ ఆరోపించారు. హెచ్1బీ వీసాపై ఇప్పుడు జరుగుతున్నది యాదృచ్ఛికం కాదని అన్నారు. వరుస పరిణామాలను గమనిస్తే, పాకిస్థాన్ ప్రేరేపణతోనే అమెరికా కాల్పుల విరమణ ప్రకటన చేసిందని, పాకిస్థాన్ ఆర్మీ చీఫ్‌కు వైట్‌హౌస్‌లో ఆతిథ్యం ఇచ్చిందని, ఆ తర్వాత భారత్‌పై 50 శాతం సుంకాలు విధించారని ఆయన పేర్కొన్నారు. అమెరికా ఆశీర్వాదం లేకుండా సౌదీ-పాకిస్థాన్ రక్షణ భాగస్వామ్యం కుదిరే అవకాశం లేదని, ఒక పద్ధతి ప్రకారం భారత్‌తో అమెరికా కయ్యానికి కాలుదువ్వుతోందని తివారీ ఆరోపించారు.

# కీలక డేటాను స్వాధీనం చేసుకున్న అధికారులు

మొదటిపేజీ తరువాయి

మద్యం ముడుపుల కుంభకోణంలో భాగంగా సిట్ అధికారులు హైదరాబాద్, చెన్నైలోని వైఎస్ అనిల్ రెడ్డి నివాసాలు, ఆయనకు చెందిన ఎనిమిది కంపెనీలపై దాడులు నిర్వహించి సోదాలను పూర్తి చేశారు. ఈ సోదాల్లో కీలక డేటాను సిట్ బృందం స్వాధీనం చేసుకుంది.

హైదరాబాద్, విశాఖపట్నంలో సునీల్ రెడ్డి కంపెనీలపై నిర్వహించిన సోదాల్లో వైఎస్ అనిల్ రెడ్డి కంపెనీలకు నగదు బదిలీ అయినట్లు అధికారులు గుర్తించారు. ఈ సమాచారం ఆధారంగానే సిట్ బృందాలు చెన్నైలోని ఆల్వార్ పేట, విజిపి లేఅవుట్‌లోని అనిల్ రెడ్డి నివాసాలు, కంపెనీలపై దాడులు చేపట్టాయి. మద్యం ముడుపులను బ్లాక్ నుంచి వైట్‌గా మార్చుకునేందుకు ఈ కంపెనీల ద్వారా విదేశాల్లోని షెల్ కంపెనీలకు పంపించారని సిట్ భావిస్తోంది.

2019 నుంచి 2024 వరకు ఈ కంపెనీల్లోకి వచ్చిన పెట్టుబడులు, అనిల్ రెడ్డి కొనుగోలు చేసిన ఆస్తులు, నిధులు ఎక్కడ నుంచి వచ్చాయనే అంశాలపై సిట్ అధికారులు ఆరా తీశారు. చెన్నై, హైదరాబాద్‌లో ఉన్న ఏడు సిట్ బృందాలు ఈరోజు రాత్రికి విజయవాడ చేరుకునే అవకాశం ఉంది. ఆదివారం, సోమవారాల్లో సేకరించిన డేటాను విశ్లేషించి తదుపరి దర్యాప్తు చేపట్టాలని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఈ దాడులతో వైసీపీ, తాడేపల్లి ప్యాలెస్‌లో ఉక్కపోత నెలకొంది.

## ట్రంప్ ఉత్తర్వులు.. ఉమ్మడి ఏపీలోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులపై తీవ్ర ప్రభావం: మంత్రి శ్రీధర్‌బాబు

మొదటిపేజీ తరువాయి




"అన్ని టెక్ కంపెనీలకు నష్టం వాటిల్లేలా, మెరుగైన ఉద్యోగాలు పొందాలనుకునే వారి ఆశలపై నీళ్లు చల్లేలా ట్రంప్ ఉత్తర్వులు ఉన్నాయి. ఇప్పటికే 50 శాతం టారిఫ్‌లతో ట్రంప్ సర్కారు భారత్‌కు తీవ్ర నష్టం చేస్తోంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది? దౌత్యపరంగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరపడంలో కేంద్రంలోని భాజపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. దేశంలోని రాష్ట్రాలతో సంబంధాల్లోనూ మోదీ సర్కారు పూర్తిగా విఫలమైంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల విషయంలో ప్రధాని మోదీ వైఖరి సరిగా లేదు.

అమెరికాలోని టెక్ కంపెనీలు కూడా ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ట్రంప్ నిర్ణయంపై కేంద్రం నుంచి దౌత్య చర్యలు లేవు. ఉమ్మడి ఏపీలోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులపై పెద్దఎత్తున ప్రభావం ఉంది. ట్రంప్ నిర్ణయంతో చిన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలు మూసుకొని వెళ్లిపోవాల్సిందే. విదేశాల నుంచి వచ్చే రెమిటెన్స్ తగ్గితే భారత్ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతుంది. హెచ్1బీ వీసా పొందుతున్న వారిలో టెక్ సంబంధిత ఉద్యోగులే అధికం" అని శ్రీధర్‌బాబు అన్నారు.

# స్వచ్ఛ ఆంధ్రతో సీజనల్ వ్యాధులు తగ్గింపు

మొదటిపేజీ తరువాయి



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు గతం కన్నా తగ్గాయని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా నూజివీడు పట్టణ ఉర్దూ పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులచే మొక్కలు నాటించి ప్రతిజ్ఞ చేయించిన ఆయన, వ్యాధులకు ప్రధాన కారణం అపరిశుభ్ర వాతావరణమని చెప్పారు. ప్రజలు వ్యక్తిగతం, పరిసరాల పరిశుభ్రత పాటించకపోవడమే వ్యాధుల పెరుగుదలకు దారితీస్తుందని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఏటా 25 వేల కోట్ల రూపాయలకు పైగా ప్రజారోగ్య పరిరక్షణకు ఖర్చు చేస్తోందని, వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స కన్నా వాటి నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు.

ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణతో రాష్ట్రంలో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు గణనీయంగా తగ్గినట్లు పేర్కొన్నారు. అపరిశుభ్ర వాతావరణం, డ్రైనేజీలలో మురుగునీరు నిల్వ వల్ల దోమల ద్వారా మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ వంటి జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశముందని హెచ్చరించారు. వ్యక్తిగతం, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని, ఆరోగ్యంగా జీవించే వారిలో జీవితకాలం పెరుగుతుందని అన్నారు.

కరోనా మనకు పరిశుభ్రత ప్రాముఖ్యతను గుణపాఠంగా నేర్పిందని గుర్తుచేశారు. నూజివీడు పట్టణంలో శానిటేషన్ కోసం త్వరలో కొత్త యంత్రాలు అందుబాటులోకి తేవాలని ప్రకటించారు. అనంతరం విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై మంత్రి అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ బి. వినూత్న, తహసీల్దార్ భద్రు, పాఠశాల విద్యార్థులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతులకు ఆర్థిక చేయూత

మొదటిపేజీ తరువాయి

కష్టాల్లో ఉన్న ఉల్లి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఉల్లి పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50 వేలు ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు.

తమ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటుందని టి.జి భరత్ పేర్కొన్నారు. హెక్టారుకు రూ.50 వేలు ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వంపై రూ.100 కోట్లకు పైగా భారం పడినప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు వెనక్కి తగ్గకుండా రైతులకు మేలు చేసేందుకు ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సాయం ద్వారా 24,218 మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని మంత్రి వెల్లడించారు.

గత ప్రభుత్వంలో ఉల్లి ధరలు పతనమైనా పట్టించుకోలేదని, కానీ కూటమి ప్రభుత్వం రైతు శ్రమకు గౌరవం ఇచ్చి న్యాయమైన ధరలు వచ్చేలా కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. పంటలకు ధరలు పడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తోందని చెప్పారు. ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయంలో భాగంగా ఇప్పటికే మొదటి విడతలో రూ.7 వేలు జమ చేశామని పేర్కొన్నారు. ఉల్లి రైతులకు అండగా ఉండేందుకు కిలో రూ.12 చొప్పున ప్రభుత్వం తరపున కొనుగోళ్లు చేశామని, ఇప్పుడు హెక్టారుకు రూ.50 వేలు చెల్లించేందుకు సిద్ధమైందని మంత్రి టి.జి భరత్ వివరించారు. గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్న సమయంలో కూడా ఉల్లి రైతులకు మద్దతు ధర ఇచ్చి ఆదుకున్నారని ఆయన గుర్తు చేశారు.

# రూ.100 కోట్ల పరకామణి దొంగ వెనుక వైకాపా నేతలు

మొదటిపేజీ తరువాయి

జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి, అరాచకం పెరిగిపోయాయని, గనులు, భూములు, అడవులు, సమస్త వనరులను దోచుకున్న జగన్ గ్యాంగ్ చివరకు తిరుమల శ్రీవారి సొత్తును కూడా వదలలేదని ఆయన అన్నారు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి తితిదే చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పడి రూ.కోట్ల విలువైన సొత్తును కొల్లగొట్టారని ఆరోపించారు. ఆ డబ్బులను రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టారని, తిరుపతిలో భూమన నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు వాటాలు అందాయని నిందితులే చెబుతున్నారని లోకేశ్ అన్నారు.

**పరకామణి కేసును లోక్ అదాలత్‌లో రాజీకి యత్నం**

ప్రపంచవ్యాప్తంగా భక్తులు నమ్మకంతో హుండీలో వేసిన కానుకలు, రూ.వందల కోట్లు రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు తితిదే చైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి, అతడి మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి యత్నించారని నారా లోకేశ్ పేర్కొన్నారు. అధికార అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదని, భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూను కల్తీ చేశారని, అన్నప్రసాదాన్ని భ్రష్టు పట్టించారని విమర్శించారు. తిరుమల దర్శనాలను అమ్మి సామాన్య భక్తులకు స్వామి దర్శనం దుర్లభం చేశారని ఆరోపించారు. ఏడుకొండల జోలికి వెళ్లవద్దని, శ్రీవారికి అపచారం తలపెట్టవద్దని నాడు చంద్రబాబు బతిమాలి చెప్పినా జగన్ వినలేదని అన్నారు.

**పాపం పండింది**

ఏడుకొండలవాడు చాలా పవర్‌ఫుల్ అని, ఆయనకు అపచారం తలపెట్టినా, ఆయన సన్నిధిలో అవినీతికి పాల్పడినా ఏం జరుగుతుందో తెలిసి కూడా జగన్, భూమన ఏకంగా పరకామణినే దోచేశారని లోకేశ్ పేర్కొన్నారు. గుడిలో హుండీని దోచేసిన పాపాలతో జగన్ గ్యాంగ్ పాపం పండిందని, పరకామణి వీడియోలు ఈరోజు బయటపడ్డాయని, రేపు నిందితులే వైకాపా పాపాల చిట్టా విప్పబోతున్నారని ఆయన హెచ్చరించారు.

# పేదరిక నిర్మూలనకు భూ పంపిణీయే దివ్యౌషధం

● వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.20) జనసముద్రం న్యూస్ భువనగిరి:–



పేదరిక నిర్మూలనకు భూ పంపిణీయే దివ్యౌషధమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ తెలిపారు.శనివారం రోజున స్థానిక సుందరయ్య భవన్,భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ్మ పాల్గొని మాట్లాడుతూ దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బలహీన వర్గాలు,మహిళల శ్రమ కారణంగానే సంపద వృద్ధి అవుతోందని,కానీ వారికి దక్కాల్సిన వాటా దక్కడం లేదని ఆవేదన వెలిబుచ్చారు.కార్పొరేట్లుకు,అత్యంత ధనికులకు మాత్రమే లబ్ధి చేకూరుతోందని అన్నారు.దేశంలో వివిధ పథకాల పేరుతో పేదలను ధనికులకు దత్తత ఇవ్వడం వెనుక పేదల వనరులను దోచుకునే కుట్రకోణం ఉందని వివరించారు.ఇటువంటి విధానం వల్ల ఎటువంటి ఉపయోగమూ లేదన్నారు.కార్పొరేట్లు,ధనికులపై పన్నులు వేయడం ద్వారా సమకూరే నిధులను సమర్థవంతంగా పేదల అభ్యున్నతికి మళ్లిస్తే పేదరికం మాయమవుతుందని తెలిపారు. హైదరాబాద్ నగరం చుట్టూ రింగు రోడ్ల ఏర్పాట్ల పేరుతో పాలకులు పేదల, రైతాంగం భూములను గుంజుకుంటున్నారని విమర్శించారు. దేశంలో వ్యవసాయాభివృద్ధి తిరోగమనంలో ఉందని అన్నారు.భూమిలేని పేదలు,వ్యవసాయ కూలీలు తమ ప్రాంతంలో పనులు లేక ఇతర ప్రాంతాలకు పెద్ద ఎత్తున వలసలు వెళ్తున్నారన్నారని,వలసల వల్ల పేదల జీవన ప్రమాణాలకు ప్రమాదం ఏర్పడిందని తెలిపారు.రాష్ట్రంలో వేలాది ఎకరా ప్రభుత్వ మిగులు భూములు ఉన్నాయన్నాని,ఈ భూములను వ్యవసాయ కార్మికులకు,పేదలకు పంపిణీ చేస్తే గ్రామీణ నిరుద్యోగాన్ని రూపుమాపవచ్చని ప్రభుత్వానికి సూచించారు. పేదల కొనుగోలు శక్తి పెరగడానికి భూ పంపిణీ చేయడమే సరైన మార్గమని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం పేదలు సేద్యం చేసుకుంటున్నా ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని,మిగులు భూములు పేదలకు పంచాలని వ్యవసాయ కార్మికులు,గ్రామీణ పేదలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని నర్సింహ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు,జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య,జూకంటి పౌల్ జిల్లా కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, బోయ యాదయ్య, దొడ్డి బిక్షపతి,కొండపురం యాదగిరి, మానే సాలయ్య,అందెల జ్యోతి,బొల్లెపల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జన సముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 20) వేములవాడ





వేములవాడ నియోజక వర్గంలోని, చందుర్తి మండలం మర్రిగడ్డ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు "దారం రాజిరెడ్డి" మరణించగా%ఴ% మూడపెల్లి బీఆర్ఎస్ నాయకులు కొమ్ము శంకర్ తల్లి గారైన "కొమ్ము కనుకవ్వ" మరణించగా%ఴ% కట్టలింగం పేట గ్రామంలో మరణించిన "కొమురవెల్లి రత్నమ్మ" భౌతిక కాయాలకు నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపరు పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య ,మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య మాజీ ఏఎంసీ చైర్మెన్ దప్పుల అశోక్ ,మాజీ కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కిషన్ రావు%ఴ% మాజీ సర్పంచులు చిలుక అంజిబాబు,దుమ్మ అంజయ్య ,లక్ష్మణ్ రావు ,మాజీ ఎంపీటీసీ రమేష్ రావు మరియు రమేష్ గౌడ్, మాజీ కోప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, మాజీ ఉపసర్పంచ్ బొడిగె అనిల్ గౌడ్ , కత్తి శ్రీనివాస్ ,కిషన్ బొప్ప వెంకన్న,బొడ్డు ప్రకాశ్, చిలుక రమేష్, వట్టిమళ్ళ లక్ష్మణ్ ,కట్కూరి ప్రశాంత్, , కిషన్%ఴ%బైర్నేని అంజన్ రావు, అవారి మనోహర్, అవారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు

● పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ

జగిత్యాల సెప్టెంబర్ 20 జన సముద్రం జిల్లా ప్రతినిధి



రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు మరియు విశ్రాంత ఉద్యోగులకు త్వరలోనే హెల్త్ కార్డులు రాబోతున్నాయని పిఆర్టియు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికల జగిత్యాల్ లో పనిచేయుచున్న కె శ్రీలత స్కూల్ అసిస్టెంట్ (జీవశాస్త్రం ) ఉద్యోగ విరమణ సందర్భంగా మాట్లాడుతూ హెల్త్ కార్డుల విషయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎన్నో రోజులుగా ఇబ్బందులు పడుతున్నారని ఉద్యోగ ఉపాధ్యాయులు కొంత కాంట్రిబ్యూట్ చేస్తే ప్రభుత్వం కూడా అంతే ఇచ్చి హెల్త్ కార్డులు ఇచ్చేందుకు మంత్రుల సబ్ కమిటీ హామీ ఇచ్చిందని అన్నారు.హెల్త్ కార్డుల తొ 3.5 లక్షల మందికి మేలు జరుగుతుందని అన్నారు. హెల్త్ కార్డుల తో కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత చికిత్స పొందవచ్చని అన్నారు.హెల్త్ కార్డులు గురుకుల మరియు ఆదర్శ పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు ఈ స్కీము వర్తిస్తుందని అన్నారు. అనంతరం శ్రీలత ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ చాంద్,పిఆర్టియు టిఎస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రజిత,మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విద్యా దేవి,పద్మ,సంజీవరెడ్డి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు ఐక్యమత్యానికి వేదికగా నిలవాలి

● కులమతాలకతీతంగా దసరా ఉత్సవాలు జరుపుకుందాం

● ప్రాథమిక పాఠశాల దసరా సంబరాల్లో ప్రధానోపాధ్యాయులు డి.శ్యామలరావు



జన సముద్రం న్యూస్ మధిర

మధిర : ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రతి పండుగను ఐక్యమతానికి వేదికలుగా నిలవాలని దెందుకూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్యామలరావు అన్నారు.మండల పరిధి దెందుకూరు ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు దసరా సంబరాలు నిర్వహించారు.విద్యార్థులు పాఠశాల ఆవరణంలో పూలతో బతుకమ్మని అందంగా పేర్చి కోలాటం ఆడి పాడారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డి.శ్యామలరావు మాట్లాడుతూ,విద్యార్థులు ప్రాచీన సంస్కృతి,సంప్రదాయాలను పాటిస్తూ భావితరాలు వాటి ప్రాముఖ్యత చాటడం మంచి పరిణామమన్నారు.కుల మతాలకతీతంగా దసరా ఉత్సవాలు జరుపుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.సునీత, బి.నాగరాజు, ఎస్.కె మహమ్మద్,విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు, ఎటిఎంల వద్ద పటిష్టమైన భద్రతా ప్రమాణాలు పాటించాలి: డీఎస్పీ రఘు చందర్

● ప్రతి బ్యాంక్ ఏటీఎం వద్ద తప్పనిసరిగా సెక్యూరిటీ గార్డు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేయాలి

జగిత్యాల సెప్టెంబర్ 20 జన సముద్రం జిల్లా ప్రతినిధి



జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జగిత్యాల పట్టణం పోలీస్ స్టేషన్ లో వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంకు అధికారులతో బ్యాంకుల, ఏటీఎంల వద్ద భద్రతా ప్రమాణాలు, సిసి కెమెరాల ఏర్పాటు, ఆర్థిక నేరాలు, గతంలో జరిగిన బ్యాంకు మరియు ఏటీఎం సంబందించిన నేరాల గురించి, భవిష్యత్తు లో తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తలపై, తదితర అంశాలపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ...బ్యాంకులు, ఎటిఎంల వద్ద పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు తూచ తప్పకుండా పాటించాలని, %ూవీ% కేంద్రాల వద్ద కచ్చితంగా గార్డును నియమించాలని సూచించారు. ప్రతి బ్యాంకు, %ూవీ% ల వద్ద నిరంతరం సెక్యూరిటీ గార్డు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.దాదాపు బ్యాంకులు, ఏటీఎంలలో అధిక నాణ్యత లేని సీసీ కెమెరాలు ఉన్నాయని, చాలా బ్యాంకుల వద్ద సెక్యూరిటీ గార్డులు లేరని ఈ సమావేశం అనంతరం అన్ని ఎటిఎంలలో,బ్యాంకులలో అలారం సిస్టమ్‌లతో పాటు సిసిటివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు.బ్యాంక్,%ూవీ% ల వద్ద ఏదైనా అనుకోని సంఘటన జరిగిన సమయంలో సిబ్బంది ఎలా ప్రతిస్పందించాలో దాని పై ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు.లోపలికి వచ్చే వ్యక్తులను తనిఖీ చేయడానికి గార్డు ను బ్యాంకు ప్రవేశ ద్వారం నియమించాలని సూచించారు.సెక్యూరిటీ గార్డును బ్యాంక్ లేదా సెక్యూరిటీ ఏజెన్సీ నియమించినప్పటికీ, అతని వ్యక్తిగత సమాచారం యొక్క పూర్తి రికార్డు, అతని ఫోటోతో పాటు, బ్యాంక్ వద్ద ఉంచాలని సూచించారు. కొత్తగా నియమితులైన వారు లేదా తాత్కాలిక ప్రాతిపదికన నియమించబడిన వారి పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చాలా నేరాలలో నిందితులు సీసీటీవీ లపై స్ప్రే చేసి సిసిటివిలు పని చేకుండా చేసి దొంగాతలకు పాల్పడుతారు అదేవిధంగా %ణఎ=% లను దొంగిలించి నాశనం చేయడం చేస్తారు కావున %ణఎ=% లను కనిపించేలాగా కాకుండా సీక్రెట్ ప్రాంతాలలో ఉంచాలని సూచించారు.%ూవీ% లలో డబ్బులు ఫీల్లింగ్ సమయంలో స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం ఇస్తే ఆ ప్రాంతంలోని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బందిని అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి బ్యాంకు అధికారులకు, సిబ్బందికి బ్యాంకు ఉన్న ప్రాంత పోలీస్ స్టేషన్ అధికారుల నెంబర్ లు తెలిసి ఉండాలి. హెల్ప్‌లైన్ మరియు పోలీస్ స్టేషన్‌ల సంప్రదింపు నంబర్‌లను బోల్డ్ అక్షరాలతో వ్రాసి బ్యాంకు లోపల తగిన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటివరకు, దొంగలు ఎక్కువగా బ్యాంకులు రోజు తెరిచినప్పుడు లేదా మూసివేయబడిన సమయంలో మరియు వారి భోజన విరామ సమయంలో కూడా లక్ష్యంగా చేసుకున్నారు. కాబట్టి ఈ సమయంలో సెక్యూరిటీ గార్డుతో పాటు బ్యాంకు ఉద్యోగులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ప్రమాదకరమైన సంఘటన జరిగినప్పుడు డయల్ 100 కు ,స్థానిక పోలీస్ కి సమాచారం అందించాలని అన్నారు.బ్యాంకుల నుండి బంగారం ,డబ్బులు డ్రా చేసుకొని వెళ్ళే వాళ్ళను లక్ష్యంగా చేసుకుని, వారిని అనుసరించి దొంగతనలు చేస్తున్నారని వీటిని నివారించడానికి బ్యాంకు బయట వాహనాలు నిలిపే ప్రాంతాలలో కూడా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాత్రి సమయం లో కూడా సెక్యూరిటీ గార్డ్స్ లను ఆకస్మికంగా వారి పనితీరు ను తనిఖీ చేయాలని బ్యాంకు మేనేజర్లకు సూచించారు.

# దారుణ హత్య భూ తగదాలే కారణం

జనసముద్రం సెప్టెంబర్ 20 రాజన్న సిరిసిల్ల



జిల్లా వేములవాడ నంది కమాన్ వద్ద భూ తగాదాల మధ్య మాట మాట పెరిగి దారి తీసిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటుచేసుకుంది అర్బన్ మండలం సీర్ల పంచ పరిధిలోని అగ్రహారం వెంచర్ వద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారి మాజీ కౌన్సిలర్ సిరిగిరి రమేష్ తనకు సంబంధించిన ప్లాట్లను వేములవాడ గాంధీనగర్ కు చెందిన ఎద్దండి దేవరాజుకు చూపించడానికి వెళ్ళాడు అదే సమయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది దీంతో రమేష్ తన దగ్గర ఉన్న కత్తితో దేవరాజును హత్య చేయడానికి ప్రయత్నించగా అదే కత్తితో దేవరాజు రమేష్ గొంతు కోసి వేములవాడ పోలీస్ స్టేషన్లో లొంగి పోయినట్లు సమాచారం గతంలో వివాదాస్పందంలో ఉన్న రమేష్ జైలుకు వెళ్లిన సంఘటనలు కూడా ఉన్నాయి ఈ సంఘటనపై వేములవాడ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# ఆల్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి సతీష్ నియామకం....

జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్ 20



కరీంనగర్ జిల్లా లో హ్యూమన్ రైట్స్ లో గత ఐదు సంవత్సరాలు నుండి జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్న మొగిలి సతీష్ ఎన్నో సమస్యల పై పోరాటం చేశారు. అదేవిధంగా స్వచ్ఛందంగా ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది. కరోనా సమయంలో అన్నదానం కార్యక్రమం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు వచ్చే బంధువులకు పండ్ల పంపిణీ పులిహోర ప్యాకెట్లు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కొన్ని వృద్ధాశ్రమాలలో కూడా స్వచ్ఛందంగా పేదవాళ్లకు దుప్పట్లు మరియు సంబంధించిన పరికరాల వస్తువులు ఇవ్వడం జరిగింది. దీనిపై సంస్థ గుర్తించి రాష్ట్రంలో ఆల్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ లో పనిచేసిన కరీంనగర్ జిల్లా వాసి జిల్లా అధ్యక్షులు మొగిలి సతీష్ ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా తీసుకోవడం జరిగింది .రాష్ట్ర అధ్యక్షులు సురేష్ కుమార్ నియామక ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. దీనిపై సతీష్ మాట్లాడుతూ నాకు సహకరించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నియమ నిబంధనాలను పాటించి పని చేస్తాను అని తెలిపారు

# స్కూల్లో బతుకమ్మ సంబరాలు

జనసముద్రం సెప్టెంబర్ 20 రాజన్న సిరిసిల్ల జిల్లా



రాజన్నపేట గ్రామంలో ఎం పి యు పి ఎస్ పాఠశాలలో శనివారం రోజున బతుకమ్మ సంబరాలు తంగేడు పూలు గునుగు పూలు రకరకాల పూలతో బతుకమ్మను తయారుచేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నాంపల్లి మంజుల కమిటీ మెంబర్స్ విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి శ్రీధర్ గారు ఉపాధ్యాయులు వి ప్రవీణ్ రావు గారు కె వేణు మాధవ్ గారు పి విజయలక్ష్మి జె శైలజ మరియు అంగన్వాడి ఉపాధ్యాయులు ఆయాలు మహిళా సంఘాల సభ్యులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# స్వరూప్ నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.20) జనసముద్రం న్యూస్



ఉప్పల్ డివిజన్ పరిధిలోని స్వరూప్ నగర్ కాలనీలో సమస్యల పరిష్కారానికి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.శనివారం రోజున స్వరూప్ నగర్ కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పర్యటించి సమస్యలను పరిశీలించారు.కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం,డ్రైనేజీ సమస్యలపై నివాసితులు తమ సమస్యలు వివరించారు.సిసి రోడ్లు,డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు రజిత పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి,ఈఈ హరి లాల్,హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారి సత్యనారాయణ,డిఈ వెన్నెల గౌడ్,డిఈ చందన,ఏఈ రాజ్ కుమార్,స్వరూప్ నగర్ కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తో పాటు స్థానిక నాయకులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# స్వశక్తి నారి కార్యక్రమాన్ని ప్రారంభించిన వైద్య అధికారి

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా,**

హున్మాన్ వాడ లోని బస్తీ దావకాన లొ ఈ రోజు "స్వస్తి నారి, స్వ శక్తి పరివార్ అభియాన్ కార్య క్రమాన్ని ప్రారంభించిన భువనగిరి, ఈ సందర్భంగా వైద్య అధికారి డాక్టర్ శిల్పిని మాట్లాడుతూ ప్రతి మహిళలు, ఈ ఆరోగ్య సేవలను వినియోగించుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని ఆమె పిలుపునిచ్చారు. అధిక రక్తపోటు (హై బీపీ), మధు మేహం (షుగర్), ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు.క్షయ వ్యాధి (టిబి) పరీక్షలు చేయడం, సికెల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించడం సికెల్ సెల్ డిసీజ్ కార్డుల, జారీ, కౌన్సెలింగ్ అందించడం. జరుగుతుందని అన్నారు. అదేవిధంగా గైనకాలజీ, నేత్ర, ఈ ఎన్టీ, డెర్మటాలజీ, సైకియాట్రీ, డెంటల్,సర్జన్ మొదలైన వైద్యులు, శిబిరాల్లో పరీక్షలు నిర్వహించడం





యువత, మహిళలకు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయి. రక్తహీనత నివారణకు అవసరమైన జాగ్రత్తలపై యుక్తవయస్కులైన అమ్మాయిలకు అవగాహన కల్పించడం, పలు ఆరోగ్య పరమైన అంశాలపై యువతకు చైతన్యం కూడా కల్పించడం జరుగుతుందని తెలిపారు అలాగే కేవలం ప్రభుత్వ ఆసుపత్రులు మాత్రమే కాకుండా ప్రైవేటు ఆసుపత్రులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవుతాయని అన్నారు మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా ఈ కార్యక్రమం విస్తృతంగా కొనసాగనుందని తెలిపారు. కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ డా,ఆర్పిత. డాక్టర్ మణికంఠ స్వప్న వినిత్ రెడ్డి నర్సింగ్ ఆఫీసర్ %+% రాజేశ్వరి ఏఎన్ఎం మంజూల దుర్గ లావణ్య ఆశ వర్కర్స్ తదితరులు పాల్గున్నారు

# శివారెడ్డి గూడలో దొంగల బీభత్సం

- వరుసగా మూడు షాపులకు రేకులు కోసి కన్నాలు పెట్టిన దొంగలు
- ఘట్కేసర్ పోలీసులకు సమాచారం ఇచ్చిన షాపు యజమానులు



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.20) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి శివారెడ్డి గూడలోని మహేంద్ర షో రూమ్,ఫ్రెండ్స్ కార్ కేర్ సెంటర్,జై హనుమాన్ ట్రేడర్స్ షోరూమ్ లలో రేకులు కోసి లోపలికి వెళ్లి దొంగ తనానికి యత్నిస్తూ వస్తువులను చిందర వందర చేసి డిస్కులు ఓపెన్ చేసిన దొంగలు పోలీసులకు సమాచారం యజమానులు

# సుజాతనగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుల ఎన్నిక అధ్యక్షుడు చల్లగుండ్ల నరేష్ కుమార్ మహిళా అధ్యక్షురాలు చంద్రగిరి అపర్ణ

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్: 20 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



సుజాతనగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుల ఎన్నిక నిర్వహించడం జరిగింది శనివారం సుజాతనగర్ రైతు వేదిక క్లస్టర్ ప్రాంగణం లో ప్రెస్ క్లబ్ సభ్యుల సమక్షంలో అధ్యక్షుడు అలాగే మహిళా అధ్యక్షురాలును ఎన్నుకోవడం జరిగినది సుజాతనగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా చల్లగుండ్ల నరేష్ కుమార్ అధ్యక్షురాలు చంద్రగిరి అపర్ణ ని నియమించుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ వారిపై నమ్మకం ఉంచి ఎన్నుకోవడం వారికి సంతోషంగా ఉందని అలాగే తమపై నమ్మకంతో అధ్యక్షుల పదవులు ఇచ్చినందుకు పదవికి వన్నె తెచ్చే విధంగా ఎటువంటి బేద విభేదాలకు తావు లేకుండా ఎవరిని నొప్పించకుండా మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు శుభాకాంక్షలు తెలిపిన మీడియా మిత్రులకు ప్రజలకు అధికారులకు అనధికారులకు రాజకీయ నాయకులకు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# ప్రజల సంరక్షణ కొరకు వీధి కుక్కలను పట్టిస్తున్న మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి పట్టణ 23వ వార్డులో గత కొన్ని రోజుల నుండి విపరీతమైన వీధి కుక్కలు స్వైర విహారం చేయడం వల్ల వార్డులోని పాఠశాల విద్యార్థులను మరియు వయోవృద్ధులను చిన్నారులను మహిళలను వీధి కుక్కలు కరవడం వల్ల చాలామందికి తీవ్రమైన గాయాలయి అనారోగ్యాలకు గురి కావడం జరిగింది ఈరోజు భువనగిరి పురపాలక సంఘం సహకారంతో ప్రజల సంరక్షణ కొరకు మాజీ 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందితో వీధి కుక్కలను పట్టించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్



పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ పట్టణంలోని వీధి కుక్కలు విపరీతంగా విచ్చలవిడిగా అమాయకులైన విద్యార్థులపై వయోవృద్ధులపై చిన్నారులపై ఎగబడి కరవడంతో ఎంతోమంది గాయాలపాలు గురికావడం జరుగుతుంది మున్సిపల్ కమిషనర్ శ్రీ రామలింగం గారికి ఇట్టి సమస్యలపై తెలియజేసిన వెంటనే మున్సిపల్ వారు ప్రత్యేక చొరవతో ఈరోజు మా వార్డులోని విచ్చలవిడిగా తిరుగుతున్న వీధి కుక్కలను పట్టుకోవడం జరిగింది వీధి కుక్కలను శాశ్వతంగా ప్రజల నివసిస్తున్న ప్రాంతాలలో సంచరించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజల పక్షాన ప్రభుత్వ అధికారులను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్రె నరేందర్ గేద వినయ్ భూషపాక ప్రవీణ్ జంగిటి లక్ష్మయ్య ఉడుత ప్రసాద్ బర్రె ప్రభాకర్ సంపత్ గోపి బాబు నవీన్ రాజు తదితరులు పాల్గొనడం జరిగింది

# ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా బాధ్యతలు స్వీకరించిన డా.బొల్లెపల్లి కుమార్

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.20) జనసముద్రం న్యూస్**



యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టులో ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా నియమితులైన డా.బొల్లెపల్లి కుమార్ రాష్ట్ర ప్రభుత్వ న్యాయశాఖ ద్వారా వచ్చిన ఉత్తర్వులను శనివారం రోజున జిల్లా కలెక్టర్ కి సమర్పించి అధికారికంగా బాధ్యతలు స్వీకరించినారు. ఈ సందర్భంగా డా.కుమార్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ప్రజా సంఘాల నాయకుడిగా,అనాజిపురం గ్రామ సర్పంచ్ గా,16 సంవత్సరాలుగా న్యాయవాది వృత్తిలో ఉంటూ అనేక ప్రజలకు సంబంధించిన సమస్యలపైన పరిష్కారం కోసం కృషి చేశానని,చట్టపరంగా కూడా కోర్టులో పరిష్కారం కోసం నా వంతు ప్రయత్నం చేశానని తెలిపారు.ప్రభుత్వం నామీద నమ్మకముతో నాకిచ్చిన అవకాశాన్ని ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా సారధిగా ఉంటూ అన్ని రకాల సమస్యలను పరిష్కారం దిశగా నిరంతరం నా వంతు బాధ్యతగా కృషి చేస్తానని,అందుకు అన్ని వర్గాల ప్రజలు కూడా తగిన సహకారం అందించాలని కోరారు.

# బహుజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధికారప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్ ప్రధమ వర్ధంతి కార్యక్రమంన్ని నిర్వాంచి నివాళ్లు అర్పించిన

- కాంగ్రెస్ పార్టీ ఎస్ టి సెల్ రాష్ట్ర కో ఆడినేటర్. గుగులోత్ వెంకట్ నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20**

మహబూబాబాద్ జిల్లా నర్సంపేట బైపాస్ నందు చుక్కల ఉదయ్ చందర్ ప్రధమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ నాయకులు నివ్వాళ్ళు అర్పించారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టి సెల్ కో ఆడినేటర్ గూగులోత్ వెంకట్ నాయక్ మాట్లాడుతూ చుక్కల ఉదయ్ చందర్ గారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు, అతని సేవలు చిరస్మరణీయం, ఉదయ్ చెందర్ గారు న్యాయ వాదా వృత్తి లో ఉండి బడుగు బలహీన వర్గాల వారికి అతని న్యాయ సేవల ద్వారా ఎందరికో ఉచిత న్యాయ సేవలు అందించాడు,, అప్పుడు ఉన్న పరిస్థితులు



బడుగుల కోసం పోరాటం చేసేవారికి వారు చేసే ఉద్యమంలో ఎన్నో కేసులు కూడా ఉచితంగా వాదించి,వారికి భోజనం పెట్టి చార్జీలు కూడా ఇచ్చి పంపే మనస్తత్వం ఉదయ్ చందర్ ది, బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి, పేదల పెన్నిధి, ఉదయ్ చందర్ గారు, అలాగే వారు తెలుగుదేశం పార్టీ లో జిల్లా అధ్యక్షులు గా ఉండి, ఎన్నోసేవలు అం ంచారు,అలాగే కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధికారప్రతినిధి గా వుండి కాంగ్రెస్ పార్టీ కి సేవలు అందించారు ,అతను మహబూబాబాద్ ఎమ్మెల్యే ఎంపీ గెలవడం లో కీలక పాత్రపోసించిన నాయకులు ఉదయ్ చెందర్ గారు, కాంగ్రెస్ పార్టీ కి మహబూబాబాద్ పట్టణానికి అతని సేవలు మరచిపోలేనివి అని అన్నారు, ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గణపురం అంజయ్య ఎక్స్ జెడ్పిటిసి జిన్నా రెడ్డి వెంకటేశ్వర్లు, 14వ వార్డు కౌన్సిలర్ పోతురాజు రాజు ఓబీసీ సెల్ టౌన్ అధ్యక్షుడు లింగాల వీరభద్ర గౌడ్ మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు, ముంజాల రాజేందర్ గౌడ్ ఎస్టి సెల్ జిల్లా ఈఎక్స్ అధ్యక్షులు బానోత్ ప్రసాద్ ఎస్టి సెల్ టౌన్ అధ్యక్షులు తేజావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల రమేష్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త యుగేందర్ రెడ్డి ఎస్.కె , గఫూర్ , అల్లి దుర్గేష్,బోనగిరి గిరిధర్ గుప్తా, తిప్పాలి శ్రీధర్ కంకటి విజయ్ గౌడ్, రామగుని రాజు, కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకులు చెన్నూరి విజయ లక్ష్మి లక్ష్మి, దేవి, సరోజ బొల్లు రాజు,పడిశాల వెంకన్న, సాకుల అజయ్,చిట్టోజు చారి, కొత్త ఇంద్రారెడ్డి, దేవుడు, ఎస్.కె . యాకూబ్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు నివ్వాళ్ళు అర్పించారు

# బతుకమ్మ సంబరాలు

**జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం సెప్టెంబర్ 20 మెదక్ జిల్లా**

చిన్నశంకరపేట మండలం గజగట్లపల్లి ఎంపీపీఎస్ పాఠశాల లో తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ సంభరాలు ముందస్తుగా జరిపారు. పాఠశాలలోని విద్యార్థులు తంగేడు పువ్వులు, గునుగు పువ్వులు, బంతిపువ్వులతో పాఠశాల ప్రాంగణం లో బతుకమ్మలను పేర్చి ఆట,పాటలతో అందరిని అలరింపచేసారు.పిల్లల సంతోషానికి అవధులు లేవు.అనంతరం బతుకమ్మ పండుగ యొక్క విశిష్టతను, దసరా పండుగ గురించి విద్యార్థులకు వివరించరు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గాలయ్య, ఉపాధ్యాయులు రమేష్,కవిత, అంగన్వాడీ టీచర్స్, విద్యార్థులు ఆయమ్మలు,పాల్గొన్నారు.





# మామ్స్ ఏంజెల్ స్కూల్లో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు






**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.20) జనసముద్రం**

న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ పరిధి ఎన్ ఎఫ్ సి నగర్ లోని మామ్స్ ఏంజెల్ స్కూల్లో ప్రిన్సిపల్ కొమ్మిడి శిరీష మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా స్కూల్ లో తెలంగాణ సాంప్రదాయలకు అనుగుణంగా స్కూల్లో బతుకమ్మ,దసరా,సంక్రాంతి,కృష్ణ అష్టమి ఇలాంటి పండుగలు విద్యార్థులకు తెలిసే విధంగా నిర్వహిస్తున్నామని,శనివారం రోజున బతుకమ్మ సంబరాలు నిర్వహించామన్నారు.తమ విద్యార్థుల తల్లిదండ్రులు రంగురంగుల పూలు తంగేడు చామంతి,గునుగు,ముత్యాలపువ్వులతో అలంకరించి అందంగా పేర్చి పంపిన బతుకమ్మలు మరియు విద్యార్థుల దుస్తుల అలంకరణ వారిని తయారు చేసి పంపిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రాధ,ఉపాధ్యాయులు త్రివేణి,ఝాన్సీ, అపర్ణ, బాలమణి, ఆశాలత,ప్రియ ా,సౌజన్య, రాజేశ్వరి తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.పాఠశాల ఆవరణ వద్ద బతుకమ్మ సంబరాలతో సందడిగా నిలిచింది.

# భౌతిక కాయానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.20) జనసముద్రం న్యూస్**



భువనగిరి మండలం వీరవెల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,చందుపట్ల మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నల్ల ఎల్లయ్య భౌతిక కాయాన్ని సందర్శించి,నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా,మండల,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ శాఖ అధికారులు నిబద్ధతతో పనిచేయాలి...

- శిథిల వ్యవస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలి...
- ప్రధాన రహదారులు మరమ్మతులు చేయడంతో పాటు నూతన రోడ్లకు ప్రతిపాదనలు పంపండి
- పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 20



మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్ష సమయంలో ఎమ్మెల్యే డా మురళీ నాయక్ గారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎన్ని నూతన గ్రామపంచాయతీ భవనాల అవసరం ఉన్నాయి ఎన్ని అంగన్వాడి భవనాలు అవసరం ఉన్నాయని ఆరా తీశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం మీదుగా వెళ్లే ప్రధాన రహదారుల గుంతలను పూడ్చాలని అధికారులకు ఆదేశించారు అంతేకాకుండా ప్రజల అవసరాల మేర ఎక్కడ రోడ్లు అవసరం ఉన్నాయో వాటిని కూడా ప్రభుత్వానికి నివేదిక పంపాలని గత ప్రభుత్వంలో ప్రజలకు అవసరం ఉన్న పనులు కూడా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదివేల టిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క నూతన గ్రామపంచాయతీ భవన నిర్మించలేదని కేవలం గిరిజనుల ఓట్ల కోసం మాత్రమే నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేశారని ప్రస్తుతం ఆ గ్రామపంచాయతీలు సమస్యలకు కేరాఫ్ గా ఉన్నాయని ఎమ్మెల్యే మురళి నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల అభివృద్ధి దయంగా పనిచేస్తున్నారని అన్నారు అంతేకాకుండా ప్రజల సమస్యలలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించే లేదని ఎమ్మెల్యే మురళి నాయక్ ఫైర్ అయ్యారు ఈ సమావేశానికి పంచాయతీరాజ్ ఏ ఈ డి ఈ లు పాల్గొన్నారు

# పహడినగర్ లో స్లాబ్ పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన హౌసింగ్ ఏ.ఈ రవీందర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ మహమ్మద్ లయిక్ అహ్మద్

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:



భువనగిరి పట్టణంలోని 30 వ వార్డు పహడినగర్ లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం స్లాబ్ లెవల్ పూర్తి అయినవి మరియు రూఫ్ లెవల్ పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను హౌసింగ్ ఏ.ఈ రవీందర్ రెడ్డి గారు పరిశీలించడం జరిగింది. వారు మాట్లాడుతూ త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని అన్నారు పూర్తయిన ఇండ్లకు బిల్లులు తొందరగా వస్తున్నాయని ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. వారి వెంట వార్డు మాజీ కౌన్సిలర్ మహమ్మద్ లయిక్ అహ్మద్ గారు ఉన్నారు ఈ సందర్భంగా లయిక్ అహ్మద్ గారు మాట్లాడుతూ భువనగిరి అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకునే విధంగా ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు అధికారులతోటి నిర్వహిస్తున్నారని అన్నారు శాసన సభ్యులు అనిల్ కుమార్ రెడ్డి గారు త్వరగా ఇందిరమ్మ ఇండ్లకు బిల్లులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు పట్టణ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు.

# గిరిజనులకు కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరువయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి: జిల్లా అదనపు కలెక్టర్

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 20

మహబూబాబాద్, జిల్లా లో గిరిజనులకు కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరువయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. గురువారం నుండి శనివారం వరకు మూడు రోజులు జిల్లా మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్స్ ద్వారా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు దేశి రామ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆది కర్మయోగి పథకానికి సంబంధించిన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని ఐ డి ఓ సి మహబూబాబాద్ లో మూడు రోజులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం చివరి రోజు ఈ కార్యక్రమం ఉద్దేశించి జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా జారీ చేయబడిన పథకాలన్నీ క్షేత్రస్థాయిలో గిరిజన ఆదివాసీలకు వాటి ఫలితాలు అందేలా ప్రతి ఒక్క అధికారి



గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి ఒక్కరూ ఆది కర్మ యోగిల పనిచేయాలని చెప్పి కోరడం జరిగింది. ఆ తర్వాత జిల్లా పరిషత్ సీ.ఈ.ఓ పురుషోత్తం మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గూడెలను అభివృద్ధి బాటలో నడపాలి ఆ ప్రజల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడాలని చెప్పి ఈ జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లకు మరియు బ్లాక్ లెవెల్ మాస్టర్ ట్రైనర్లకు కోరడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టరేట్లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా మాస్టర్ ట్రైనర్స్, బ్లాక్ లెవెల్ ట్రైనర్స్ లకు ఆది కర్మ యోగి ఉద్దేశించి గిరిజన సంక్షేమ అధికారి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సంబంధించిన శిక్షణ కార్యక్రమం అన్ని శాఖల అధికారుల సహాయంతో ఈనెల 22,23, తేదీలలోలో గ్రామస్థాయి లో ట్రైనర్లకు శిక్షణ అందించబడింది. ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజలకు వాటి యొక్క ప్రతిఫలాలను అందేలా తగు చర్యలు తీసుకుంటామని ప్రతిజ్ఞ పూనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్టర్ ట్రైనర్స్ ఏ టి డి ఓ ఆర్.బాస్కర్, డిపిఎం ఎ.శ్రీకాంత్, సీడీపీఓ నిలోఫర్ అజ్మీ, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ రావు, డాక్టర్ చటర్జీ, నాగరాజు, బ్లాక్ మాస్టర్ ట్రైనర్స్, మరియు గిరిజన సంక్షేమ శాఖ మహబూబాబాద్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారరు.

# ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడు మృతి

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం సెప్టెంబర్ 20 మెదక్ జిల్లా



చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలో స్నానం చేసేందుకు వెళ్లిన యువకుడు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. యువకుడు బిపేట రమేష్ 32, రెడ్డి చెరువులో పడి మృతి చెందినట్లు భార్య లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పిర్యాదు మెరకు పేట ఎస్సై నారాయణగౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జీనియస్ లో బతుకమ్మ సంబరాలు

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతి కైనా బతుకమ్మ పండుగ సంబరాలు శనివారం స్థానిక జీనియస్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి వాటిని ఒకచోట పెట్టి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు అదేవిధంగా రావణాసుర వధ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిన్నారులు ధరించిన వివిధ వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి చైర్మన్ పడాల శ్రీనివాస్ డైరెక్టర్ తోట శ్రీధర్ ప్రిన్సిపాల్ బి స్వర్ణలత వైస్ ప్రిన్సిపల్ దిలీప్ కుమార్ ఏఒ గొపగోని రవి మరియు పిఈటిలు కొండ్రెడ్డి శ్రీకాంత్ రమేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం మొదలగువారు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ లైన్మెన్ ను సన్మానించిన విద్యుత్ శాఖ జిల్లా అధికారి సుధీర్ కుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.20) జనసముద్రం న్యూస్ భువనగిరి:-

ప్రజలకు మరియు రైతులకు కరెంట్ సకాలంలో ఇవ్వాలనే చిత్తశుద్ధి బీదన శ్రీకాంత్ (ఆలేరు అసిస్టెంట్ లైన్మెన్ మన సంస్థకే వన్నె తెచ్చే విధంగా ఉందని మీలాంటి నిర్భయస్తులు మన సంస్థలో పనిచేయడం గర్వకారణం అని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యుత్ శాఖ జిల్లా అధికారి రాయరాల సుధీర్ కుమార్ అన్నారు. ఈ



సందర్భంగా శ్రీకాంత్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొలను పాకలోని మల్లన్న కుంట చేరువులు నిండిన నీళ్లను ఈదుకుంటూ వెళ్లి విద్యుత్ సరఫరాలో టెక్నికల్ లోపాన్ని సరిచేసి సమస్యను పరిష్కరించినందుకు శ్రీకాంత్ ను రైతులు విద్యుత్ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులు ధరణికోట నరేష్, సెక్రెటరీ రేఖల బాల నరసింహ, వర్కింగ్ ప్రెసిడెంట్ సంకూరి సిద్ధి లింగం, జిల్లా ట్రెజరర్ యేసు, శ్రీనివాస్ మరియు ఇతర నాయకులు అధికారులు పాల్గొనడం జరిగింది.ం

# ప్రకృతి వ్యవసాయం కోసం నా వంతు కృషి చేస్తా........

## ప్రకృతి జాతీయ అవార్డు గ్రహీత దైద హర్షిత్.......

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఇందిరా నగర్ కు చెందిన దైద. హర్షిత్ 8 తరగతి చదువుతున్నాడు. తన చిన్న తనం నుంచే పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తూనే తన తండ్రి గారి సహకారంతో ప్రకృతి వ్యవసాయం చెయ్యాలని ఒక లక్ష్యంతో ఇప్పటి నుంచే అన్ని విషయాలు క్షుణ్యంగా నేర్చుకుంట్టున్నానని తెలియజేస్తు రసాయన ఎరువులతో పండించిన పంటల వాళ్ల మానవులకు రకరకాల వ్యాధులు వస్తున్నాయని అదే ప్రకృతి వ్యవసాయం చేస్తే ఈ పంటలవాళ్ళ మనం ఆరోగ్యంగా ఉంటామని తెలుపుతూ నేను రాబోయే రోజులల్లో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా నేను ప్రకృతి వ్యవసాయం కోసమీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని చెప్పారు.

# ఎక్సలెంట్ భాష హైస్కూల్లో అంబరానంటిన బతుకమ్మ సంబరాలు.

జన సముద్రం న్యూస్, పినపాక, సెప్టెంబర్ 20.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండలం,బయ్యారం క్రాస్ రోడ్ లో గల ఎక్సలెంట్ బాషా హై స్కూల్ నందు ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఎక్సలెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ ముందస్తు బతుకమ్మ సంబరాల కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ విశిష్టతను వివరిస్తూ బతుకమ్మ పండుగ అంటే పూల పండగ మాత్రమే కాదని మన సంస్కృతిని సంప్రదాయాలను నేర్చుకునే అవకాశంగా చూడాలని అన్నారు. ప్రపంచంలోనే తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపు





ఉంది అని అన్నారు. జమ్మి చెట్టుకు పూజ చేసి, దుర్గాదేవిని ఆరాధిస్తూ, రకరకాల పూలతో చేసిన బతుకమ్మలను తొమ్మిది రోజులు నీటిలో నిమజ్జనం చేస్తారని అన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు తీసుకొచ్చిన తంగేడు, తామర,బంతి మొదలగు పూలను ఒక దగ్గర చేర్చి పాఠశాలలోని ఉపాధ్యాయినులు బతుకమ్మ పండుగ విశిష్టతను వివరిస్తూ రకరకాల పూలతో బంగారు బతుకమ్మం అందంగా చేయించి, అందరూ కలిసి బతుకమ్మలను గద్దె చుట్టూ ఉంచి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యము చేస్తూ ఆనందంగా బతుకమ్మ పండుగ జరుపుకున్నారు. డీజే వచ్చే పాటలతో పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు నృత్యం చేస్తూ ఉండటంతో చేస్తుండడంతో పాఠశాల వాతావరణం కోలాహలంగా మారి పండుగ వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఖాదర్ షరీఫ్, డైరెక్టర్లు యాకూబ్ షరీఫ్, ముక్కు నరసారెడ్డి,బండారు నరేంద్ర, ప్రిన్సిపల్ సురేష్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గీతాంజలి స్కూల్ ఘనంగా బతుకమ్మ సంబరాలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 20



మహబూబాబాద్ పట్టణంలోని బతుకమ్మ సంబరాలు ఘనంగా గీతాంజలి స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలతో సాంప్రదాయ పద్ధతిలో విచ్చేసి బతుకమ్మ యొక్క విశిష్టత బతుకమ్మ యొక్క పండుగ యొక్క విలువలు వాటి యొక్క



సంబంధించిన ప్రతి విషయాలు చక్కగా తెలుసుకొని ఆటపాటలతో అలరించారు కోలాటాలతో ఎంతో సంతోషంగా బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గీతాంజలి స్కూల్స్ డైరెక్టర్ శ్రీ కోన కంచి రామకృష్ణ మమత ప్రిన్సిపాల్ ప్రియాంక సర్కార్ మాయ ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.20) జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల కేంద్రం ఫేమస్ ఫంక్షన్ హాల్ లో యాపవోని తండా గ్రామ వాస్తవ్యులు ఉపేంద్ర నాయక్ మనుమని బారసాల వేడుకలో ఉపేందర్ నాయక్ మనుమన్ని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవి సింగ్,బద్దం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెత్తర అమావాస్యకు కాంగ్రెస్ బంపర్ ఆఫర్.

- ఉదయం ఒక చార్జి సాయంత్రం మరో చార్జీ
- బస్సు చార్జీ ఉదయం రూ.130 సాయంత్రానికి రూ.190
- ఇదేనా కాంగ్రెస్ మార్పు అంటూ ప్రయాణికుల విమర్శ..



వెల్దండ,సెప్టెంబర్,21(జనసముద్రం న్యూస్)

పెత్తర అమావాస్య కు పెద్దలకు పెట్టుకునేందుకు వచ్చే ఆర్టీసీ ప్రయాణికులకు, దసరా సెలవులకు వచ్చే విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కాంగ్రెస్ ప్రభుత్వం బంపర్ ఆఫర్ పెట్టింది.. శనివారం ఉదయం కల్వకుర్తి నుంచి హైదరాబాద్ వెళ్లే వారికి రూ .130 చార్జి ఉండగా సాయంత్రం వచ్చే వారికి అది కాస్త బంపర్ ఆఫర్ గా మారి రూ . 190 కి చేరుకుంది. దీంతో ప్రయాణికులు ఒక్కసారిగా కంగుతున్నారు.. శనివారం ఉదయం నార్మల్గా ఉన్న ఆర్టీసీ చార్జీలు సాయంత్రం గల్లా అమాంతంగా పెరిగిపోయాయి.. వెల్దండ మండల కేంద్రానికి చెందిన జంగిలి ఆనంద్ అనే వ్యక్తితో పాటు మరికొంతమంది దసరా సెలవుల్లో వస్తున్న తమ పిల్లలను తీసుకొచేందుకు హైదరాబాదుకు వెళ్లి సాయంత్రం వచ్చేసరికి ఆర్టీసీ చార్జీలు పెంచడంతో ఒక్కసారిగా కంగుతున్నారు. ఇదేమిటని కండక్టర్ ప్రశ్నించగా పెత్తర అమావాస్య పండుగ సందర్భంగా ప్రభుత్వం రేట్లు పెంచిందని మేమేం చేయలేమని జవాబు ఇచ్చారు..ఈ సందర్భంగా ఆనంద్.. వెల్దండలో విలేకరులతో మాట్లాడుతూ.. మహిళలకు ఉచితం అంటూ పురుషులపై ఇలా చార్జీలు మోపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.. ఇదేనా కాంగ్రెస్ మార్పు అంటూ మండిపడ్డారు. ప్రజలు దీన్ని గమనించాలని అన్నారు.. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ నిరంజన్, టిఆర్ఎస్ నాయకులు జంగిలి ఆనంద్ , ప్రవీణ్, రవి, కళాకారుడు వెంకట్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం.



జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట:సెప్టెంబర్ 20: మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం ఎస్విఆర్ ఫంక్షన్ హాల్లో లో లక్షెట్టిపేట్, దండేపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ప్రారంభించి రక్తదాతలకు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిసిసి జిల్లా అధ్యక్షురాలు సురేఖమ్మ మాట్లాడుతూ...ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని అన్నారు. రక్తదానంతో ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వల్భాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడి.

- పంచాయతీ కార్యదర్శి పి.ఎస్. నవీన్ రెడ్డికి వినతిపత్రం.
- ఎల్కతుర్తి మండల వికలాంగుల అధ్యక్షులు శ్రీనివాసరావు.




జనసముద్రం న్యూస్ 20 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం.

ఎల్కతుర్తి మండలం వల్భపూర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం ముట్టడించారు. ఆసరా పింఛన్లను పెంచాలని, నూతన దరఖాస్తులను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యదర్శి పి.ఎస్. నవీన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. వికలాంగులకు నెలకు రూ.6,000, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, నేత గీత, బీడీ కార్మికులకు రూ.4,000, పూర్తి కండరాల చేనేత కలిగిన వారికి రూ.15,000 పింఛన్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ నాయకులు అంబాల సంపత్ మాదిగ, ఎల్కతుర్తి మండల వికలాంగుల అధ్యక్షులు శ్రీనివాసరావు, అంబాల రవి, అంబాల సంతు, ఉడుత సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చింతలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయము ఎదుట నిరసన కార్యక్రమం.

- ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలకు నెలవారి జీతాలు వెంటనే నిలిపివేయాలి.
- చింతలపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరపు వంశీ మాదిగ.



జనసముద్రం 20 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం .

ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంతో పాటు దామెర, వల్భాపూర్, కోతుల నడుమ, గోపాల్పూర్, కేశవాపూర్, తిమ్మాపూర్, బావుపేట తదితర గ్రామాలలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అడ్డురి అనిల్ మాదిగ కో కన్వీనర్ బొంకూరి కార్తీక్ మాదిగ ఆదేశాల మేరకు శనివారం వికలాంగులు, వృద్ధులు, వితంతువులు పెద్ద ఎత్తున గ్రామ పంచాయతీ కార్యాలయముల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం గ్రామ కార్యదర్శిలకు వినతిపత్రం సమర్పించారు. ప్రజా ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలో పాల్గొన్న ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ఉపాధ్యక్షుడు శనిగరపు వంశీ మాదిగ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ప్రతినెల ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు గడియారం మోగినట్లు జీతాలు పడుతున్నా పేదల కష్టాలు మాత్రం పట్టించుకోవడంలేదు అని తీవ్రస్థాయిలో విమర్శించారు. వికలాంగులు, వృద్ధులు, వితంతువులు తమ ఆర్థిక ఇబ్బందులు దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ హామీలను విశ్వసించి ఓటు వేశారు. కానీ ఇప్పటి వరకు ఆశలన్నీ నిరాశలుగానే మారాయి అని పేర్కొన్నారు వెంటనే వికలాంగులకు రూ.6000, వితంతువులు, గీతకార్మికులు, ఇతర పెన్షన్ దారులకు రూ.4000, పూర్తిగా కండరాల కోల్పోయిన వారికి రూ.15000 పెన్షన్లు అమలు చేయాలి. లేనిపక్షంలో త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో వికలాంగులు, వృద్ధులు, వితంతువులే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారు అని హెచ్చరించారు. నిరసనలో పాల్గొన్న మహిళలు మాట్లాడుతూ రోజువారీ జీవనానికి పెన్షన్ చాలా అవసరం అని కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో,మాకు హామీగా ఇచ్చిన పెన్షన్లు అమలు చేయకపోవడం మాకు బతుకుదెరువు లేకుండా చేస్తుందని పెన్షన్ కోసం ఎదురుచూస్తూ రోజులు గడుపుతున్నాం అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పాల్గొన్న ఈ నిరసనలో పంచాయితీ కార్యాలయం వినతిపత్రం అందుకున్న గ్రామ కార్యదర్శి దీనిని పైస్థాయి అధికారులకు చేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు వితంతులు వికలాంగులు తదితర పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# కిఎంశేఎం శ్రీ చుక్కల ఉదయ్ చందర్ ప్రథమ వర్దంతి కార్యక్రమంలో పాల్గొన్న

- ఎమ్మెల్యే డా మురళీ నాయక్ నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 20

మహబూబాబాద్ పట్టణానికి చెందిన పి సి సి అధికార ప్రతినిధి కీఎంశేఎం చుక్కల ఉదయ్ చందర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నేడు వారి స్వగృహంలో చుక్కల ఉదయ్ చందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ లో ఉన్న ఉపాధి వేతనాలు చెల్లించాలి : డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కర్నె లాజర్.



ఏటూర్ నాగారం, జన సముద్రం న్యూస్, సెప్టెంబర్ 20.

పెండింగ్ లో ఉన్న ఉపాధి వేతనాలు చెల్లించాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కర్నె లాజర్ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏటూరు నగరం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో ఉపాధి హామీ పనిచేసి సుమారుగా ఐదు, ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ పేద ప్రజలు అనేకంగా ఇబ్బంది పడుతూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పనిచేసిన ఉపాధి హామీ డబ్బులు చెల్లించలేక అధికారులు నిమ్మకు నేరెత్తినట్టు చూస్తున్నారని వారికి సందర్భంగా వారు హెచ్చరించారు ఏవైతే పెండింగ్లో ఉన్న వేతనాలు ఉన్నాయో వాటిని చెల్లించకపోతే గ్రామాలలో ఉన్న ఉపాధి హామీ కార్మికులను సమీకరణ చేసి భవిష్యత్తులో ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# వేములవాడ రాజన్న ఆలయానికి శృంగేరి జగద్గురువులను ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..!!

దక్షిణ కాశీగా ఖ్యాతిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి



శృంగేరి జగద్గురు శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ మహాస్వామి మరియు శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామివారిని రావలసిందిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆహ్వానించారు. శనివారం నాడు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాజన్న ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి గారు, ఆలయ ఇన్చార్జ స్థానాచారి నమిలికొండ ఉమేష్ శర్మ, చంద్రగిరి శరత్, శృంగేరి తెలంగాణ రాష్ట్ర బాధ్యులు రాధాకృష్ణ శర్మతో కలిసి శృంగేరి జగద్గురు మహాస్వామివారిని, పీఠాధిపతి స్వామివారిని శ్రద్ధతో కలిశారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, విస్తరణ పనుల పురోగతిపై వివరాలు అందజేసి, స్వామివారికి అధికారిక ఆహ్వాన పత్రికను సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక చొరవతో జరుగుతున్న పనుల తీరుతెన్నుల గురించి కూడా వివరించారు. శ్రీశ్రీ జగద్గురు భారతి తీర్థ మహాస్వామి, పీఠాధిపతి విధుశేఖర భారతి స్వామివార్లును ఆహ్వానించారు.

# భీమారం కోదండ రామాలయం ఆలయ కమిటీ సభ్యులకు సన్మానం,



జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20:

భీమారం మండల కేంద్రంలో గల కోదండ రామాలయ నూతన కమిటీ సభ్యులకు శనివారం రోజున భీమారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు, భీమారం పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుడిమల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కోదండ రామాలయ అభివృద్ధికి నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని గ్రామస్తులు అందరి సహకారంతో గుడిని అభివృద్ధి పరచాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్త పోటు రాజేశ్వర్ రెడ్డి, పోడేటి రవి, గుడిమల్ల నరహరి, ఆవుల సురేష్, బుర్ర అనిల్ గౌడ్, జరుపుల దసరా నాయక్, మార్నేని లచ్చన్న, బండి రాజం, దుర్గం రాజు, సిరిపురం మధుకర్, పూసల రుద్రశర్మ, బండి శ్రీరాములు, సిగ్గం కిష్టయ్య, భూపెల్లి సత్యనారాయణ, మెండే మల్లేష్, కేశవేణి సత్యనారాయణ, ప్రణీత్ గౌడ్, సుధాకర్ నాయక్, గొల్లపల్లి రాకేష్, బొంతల రాజ్ కుమార్, సురేష్ రెడ్డి, కాటారపు హరిబాబు, సాయిని లక్ష్మీనారాయణ, బండి సతీష్, వీరగోని పున్నం గౌడ్, బొగే విశాల్, గర్రెపల్లి సత్యనారాయణ, పెనుకుల సారయ్య, కోట రాజేష్, జాడీ కేశవ్, తాటి సమ్మా గౌడ్, గుడిమల్ల గణేష్ పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమ గళం సాయిచంద్ .

- పాట.. మాటతో తెలంగాణ ఆకాంక్షలు రగిలించిన గాయకుడు.
- సాయి చందు కి ఘన నివాళి

కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20

తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఉద్యమ గాయకుడు సాయిచంద్ వేద అని దుందుభి కళాకారుడు సింగం విజయ్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని వై ఆర్ ఆర్ కాంప్లెక్స్ లో వేద సాయిచంద్ జయంతి వేడుకలు నిర్వహించారు. మాజీ మార్కెట్ ఛైర్మన్ సింగం విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఎడమ సత్యం,కాటన్ మిల్ అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ గోవర్ధన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ సాయిచంద్ తెలంగాణ ఉద్యమ గలమని అన్నారు. తన పాట మాటతో యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని స్వరాష్ట్ర కాన్సర్ వైపు నడిపిన గొప్ప కవి గాయకుడు సాయిచంద్ అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, మానవీయ విలువలు



పెంపొందించడంలోసాయిచంద్‌పాటలప్రాధాన్యతను పలువురు వక్తలు గుర్తుచేశారు.
ఆయన గళం ఉద్యమానికి శక్తినిచ్చిందను అన్నారు.కార్యక్రమంలో. బావండ్ల మధు, ఎముక జంగయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఠాకూర్ బాలాజీ సింగ్ కుటుంబాన్ని పరామర్శించిన:

## - తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ - శ్రీ ఉప్పల వెంకటేష్





కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20

కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ నగర్ లో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు శ్రీ ఠాకూర్ బాలాజీ సింగ్ గారి తండ్రి రతన్ సింగ్ గారు ఇటీవల మరణించిన విషయాన్ని తెలుసుకొని వారిఇంటికివెళ్లి ఉప్పల వెంకటేష్ పరామర్శించడం జరిగింది.
ఇందులో కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ యద్మ సత్యం , రాచోటి శ్రీశైలం , కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు గారు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మధు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుగోపాల్‌నాయక్, శ్రీశైలం గౌడ్,జ్యోతయ్య, దారమోని గణేష్, వహీద్ గుమ్మకొండ రాజు,పూరి రమేష్,వట్టేపు కిషోర్, ఖాదర్, సాదిక్,సురేష్ గౌడ్,దేవయ్య,కృష్ణ, హనుమంతు నాయక్,వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కల్వకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్స్ పెంపు కొరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ముట్టడి

## ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ బీసీ సిటిజన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20
కరీంనగర్ జిల్లా హుజురాబాద్

హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డి పేట గ్రామపంచాయతీ ఆవరణలో వికలాంగుల పెన్షన్ పెంపుకై గ్రామపంచాయతీ ముట్టడి కార్యక్రమం ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవు నూరి రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ బీసీ సిటిజన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ వికలాంగులు, వితంతువులు ,వృద్ధులు కొరకు ఎమ్మార్పీఎస్ రాష్ట్రవ్యాప్తంగా ముట్టడి కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని తీసుకోవడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు.
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు తమ



మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా తమ ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత వెంటనే పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఎవరికి కూడా పెన్షన్స్ పెంచకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు.
ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఆయా పెన్షనర్స్ కు వెంటనే పెన్షన్స్ పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరముగ్రామకార్యదర్శిగిన్నారపులావణ్య కు మెమోరాండాన్ని అందజేశారు.
కార్యక్రమంలో వికలాంగులు వెన్కేపల్లి మధుసూదన్ ,గాజే లక్ష్మీ, ప్రియా, చందుపట్ల విట్టల్ ,మంతెన భాస్కర్, సంధి మల్లారెడ్డి, ఏఎంసీ మెంబర్ లోకిని రాజూకుమార్, బొంగోని శ్రావణ్ మరియు ప్రజా నాయకులు గాజుల హరీష్, చింత శ్రీనివాస్, కంకణాల కుమార్, ఓ ల్లాల నరేష్, కంకణాల కొమురయ్య, చింత శ్యామ్, బొల్లె వేని కనకమ్మ , మీనమ్మ ,గాజ తిరుపతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# సుజాతనగర్ పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందుగా బతుకమ్మ సంబరాలు

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్:20

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని పీ ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందుగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు
ఈకార్యక్రమంలోవిద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు బతుకమ్మ పాటలతో ఆటలు ఆడి పాటలు పాడి ఉత్సాహంగా పండుగ వాతావరణం లో నిర్వహించుకున్నారు తీరక్క పూల ను తీసుకువచ్చి బతుకమ్మను పేర్చి మధ్యలో గౌరమ్మను పెట్టి భక్తిశ్రద్ధలతోటి ఆటపాటలతో ఉత్సాహభరితంగా ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు
ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు



కె పూర్ణమ్మ మాట్లాడుతూ
సంస్కృతికి సాంప్రదాయాలకు
నిలువుటద్దం మన పండుగలని పండుగల ద్వారా విద్యార్థులుసంస్కృతి సాంప్రదాయాలు నేర్చుకోవాలని వారు అన్నారు బతుకమ్మ పాటలతో పాఠశాల



ప్రాంగణం మొత్తం కూడా బతుకమ్మ సంబరాలతో అంబరాన్ని అంటాయి ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నాం

## బెల్లంకొండ మండలం వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు అన్నపురెడ్డి నర్సిరెడ్డి



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్:20,(బెల్లంకొండ)

బెల్లంకొండ మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీ అన్నపురెడ్డి నర్సిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటమి సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రజా వ్యతిరేక పాలనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా మెడికల్ కాలేజీలు తీసుకురాక పోకాక ఉన్న వాటిని ప్రైవేటీకరణించడం సీఎం చంద్రబాబు చేతగాని తనం అన్నారు.చంద్రబాబు అంటేనే మోసం వెన్నుపోటు అన్నారు. సీఎం చంద్రబాబు కళ్ళున్న కబోది అన్నారు. చంద్రబాబు విజినరీ అంతా ఉత్తితిదే అని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో సంపద సృష్టిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు జగన్మోహన్ రెడ్డి సృష్టించిన మెడికల్ కాలేజీలను నీ అనసీయలకు అమ్ముకోవటం ఎంతవరకు సమంజనం చంద్రబాబు అని ప్రశ్నించారు.చంద్రబాబు నలభై సంవత్సరాల ఇండస్ట్రీలో ఒక్క మెడికల్ కాలేజ్ అయిన కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరు చేయించావా అని ప్రశ్నించారు.
ఉమ్మడిపాలనలోసీఎంగాఉన్నప్పుడునిజంసుగర్స్ఐడి బిఎల్ అన్నిటిని అనంగులకు అమ్ముకున్నాదని
ఆయన ఆరోపించారు. ప్రస్తుతం వైజాగ్ స్టీల్ ప్లాట్లు కూడా అమ్మకానికి పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. అంతేకాక నేడు అమరావతి రాజధాని పేరు చెప్పి అమరావతి భూములను ఇప్పుడు మెడికల్ కాలేజీ లనుఅమ్ముకుంటున్నవు ఇది ఎంతవరకు సమంజనం అని ప్రశ్నించారు.
ఆనాడు స్వర్గీయ ఎన్టీఆర్ నువ్వు మోసం చేసి వెన్నుపోటు పొడిచి సీఎం పదవిని లాక్కున్ అని అన్నారు. నేడు ఎన్నికల సమయంలో అబద్ధపు మోసపు వాగ్దానాలు చేసి ముఖ్యమంత్రి ఆ వాగ్దాలను అమలుపరచకుండా ఆంధ్ర ప్రజలను వెన్నుపోటు పొడిచావనరు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీ లను మంజూరు తీసుకొని వచ్చి ఐదు మెడకల కాలేజీలను పూర్తిచేసి ప్రారంభించి 750 మెడికల్ సీట్లను సృష్టిస్తే నీవు 90 శాతం పూర్తి అయిన మిగతా 12 మెడికల్ కాలేజీ లను పి పి పద్ధతిలో నీ అనంగులకు కట్టబట్టేందుకు ప్రయత్నిస్తున్నావు ఇదేనా సంపద సృష్టించడమంటే చంద్రబాబునాయుడు నిన్ను ఆంధ్ర ప్రజలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలోనే చరిత్రహీనులుగా చేయబోతున్నారు. నీ 18 నెలల పరిపాలనలోనే ప్రజల నిన్ను ఛీకుడుతున్నారన్నారు. పరిపాలన అంటే అన్న ఎన్టీఆర్ లాగా వైయస్ రాజశేఖర్ రెడ్డి లాగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గా ప్రజలకు సేవ చేసి ప్రజా రంజక పరిపాలన చేయాల తప్ప రాష్ట్రంలో ఉన్న స్థిరాస్తులను అమ్ముకొని పరిపాలన చేయడం కాదు ఇది నీకు తగునా అని ఆయన ప్రశ్నించారు. ఏది ఏమైనా ఇప్పటికైనా నీ అవినీతి అరాచక పాలనను ఆపకపోతే ప్రజలే ఇలా నిరసనల ద్వారా అడ్డుకుంటారని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో బెల్లంకొండ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నపురెడ్డి నర్సిరెడ్డి సీనియర్ నాయకులు వైస్ ఎంపీపీ బూదాటి మరియదాసు సీనియర్ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ కారుమూరి వీరభద్రయ్య మండల వైస్ కన్వీనర్ పాకాల పార్టీ షేక్ మౌలాలి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు గుర్రాల షేక్ బడా బచ్చా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గడ్డిపర్తి చినబాబు రావు సీనియర్ నాయకులు గాదె నర్సిరెడ్డి సోషల్ మీడియా సీనియర్ నాయకులు బూదాటి చంద్రశేఖర్ మాచయ్యపాలెం నాయకులు బద్దూరి మల్లారెడ్డి తదితరులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# చైతన్య హై స్కూల్ లో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుక

వెల్దండ,సెప్టెంబర్,20(జనసముద్రం న్యూస్)




తెలంగాణలో బతుకమ్మ పండుగ పకృతిని ఆరాధించే పెద్ద పండుగని చైతన్య హై స్కూల్ కరస్పాండెంట్ మట్ట దశరథం గౌడ్ తెలిపారు శనివారం చైతన్య హైస్కూల్లో విద్యార్థినిలు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరస్పాండెంట్ దశరథం గౌడ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సంప్రదాయానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని కొనియాడారు
ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భీమమ్మ ఉపాధ్యాయులు కృష్ణ,లింగం,మహేష్,మల్లేష్, లలిత,ప్రవళిక,గీత, ఫాతిమా, ప్రభావతి,తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ మండలంలో పెన్షన్ కోసం ధర్నాలు ఆగడం లేదు



జనసముద్రం న్యూస్ ( సెప్టెంబర్ 20)

రంగా రెడ్డి జిల్లా మొయినాబాద్ మండల్ సూరంగల్ గ్రామం లో రామగల్ల కుమార్ మాధిగ ఆధ్వర్యంలో వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు మరియు వికలాంగులు మరియు చేయుత పెంచేన్ దారుల ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో మహిళలు మాట్లాడుతూ కాగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నేరవేర్చడం లేదని వృలకు 2000 నుంచి 4000 మరియు వికలాంగుల కు 4000 నుంచి 6000 వేయిలు పెంకతామని మాట ఇచ్చి దానిని అమలు చేయక పోవడం ధర్మం కాదని అన్నారు ఇప్పటికైనా స్పదించక పోతే ఏంతవరకైనా పోరాడుతామణి హెచ్చరించారు ఈ కార్యక్రమం లో అంజమ్మ అనసూయ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# పెన్షన్ల కోసం ధర్నాలు



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20

మొయినాబాద్ మండలంలోని ఎతుబర్పల్లీ గ్రామంలో ఎమ్,ఆర్,పి,ఎస్ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి గారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు పెంచుతాం అని హామీ ఇచ్చి మాట తప్పింది అని వినతి పత్రం లో పేర్కొన్నారు. మంద కృష్ణా మాదిగ అన్న మాట మేరకు ఎమ్,ఆర్,పి,ఎస్ అధ్యక్షులు మల్లని అరుణ్, సభ్యులు కలిసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మహిళలు పాల్గొనారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ



వెల్దండ,సెప్టెంబర్,20(జనసముద్రం న్యూస్)

మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన గంగాపురం ఎల్లమ్మ మరియు పబ్బు కల్పన అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా గంగపురం ఎల్లమ్మకు 16000 వేలు పబ్బు కల్పనకు 22500 వేల రూపాయల చెక్కును శనివారం కేశమల్ల కృష్ణ బాధ్యత కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి,వరికుప్పల ఆంజనేయులు,నెంట శ్రీను, గంగాపురం శ్రీను,శివ ధనుష్, హరిలాల్ నాయక్,తిరుపతి నాయక్,లచ్చిరాం నాయక్,శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు

## ప్రధాన ప్రెస్ క్లబ్ కమిటీని సన్మానించిన సేవాసదనం వ్యవస్థాపకులు

జనసముద్రం న్యూస్ ,సెప్టెంబర్,20మధిర



ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా మధిర జర్నలిస్టులు పనిచేస్తున్నారని మదర్ థెరిస్సా సేవాసదనం వ్యవస్థాపకులు నల్లపు స్వర్ణలత అన్నారు. మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పాగి బాలస్వామి కోశాధికారి గా పల్లపోతు ప్రసాదరావు ప్రచార కార్యదర్శిగా ఎన్నికైన వేముల నవీన్, కటికల శ్యామ్ కార్యవర్గ సభ్యులు కందుకూరు నరేష్, గద్దల కళ్యాణ్, యామాల రాజు, మండా రామకృష్ణ లు ఎన్నికైన సందర్భంగా వారిని శనివారం స్థానిక మదర్ థెరిస్సా సేవాసదనంలో నల్లపు స్వర్ణలత ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ సేవా సదనం ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్తున్న మధిర జర్నలిస్టులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



# ఎంబిబిఎస్ సీటు సాధించిన గిరిజన విద్యార్థి బానవత్ లావణ్య

వెల్దండ,సెప్టెంబర్,20(జనసముద్రం న్యూస్)

మండల పరిధిలోని కల్యాను వాగు తండాకు చెందిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బాణావత్ శంకర్ నాయక్ శారద ల కూతురు లావణ్య కష్టపడి చదివి ములుగు జిల్లా ఆర్ వి ఎం మెడి కల్ కళాశాల ఎంబిబిఎస్ లో సీటు సాధించారు.ఎంబిబిఎస్ సీటు సాధిం చిన లావణ్యను గ్రామస్తులు మండల వాసులు అభినందించారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

జనసముద్రంన్యూస్:బిక్కవోలు,సెప్టెంబర్:20





తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం రంగాపురం గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగింది.సుమారుగా గ్రామంలో 50 నుంచి 80 పశువులకు టీకాలు వేయడం వేశారు,
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగాపురం గ్రామ నాయకులు కానాటి అప్పలస్వామి.చిరంజీవి రాజు,సాయి రాజు,ఎంపీటీసీ సభ్యులు కేత ఏసురత్నం,చెల్లె జోష్ బాబు, నక్క ప్రభుదాసు ఎన్డీఏ కూటమి నాయకులు మరియు బిక్కవోలు మండల పశు వైద్య అధికారి డాక్టర్ తిరుమల్ రావు గ, ఏ హెచ్ ఏ భూపతి,రాజు,గ్రామ సెక్రటరీ అశోక్ కుమార్ తదితరుల పాల్గొన్నారు.

# మదనపల్లెలో భర్తను కొట్టి చంపిన భార్య అరెస్ట్



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, సెప్టెంబర్ 20:**
అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెలో భర్తను హత్య చేసిన భార్య, ఆమె తమ్ముణ్ని అరెస్టు చేసినట్లు మదనపల్లి డిఎస్పి మహేంద్ర తెలిపారు.

శనివారం డిఎస్పీ మీడియాతో మాట్లాడుతూ స్థానిక రామారావు కాలనీలో ఉండే జరిపిటి రామన్న (40) తాగి గొడవ చేస్తున్నాడని భార్య రవణమ్మ(36), ఆమె తమ్ముడు ఈశ్వర్(30) మార్చి12న రోకలి బండతో కొట్టి దారుణంగా హత్య చేయడం పాఠకులకు తెలిసిందే. హత్య కేసును టూ టౌన్ సీఐ రాజారెడ్డి, ఎస్ఐ రహీం దర్యాప్తు చేపట్టి, నిందితులు పట్టు బడడంతో వారిచ్చిన సమాచారం పై బి. కొత్తకోట హంద్రీ నీవా కాలువలో పాతిపెట్టిన రామన్న మృతదేహం శుక్రవారం వెలికితీసి, స్పాట్ పిఎం చేసినట్లు తెలిపారు. అనంతరం రవణమ్మ ఆమె తమ్ముడు ఈశ్వర్ లను అరెస్టు చేశామన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి- జెడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 20:**
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు స్వర్ణంధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమం శనివారం నరవకాటిపల్లి గ్రామంలోని ఒంటిమిట్ట డంపింగ్ యార్డు లో నిర్వహించారు. జడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వర్షాలు కురుస్తుండడంతో వాతావరణంలో మార్పు జరిగి ప్రజలు డబ్బులు బారిన పడే అవకాశం ఉందన్నారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర- స్వచ్ఛంధ్ర ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు,ఒంటిమిట్ట యం. పి. డి. ఒ.సుజాత, ఉపాధి హామీ ఎ. పి.ఒ. శివశంకర్ రెడ్డి, సూపర్ వైజర్ చంద్రశేఖర్ రెడ్డి మొక్కలు నాటారు.పరిశుభ్రత గురించి వివరించి, అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎస్. గఫార్ రహిమాన్, మాజీ ఎంపీటీసీ వి. నరసింహులు, మాజీ ఉప సర్పంచ్ బి. నాగరాజు, టి డి పి గ్రామకమిటీ ఉపాధ్యక్షుడు యం. రవిశంకర్, యం. పెద్ద సుబ్బయ్య, రాజా యాదవ్, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఓబులపతి, ఆర్. డబ్ల్యూ ఎస్. ఎ ఈ తులసి రెడ్డి,ఒంటిమిట్ట సచివాలయం సెక్రటరీ సుధాకర్, నరవకాటిపల్లి సెక్రటరీ చంద్ర,, ఒంటిమిట్ట మరియు నరవకాటిపల్లి అంగన్వాడీ టీచర్లు డంపు యార్డు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నాగిరెడ్డి గూడెం తలారిపల్లి లోఎక్సైంజ్ వారు దాడులు



**జనసముద్రం న్యూస్ చింతలపూడి పరిధిని సెప్టెంబర్ 20**
,ఏలూరు శ్రీమతి. బి.శ్రీలత , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు శ్రీ. కె.వి.ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు శ్రీ. ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని చింతలపూడి ఎక్సైజ్ అధికారులు మరియు సిబ్బంది కలిసి చింతలపూడి మండలం నాగిరెడ్డి గూడెం , తలార్లపల్లి గ్రామము లో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా , పాత నాటు సారాయి కేసులలో నిందితులు గా ఉన్న భూక్యా పాటియ్య , ఇస్లావతు ధనలక్ష్మి , ఇస్లావతు బాలాజీ లను చింతలపూడి తహశీల్దార్ మండల ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదుట 129 బిఎన్ఎస్ చట్టం ప్రకారం హాజరు పరచగా ,మేజిస్ట్రేట్ వారు బైండ్ ఓవర్ బాండ్ ను విధించడమైనది!

ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ. అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి.ఐ.పి.అశోక్ తెలిపినారు.

# విద్యార్థులకు పారిశ్రామిక శిక్షణలో భాగంగా ఇండస్ట్రియల్ విజిట్

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,సెప్టెంబర్:20**




తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఒకేషనల్ విద్యా విభాగంలో ఇండస్ ఏడు ప్రైవేట్ లిమిటెడ్, మరియు ఎన్ఎస్ డి సి వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం,విద్యార్థులకు పారిశ్రామిక శిక్షణలో భాగంగా ఇండస్ట్రియల్ విజిట్ కు స్థానిక బిక్కవోలు గ్రామం లో ఉన్నటువంటి యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా కి 9 మరియు 10వ తరగతి విద్యార్థులను తీసుకువెళ్లి చూపించడం జరిగింది. ప్రస్తుత కాలంలో డిజిటిలిజేషన్ ఎంత ముఖ్యమో, బ్యాంకు లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలా ఉపయోగపడుతుంది అని తెలియచేశారు ఇంకా వాటి ఉపయోగాలు మరియు విద్యార్థులకు ఎంప్లాయిబిలిటీ ఏ విధంగా క్రియేట్ చేసుకోవాలి అనే విషయాన్ని ధరహాస్ (ఆర్ డి ఓ)విద్యార్థులకు వివరించారు, బ్యాంకు లో ప్రతి కేబిన్ విద్యార్థులు ఆసక్తికరంగా తిలకించారు, ఈకార్యక్రమంలో ఒకేషనల్ ట్రయినింగ్ టీచర్ కుసుమ కుమారి పాల్గున్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ.రమదేవి గారు మాట్లాడుతు,ఇటువంటి ఇండస్ట్రియల్ టూర్ వల్ల విద్యార్థుల్లో వివిధ సాంకేతిక అంశాలపై అవగాహనకలుగుతుందని తెలిపి ఈ టూర్ నిర్వహించినటువంటి ఒకేషనల్ టీచర్ ని అభినందించారు.

# శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో

## కీర్తిశేషులు బండారుపల్లి సుబ్బారావు జ్ఞాపకార్థం 300 మందికి అన్నప్రసాద భోజనాలు పంపిణీ కార్యక్రమం





**జనసముద్రం న్యూస్, కారంపూడి, సెప్టెంబర్ 20:**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో ఈవారం దాతలుగా కీర్తిశేషులు బండారుపల్లి సుబ్బారావు జ్ఞాపకార్థం అన్న ప్రసాద భోజనాలకి సహకరించిన వారు బండారుపల్లి కోటేశ్వరమ్మ కుమారుడు బండారుపల్లి మురళీకృష్ణ ధర్మపత్ని ప్రసన్న మనవరాలు బండారుపల్లి ఆకాంక్ష, కుటుంబ సభ్యులు సహకారం అందించారు. నాయుడు వెంకాయమ్మ, నాయుడు బేబీ రాణి చేతుల మీదుగా అన్నప్రసాద భోజనాలు అందించారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, చింతల శారద, గుండా కమల కుమారి, సూరే ధనలక్ష్మి, గుండా మహేశ్వరి, చింతా సుశీల, ఊటుకూరి వాణి, బొగ్గవరపు పార్వతి, నాళం ఆదిలక్ష్మి, ఊటుకూరి వెంకాయమ్మ, కొల్లిపర వెంకట లక్ష్మీ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి శ్రీ కుంకులమ్మ దసరా నవరాత్రి మహోత్సవములు.





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**సెప్టెంబర్ 20 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామివారిఉపాలయమైన శ్రీ కుంకులమ్మ వారి రేణుకా దేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు 11 రోజులు పాటు జరగనున్నాయి.

దాదాపుగా పూర్తయిన ఏర్పాట్లు ఆలయాన్ని రాత్రిపూట విద్యుత్ కాంతులతో సర్వసుందరముగా తీర్చిదిద్దారు.

**గుడి విశిష్టత**

భీమడోలు నుంచి ద్వారకాతిరుమల వచ్చు గ్రామ పొలిమేర మొదట్లో కుంకుడు చెట్టులో స్వయంభుగా ఆవిర్భవించింది. భక్తుల పాలిట కొంగు బంగారమే పిలిచినంతనేపలికేచల్లనితల్లిగాకొనియాడబడుచున్నది . ఈ ఆలయము సుమారు 50 సెంట్లు స్థలంలో పునర్నిర్మాణము గావించబడి 9.6.2003 న ప్రతిష్టించబడినది. శ్రీ అమ్మవారు ఆలయమునందు చైత్ర శుద్ధ పాడ్యమి ఉగాది నుండి చైత్ర శుద్ధ నవమి వరకు వసంతోత్సవములు నిర్వహించబడును. ద్వారకా తిరుమలకు వచ్చు భక్తులు స్వామివారిని దర్శించిన తరువాత ఈ అమ్మవారిని దర్శిస్తే ప్రయాణములలో కష్ట నష్టములు ఉండవని ,సుఖ శాంతులు కలుగునని భక్తుల విశ్వాసము ఈ ఆలయము యందు శరన్నవరాత్రి ఉత్సవములు అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడును . గ్రామోత్సవం ప్రత్యేక ఆకర్షణ నిలుస్తుందని ఆలయ అర్చకులు తెలిపారు.

**కుంకులమ్మవారి దీక్ష**

ద్వారకా తిరుమలలో శ్రీ కుంకుల అమ్మవారి దీక్ష అత్యంత ఆధ్యాత్మిక తత్వములో నిర్వహించబడును. శుభప్రదములు మరియు శక్తివంతమైన యజ్ఞములతో సమానముగా ఆచరింపబడే ఈ దీక్ష భక్తుల పర్యారిష్టములను తొలగించునని అమ్మవారి కృపాకటాక్షములతో తమ సర్వభీష్టములు నెరవేరునని భక్తి ముక్తులకు ఇది ఏకైక మార్గమని దీక్షాదారులు భావిస్తున్నారు. అక్టోబర్ 3 శుక్రవారం ఏకాదశి రోజున అమ్మవారి ఆలయం వద్ద ఇరుముడి సమర్పణ చండీ హెూమము నిర్వహించనున్నారు.

**శరన్నవరాత్రుజి**

11 రోజులు... 11 అలంకారాలు...

1. మొదటిరోజు 22.9.2025 సోమవారం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి
2. రెండోవరోజు 23.9.2025 మంగళవారం శ్రీ గాయత్రీ దేవి
3. మూడోవ రోజు 24.9.2025 బుధవారం శ్రీ అన్నపూర్ణ దేవి
4. నాల్గోవ రోజు 25.9.2025 గురువారం శ్రీ కాత్యాయని దేవి
5. ఐదోవ రోజు 26.9.2025 శుక్రవారం శ్రీ మహాలక్ష్మీ దేవి
6. ఆరోవ రోజు 27.9.2025 శనివారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి.
7.ఏడోవ రోజు 28.9.2025 ఆదివారం శ్రీ మహాచండీ దేవి.
8. ఎనిమిదో రోజు 29.9.2025 సోమవారం శ్రీ సరస్వతి దేవి.
9. తొమ్మిదో రోజు 30.9.2025 మంగళవారం శ్రీ దుర్గాదేవి .
10. పదోవ రోజు 1.10.2025 బుధవారం శ్రీ మహిషాసురమర్ధిని దేవి
11. పదకొండవ రోజు 2.10.2025 గురువారం శ్రీ రాజరాజేశ్వరి దేవి.

2.10.2025 దశమి గురువారం సాయంత్రం రథోత్సవము జరుగును.

3.10.2025 శుక్రవారం అమ్మవారి దీక్ష ధరించిన భక్తుల ఇరుముడి సమర్పణ అమ్మవారి ఆలయం వద్ద చండీ హెూమము జరుగును.

4.10.2025 శనివారం ఉదయం 11 గంటలకు దాతల సౌజన్యంతో అన్నదానం కార్యక్రమం జరుపబడును. గమనించగలరు.

**పూజా వివరాలు**

శ్రీ కుంకుల అమ్మవారి దేవీ నవరాత్రుల సందర్భంగా జరిగే దసరా నవరాత్రులు పదిరోజులు చండీ హెూమంలో భక్తులు పాల్గొనవచ్చును .దంపతులకు రూ1000/-లు పూజకు 216/- విశేష అలంకరణకు రూ 1,116/- మూలా నక్షత్రం రోజున 1, కుంకుమార్చన మరియు లక్ష పుష్పార్చనకు ఉభయ దాతలకు రూ 1500/- చెల్లించిపూజ చేయించుకోవచ్చు. భక్తుల యావన్మంది ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించవలసిందిగా ఆలయ అధికారులు తెలిపారు.

# అభివృద్ధి,సంక్షేమాన్ని ఓర్వలేకపోతున్న వైసిపి నాయకులు

**- ప్రతిపక్ష నాయకుడు పాత్ర పోషించడంలో జగన్ విఫలం**
**- టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ విమర్శలు**

**జనసముద్రం న్యూస్, మదనపల్లె, సెప్టెంబర్ 21 :**



కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపు ఒకటిన్నర సంవత్సరం కావస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ,మరోవైపు రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ ఏపీని దిగ్విజయంగా ముందుకు నడిపిస్తున్నారని,దీనిని వైసిపి నాయకులు ఓర్వలేకపోతున్నారని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆరోపించారు.

శనివారం పట్టణంలోని నిమ్మనపల్లి సర్కిల్ నందు గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన

మాట్లాడుతూ యధారాజా తథాప్రజా అన్న చందంగా వైసీపీ నాయకుల వ్యవహార శైలి ఉందన్నారు.మాజీ సీఎం జగన్ మాటను వేదంగా భావిస్తున్నారని,వారుతమఉనికిని కాపాడుకునేందుకు చేస్తున్నప్రయత్నాలనుచూసిప్రజలుఅసహ్యించుకుం టున్నారన్నారు.

ఇటీవల మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అంశంపై నానా రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు.17 మెడికల్ కళాశాలలను తామే నిర్మించి పేద విద్యార్థులకు ఉచిత వైద్యవిద్యను అందిస్తామని నమ్మ బలికారన్నారు.కేంద్రం ఇచ్చిన నిధులు,నాబార్డ్ రుణాలను దుర్వినియోగం చేశారని విమర్శించారు.నిన్న మదనపల్లి మెడికల్ కళాశాల సందర్శనలో భాగంగా స్థానిక వైసిపి నాయకులు కొందరు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,టిడిపి నాయకులు వేల కోట్లు దోచేశారని ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వారి బంధువులు,ఆయన అనుచరులు ఏపీ లిక్కర్ స్కాం కేసులు రూ.4 వేల కోట్లు దోచేశారని,బహుశాఈవిషయాన్నేవారువెల్లడించారే మోనని ఎద్దేవా చేశారు.

ఇక ఇసుక మాఫియాతో కనీవిని ఎరుగని రీతిలో దోపిడీ చేశారని,ముఖ్యంగా పిఎల్ఆర్ టిప్పర్ల ద్వారా ఇసుక వ్యాపారం పెద్దఎత్తున జరిగిందన్నారు.వైసిపి అధికారం కోల్పోయిన తర్వాత పిఎల్ఆర్ టిప్పర్ల ఆచూకికనబడకుండాపోయాయన్నారు.

అంతేకాకుండా ప్రకాశం జిల్లాలో అంతులేని ఖనిజ దోపిడీ జరిగిందని,అప్పట్లో టిడిపి సానుభూతిపరులైన మైన్ యజమానులను బెదిరించి కోట్లాది రూపాయలను దోచుకోవడమే కాకుండా సిద్ధా రాఘవరావు లాంటి వారిని బలవంతంగా పార్టీలోకి చేర్చుకున్నారని విమర్శించారు.కూటమి ప్రభుత్వంలోఅవినీతికిచోటులేదన్నారు.నాయకులంత ా జవాబుదారి తనంతో పనిచేస్తారని స్పష్టం చేశారు.ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో మాజీ సీఎం జగన్ చుట్టూ ఈడి ఉచ్చు బిగిస్తోందని,త్వరలోనే ఆయన జైలుకు వెళ్లడం ఖాయమన్నారు.ఇంకా తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని ఆపార్టీ చెప్పుకోవడం చూస్తుంటే ఏ గూటిపక్షులు ఆ గూటికే చేరుతాయనే సామెత గుర్తుకు వస్తోందన్నారు.

వాస్తవానికి పిపిపి విధానం అందరికీ ఆమోదయోగ్యమైందన్నారు.

ఈ పద్ధతిలో మెడికల్ కళాశాలను పూర్తిచేసి ప్రభుత్వ అజమాయిషీలోనే వాటి నిర్వహణ ఉంటుందన్నారు.పిపిపి విధానం రాష్ట్ర శ్రేయస్సుకు సోపానంవంటిదన్నారు.ఇప్పటికైనామాజీముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి,ఆపార్టీ నాయకులు ఇటువంటి ఆరోపణలు మాని రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేయాలని హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజన్న,గ్రామ ప్రధానకార్యదర్శినరసింహారెడ్డి,చలపతి,నాగరాజు,మొలకలదిన్నె శ్రీను,లక్ష్మన్న,రెడ్డప్ప,మల్లికార్జున,కోళ్లబైలు రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు ...విలువలును పెంపొందించు కోవాలి

**-నేడు విలువలతో కూడిన విద్య చాలా అవసరం.**
**- ప్రాథమిక పాఠశాలకు గురుకుల ప్రవేశ పరీక్ష కు స్టడీ మెటీరియల్స్ వితరణ.**
**-సామాజిక సేవా తాత్పరుడు.జయన్న.**
**-జయన్నకు ఉపాధ్యాయులు ఘనంగా సత్కారం.**





**కుందుర్పి, సెప్టెంబర్ 20 జనసముద్రం న్యూస్:**
సమాజంలో నేడు విద్యార్థులకు విలువలు లోపిస్తున్నాయని,తద్వారా విద్యతో పాటు విలువలును నానాటికీ తరగిపోకుండా పెంపొందించు కోవాలని, యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్, టి.జయన్న పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన.కుందుర్పి లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానో పాధ్యాయురాలు టి. వరలక్ష్మి అధ్యక్షుతన సమావేశసభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారులు,డి.లక్మిదేవి,యచ్,యన్,తిప్పేస్వామి,పాఠశాలకాంప్లెక్స్చైర్మన్,గోపిచంద్,ప్రధానోపాధ్యాయుడు ,లు హాజరయ్యారు. అనంతరం ముప్పై మంది విద్యార్థులకు జయన్న ఆధ్వర్యంలో ప్రవేశ పరీక్ష పుస్తకాలు వితరణ చేశారు. ముఖ్య అతిథులు తిప్పేస్వామి ఈసందర్భంగా మాట్లాడుతూ .విద్యార్థి దశ చాలా అమూల్యమైనది.ప్రతీ ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని ఆ లక్ష్యం వైపు అడుగులు వేయాలని సూచించారు.కాగాజయన్న చేస్తున్న సామాజికసేవా కార్యక్రమాలు గురించి మాట్లాడుతూ చాలా మంది పేద మధ్యతరగతి విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ స్వయం ఉపాధి వైపు అడుగులు వేయిస్తూ ముందుకు వెళుతూ ఇలా సేవ చేయడం చాలా గొప్ప విషయం అని ఆయన సేవలను కొనియాడారు.

నూతనమండలవిద్యాదికారిడి.లక్మిదేవి మాట్లాడుతూ. విద్యార్థులు ఇష్టపడి, క్రమశిక్షణతో పట్టుదలతో చదివి మెలుగుతూ ఉన్నత స్థాయికి చేరుకోవాలనిచెప్పారు.

.సేవకుడుజయన్నమాట్లాడుతూ .

ఎవరైతే విద్యార్థి దశ నుంచే కష్టపడి పునాదులు వేసుకుని ఆత్మస్థైర్యాన్ని పెంపొందించు కొంటారో అలాంటి వారు విజేతగా నిలుస్తారు.తద్వార ఐదవ తరగతిలో గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష లో అత్యధిక మార్కులు సంపాదించి, మీ తల్లి తండ్రులుకు ,ఉపాధ్యాయులు కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. సొంత మండలంలో జయన్న సేవా కార్యక్రమాలు చేయడంగొప్ప వరంగా భావిస్తున్నానని, భవిష్యత్తులో కూడా మరెన్నో సేవా కార్యక్రమాలుచేస్తూముందుకువెళతానని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానో పాధ్యాయురాలు, అధ్యాపకులు ,జయన్నను ఘనంగా సన్మానించినారు. మేము అడిగిన వెంటనే స్పందించి ముందుకు వచ్చి మా పాఠశాలకు పుస్తకాలు వితరణ చేసినందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, శివలింగప్ప, మాజీ సర్పంచ్, మల్లిఖార్జున ,వెటర్నరీ ఆఫీసర్, జె.సురేష్, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం ,సెప్టెంబర్ 21.2025

## చంద్రబాబు సభకు భారీగా తరలివెళ్లిన తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు, కార్యకర్తలు

**జనసముద్రంన్యూస్, కారంపూడి, సెప్టెంబర్ 20 :**



స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా మాచర్లకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సభకు కారంపూడి మండలం నుండి టిడిపి కార్యకర్తలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీగా తరలి వెళ్లారు.

కారంపూడి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్, కారంపూడి పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రస్తుత అధ్యక్షులు శేషగిరిరావు, మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ పట్టణంలోని కార్యకర్తలను ఉత్సాహపరిచి సభకు తరలించడం విశేషం. మండల స్థాయి నాయకులు, గ్రామాలలో గ్రామ కమిటీ వారు కార్యకర్తలను, ప్రజలను సభకు తీసుకురావడంలో సఫలీకృతులయ్యారు. సమావేశాల సమయంలో కూడా క్రమశిక్షణతో పాల్గొన్నారు. మిగతా సమయాల్లో కూడా నాయకులు కార్యకర్తలు ఇదేవిధంగా పనిచేస్తే పార్టీని,పార్టీ నాయకులను, అసత్య ప్రచారాలతో గోబెల్స్ ప్రచారాలు చేస్తున్న,ప్రతిపక్ష పార్టీ నాయకుల మాటలను కార్యకర్తలే తిప్పి కొడతారని కార్యకర్తలు చర్చించుకోవడం విశేషం.

## మాచర్ల లో జరిగిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న పట్లవీడు టీడీపీ నాయకులు, కార్యకర్తలు

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 20**



పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో శనివారం ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు లింగారావు మరియు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు



## శ్రీవారి సేవలో బొబ్బిలి ఎమ్మెల్యే.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 20 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి బొబ్బిలి ఎమ్మెల్యే సుజయ రంగారావు విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా బంగారు వాకిటిన ప్రవేశించి స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను సమర్పించారు. ఆలయ ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి స్వామివారి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ హయగ్రీవ చారి, ఆలయ సిబ్బంది, తదితరులున్నారు .

## శ్రీవారి సేవలో మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి .

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 20 ద్వారకా తిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి రామ్మోహన్ రావు దంపతులు విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా బంగారు వాకిటిన ప్రవేశించి స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను సమర్పించారు. దేవాలయ ఏ ఈ ఓ రమణ రాజు స్వామివారి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమం లో సూపర్డెంట్ హయగ్రీవ చారి, ఆలయ సిబ్బంది, తదితరులున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 20 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారక తిరుమల మండలంలోని రాళ్ల కుంట గ్రామ పంచాయతీ లో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాలు మేరకు గంట శేషగిరిరావు కి మంజూరు అయిన రూ 45786/-లు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాళ్ల కుంట గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తానిగడప రామకృష్ణ, గ్రామ పార్టీ నాయకులు వడ్లమూడి వెంకటేశ్వరరావు, ఈదర సాయి, తదితరులున్నారు.

## మొట్టడం వీరయ్యదొర పార్క్‌ను అభివృద్ధి చేయండి -భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొట్టడం రాజుబాబు.

**కొయ్యూరుజనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 20**



అల్లూరి జిల్లా పాడేరు ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న మొట్టడం వీరయ్యదొర పార్క్‌ను అభివృద్ధి చేయాలని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు,పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీకి వినతిపత్రం అందించడం జరిగిందని అన్నారు. ఈ పార్క్ మన్యం పితూరీలో పాలుపంచుకున్న స్వతంత్ర సమరయోధుడు మొట్టడం వీరయ్యదొర గుర్తుగా పేరుపెట్టబడిందని,గతంలో రోణంకి గోపాలకృష్ణ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా ఉన్న సమయంలో మన్యం పితూరీలో భాగస్తులైన నాయకులు మరియు స్వతంత్ర సమరయోధులైన గాం గంతన్నదొర,గాం మల్లుదొర పేర్లతో కొన్ని కార్యాలయాలకు పేర్లు పెట్టారని,అలాగే ఐటీడీఏ ప్రాంగణంలోని ఈ పార్క్‌కు లాగరాయి పితూరీ నాయకుడు మరియు స్వతంత్ర సమరయోధుడైన మొట్టడం వీరయ్యదొర పేరు పెట్టడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.ప్రభుత్వ కార్యాలయాలు,పార్కులు వంటి ప్రజా స్థావరాలకు ఆదివాసి స్వతంత్ర సమరయోధుల పేర్లు పెట్టి,వారికి సముచిత గౌరవం కల్పించాలని మొట్టడం రాజబాబు కోరారు. ఈ కార్యక్రమంలో భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కిల్లో ప్రసాద్ రావు పాల్గొన్నారు.

## గ్రీన్ గన్నవరం లక్ష్యం: యార్లగడ్డ

**గన్నవరం : నియోజకవర్గం జనసముద్రం న్యూస్**





గన్నవరంలో గ్రీనరీ ని అభివృద్ధి చేసి గ్రీన్ గన్నవరం లక్ష్యంగా పరిశుభ్రత, పచ్చదనంలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. శనివారం ఉదయం నిడమానూరులోని గణేష్ ఆలయం వద్ద మొక్కలునాటిస్వచ్ఛా ద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఇందులో భాగంగా బాపులపాడు, గన్నవరం గ్రామాల్లో జాతీయ రహదారిపై డివైడర్ పైన మొక్కలు నాటిన సంగతి గుర్తు చేశారు. గన్నవరం నుంచి రామవరప్పాడు వరకు ఎయిర్పోర్ట్ కారిడార్ లో గ్రీనరీ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరగా సానుకూలంగా స్పందించి అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా రూ. 7.98 కోట్ల కేటాయించి నందుకు ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు.

ట్రిబుల్ ఐటీ గచ్చిబౌలి ని గన్నవరంలో ఏర్పాటు చేయించేందుకు తాను చేసిన ప్రయత్నాలు సఫలీకృతం కాగా విమానాశ్రయం చుట్టూ ఏడు కిలోమీటర్ల పరిధిలో 30 ఎకరాల భూమిని కేటాయిస్తే ట్రిబుల్ ఐటీ ఏర్పాటు చేసేందుకు సంస్థ సంసిద్ధతవ్యక్తంచేసిందన్నారు.

గన్నవరం నియోజకవర్గంలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయని వాటిని స్వాధీనం చేసుకుంటే పలు అంతర్జాతీయ సంస్థలను ఇక్కడ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని యార్లగడ్డ వివరించారు. నైనవరంలో 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడటం రెవెన్యూ యంత్రాంగానికి తలకి మించిన భారంగా మారిందన్నారు. అంబాపురంలో రూ.25 కోట్ల విలువచేసే కామన్ సైట్ ఆక్రమించేందుకు రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారులు శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ భూములు కాపాడాలని రెండు జిల్లాల కలెక్టర్లను కోరడంతో సానుకూలంగా స్పందించిన కలెక్టర్లు విచారణ కమిటీలను నియమించారని యార్లగడ్డ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ భూముల ఆక్రమణల వివరాలను కూటమి నాయకులు విచారణ కమిటీకి ఇవ్వాలని సూచించారు. అసెంబ్లీకి రాకుండా ఎన్నికల్లో పోటీ చేయటం వల్ల ఏం ప్రయోజనం ఉందని వెంకటరావు వైసీపీ నాయకులను ప్రశ్నించారు.

ఎన్నికలు మనకు కావాల్సినప్పుడు రావని అవి షెడ్యూల్ ప్రకారం వస్తాయని చలోక్తులు విసిరారు. ఎంతో కష్టపడి ఎన్నో ఆశలతో తొలిసారి విజయం సాధించిన వైసీపీ ఎమ్మెల్యేలు జగన్ తీరుపై ఆగ్రహంగా ఉన్నారని పేర్కొన్నారు.

ఎన్నికల్లో గెలిచినా అసెంబ్లీ గడప తొక్కకుండా టీవీలో అసెంబ్లీ సమావేశాలు చూడాల్సి రావటం బాధాకరమన్నారు.

తమ టీవీలకే పరిమితం అయిపోతామేమోనని వైసీపీ ఎమ్మెల్యేలు బాధపడుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్ ప్రెస్మీట్లను మీడియా బహిష్కరిస్తే అప్పుడైనా అసెంబ్లీకి వస్తారేమోనని యార్లగడ్డ చమత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, మాజీ చైర్మన్ కోటగిరి వరప్రసాద్, మాదల నాని బాబు, మేడేపల్లి రమ, గుజ్జర్లపూడి బాబురావు, సాంబు, కొల్లా ఆనంద్ కుమార్, బండి వెంకట్రావ్, ఆడుసుమిల్లి నవీన్, ఆదాం షఫీ, కానూరి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ మానుగడకు... మొక్కలు చాలా అవసరం.

- పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు.
- పచ్చదనాన్ని పాడుకాకుండా పరిరక్షిద్దాం.
- పచ్చని మొక్కలు నాటిన అధికారులు.
- పచ్చ ఏపీ గా.. పచ్చ కుందుర్పిగా తీర్చిదిద్దాం.
- మొక్కలను పెంచడం ప్రతి ఒక్కరు బాధ్యత.

**కుందుర్పి, సెప్టెంబర్ 20 జనసముద్రం న్యూస్.**





సమాజంలో మానవ మానుగడకు పచ్చని మొక్కలు చాలా అవసరమని, తద్వారా మొక్కలను విరివిగా నాటి వాటిని పరిరక్షించాలని మండల తాసిల్దార్, దాసరి, ఓబులేష్, ఎంపీడీవో, ఈ, లక్ష్మీ శంకర్ అధికారులు ప్రజలకు పిలుపునిచ్చారు.

శనివారం స్వర్ణాంధ్ర ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమమునుఎంపీడీవోకార్యాలయంప్రాంగణంలో నిర్వహించారు. ప్రతి నెలా 3 వ, శనివారము నిర్వహించు స్వర్ణ ఆంధ్రా – స్వచ్ఛ ఆంధ్రా – స్వచ్ఛ దివస్ కార్యక్రమమును నిర్వహించాలని ప్రభుత్వాల ఆదేశాలు జారీచేశారు. అందులో భాగంగా మండలము లోని అన్ని గ్రామ పంచాయితీలో పచ్చ ఎపి గురించి అవగాహన కార్యక్రమాలు, ర్యాలీ నిర్వహించారు. తొలత పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, మొక్కలను పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. మొక్కలను విరివగా పెంచుదాం, మొక్కలను నరకకుండా రక్షిద్దాం, అంటూ నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఎంపిడిఓ లక్ష్మీ శంకర్ మాట్లాడుతూ. రాష్ట్రముఖ్యమంత్రి నారా, చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రతినెల 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర అనే నినాదంతో నిర్వహించే ఈ కార్యక్రమంను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో అన్ని చోట్ల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి పచ్చని ఏపీ గాను, పచ్చని కుందుర్పి గా మా మార్పు తీసుకురావాలి అని కోరారు . ఇంటి దగ్గర నుంచి చెత్త సేకరణతో పాటు దానిని ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ కు తీసుకువచ్చి దాని ప్రాసెసింగ్ పై దృష్టి పెడుతున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చెత్తను తొలగించే పని మొదలైందని చెప్పారు, రాబోయే రోజుల్లో కుందుర్పి గ్రామాని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రజలు కూడా ఇంటా, బయట, కార్యాలయాల్లోను,ఇలా అన్నిచోట్ల పరిశుభ్రతని పాటించాలన్నారు.

ఈ కార్యక్రమం కింద సందేశం స్ఫూర్తిదాయకంగా ఉండాలని,గ్రామం,ఇళ్లు,బడి,వీధులు బాగుండాలని, అప్పుడు గ్రామం, జిల్లా, దేశం బాగుంటుందన్నారు. జిల్లాలో ఒక మంచి చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రం గ్రామంలో ఉండడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంటి వద్దనే మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలి కార్యక్రమమ లో, ఉప ఎంపీడీవో, హరికృష్ణ బాలాజీ , వెలుగు, ఏపీఎం సర్దానప్ప, తెలుగుదేశం గ్రామ కమిటి కన్వీనర్, రంగనాథ మార్కెట్ కమిటీ డైరెక్టర్, ఓబయ్య ,మాజీ సర్పంచ్ ,పెద్ద నరసింహప్ప ,క్లస్టర్ ఇంచార్జ్, శివ లింగప్ప ఉపాధి హామి, ఏపీవో, మురళీ ఎస్ బి ఓ, ఎం సి ఓ,నాగేంద్ర , ఈసీ, వెంకటరమణ, ఉపాధి హామి సిబ్బంది ,వెలుగు, సీసీ లు, అనిమెటర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట చెరువుకు జలకళ

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 20:**



జిల్లాలోని పెద్దదైన చెరువులో ఒకటైన ఒంటిమిట్ట చెరువుకు జలకళ సంతరించుకుంది శుక్రవారం రాత్రి కురిసిన వర్షాలతో కొండలపై నుంచి వరద నీరు రావడంతో ఒంటిమిట్ట చెరువుకు నీరు వచ్చి చేరింది సోమశిల వెనుక జలాల నుండి ఒంటిమిట్ట చెరువుకు శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందించాల్సింది. కానీ గత రెండు సంవత్సరాలుగా ఎత్తిపోతలపథకంద్వారావేసినపైపులు దెబ్బతినడంతో చెరువులో నీరు లేక ఎండిపోయింది.

రాజంపేట ప్రస్తుత తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు శ్రీ రామా ఎత్తిపోతల పథకం ద్వారా నీరు తెప్పించాలని భగీరథ ప్రయత్నం చేశారు. కానీ తరచు పైపులు పగిలిపోవడంతో ఒంటిమిట్ట చెరువులో ఆశించిన మేరకు నీరు లేక చెరువు ఎండిపోయింది. శ్రీ రామ ఎత్తిపోతల పథకం ద్వారా దెబ్బతిన్న పైపులను ఇనుప పైపులతో ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులు 12 కోట్లతో ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపారు. ఒంటిమిట్ట చెరువుకు శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా నీ అందిస్తామని జెడ్పిటిసి ఎన్నికల్లో రాష్ట్ర స్థాయి మంత్రులు ఎమ్మెల్యేలు ప్రకటించారు కానీ ఆచరణలో ఫలితాలు కనిపించలేదు. ఒంటిమిట్ట చెరువుద్వారా సుమారు 1400 ఎకరాలకు సాగునీరు అందుతుంది.

అంతేగాక బోర్ల ద్వారా సాగునీరు తాగునీరు అందుతుంది. ఒంటిమిట్ట చెరువు నీరు ఉంటే ఒంటిమిట్ట లో కరువు కనిపించదు. ఒంటిమిట్ట చెరువుకు నీరు రావడం పట్ల ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ చైర్మన్ వైస్ చైర్మన్ పాటూరు గంగిరెడ్డి కట్టా యానాదయ్య హర్షం వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా ప్రభుత్వం శ్రీరామ ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కోర్టులను గౌరవించే గొప్ప మనసుఉన్నా నాయుకుడు వల్లభనేని వంశీ మోహన్ పై సోషల్ మీడియాలో వస్తున్నావి నమ్మవద్దు గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి.

**గన్నవరం నియోజకవర్గ,**
**జన సముద్రం న్యూస్ ,సెప్టెంబర్ 20:**



కొందరు వ్యక్తులు కక్షతో గన్నవరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్ ని కోర్టు ఆదేశాలకు బిన్నంగా లాగాలనే ప్రయత్నంలో భాగమే సోషల్ మీడియాలో పోస్టులు ఆయన వ్యక్తిగత విషయాలు పెడుతున్నారు దీనిని ఎవరు నమ్మవద్దనిగన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి గన్నవరం నియోజకవర్గం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గన్నవరం నియోజకవర్గం లోని ప్రజల అందరికి వంశీ కోర్టు ఆదేశాలను క్రమ శిక్షణతో పాటిస్తాడని ప్రజలకు తెలుసు. కానీ కొందరు రెచ్చ గొడితే ఆయన నోరు విప్పుతారని కొందరు గోతి కాడా నక్కాలగ చూస్తున్నారు.

వంశీ ఎంతో ఓర్పు సహనంతో ఉంటున్నారోమనం అర్థం చేసుకోవాలి అని అంటున్నాను అన్నారు.

ప్రధానంగా వంశీ ఆరోగ్యాన్ని పాడు చేయాలనే కుట్రతో ఇక్కడ సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విదము గా పోస్టులు పెడుతున్నారు. నేడు వంశీ కి ఉన్నాఆరోగ్య సమస్యపై ఆపరేషన్ చేయించుకోవలసి ఉందని మన అందరికీ తెలుసు. విజయవాడలో అటువంటి ఆపరేషన్ సదుపాయం లేదు. వేరే ప్రాంతాల్లో వెళ్ళి చేయించుకోవాలంటే జ్యుడిషియల్ పర్మిషన్ రావలసి ఉంది మన లీగల్ టీమ్ ఆ ప్రయత్నంలోనే ఉన్నారట్లు తెలుస్తుంది.

అందువలన చిల్లరివారు చేసే ప్రచారానికి విలువ ఇవ్వకుండా వంశీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని గుర్తు చేస్తున్నాను.

ఇప్పటికే వంశీ ప్రజలకు అందుబాటులోలేని లోటు గన్నవరం నియోజకవర్గంలో కనపడుతుంది వంశీపార్టీ కార్యాలయంలో తన స్వంత నిధులతో 365 రోజులు ప్రజలందరికీ వంశీ అన్న క్యాంటీన్ నడపటం,వంశీ అమ్మా అరుణమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక గ్రామాలలో,మంచినీటి వాటర్ ప్లాంటు నిర్మాణం,పోలవరం కాలువకు విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసిన విషయం , ప్రతి పేదవాడి ఇంట్లోవివాహాలకు,విద్యకు,హాస్పిటఖర్చులకు నగదు, శర్మనిలాంటి కార్యక్రమాలకు,వృద్ధులకు, వికలాంగులకు,ఆర్ధిక సహాయం అందించిన విషయం మన అందరికీ తెలిసిందే అటువంటి నాయకుడు వంశీ ఆపరేషన్ చేయించుకొని తొందరలోనే గన్నవరం ప్రజలకు గతం కన్నా ఎన్నో రెట్లు ఎక్కువగా సేవచేస్తారని నా ఆశాభావాన్ని మీకు తెలియజేసుకుంటున్నాను అన్నారు.

# అలసత్వం వహించే అధికారులపై చర్యలు తప్పవు :

## యార్లగడ్డ  అభివృద్ధి కార్యక్రమాల్లో కూటమి నాయకులు భాగస్వాములు కావాలి

గన్నవరం,గన్నవరం నియోజకవర్గ జనసముద్రం న్యూస్

అభివృద్ధిపనులు, సంక్షేమ పథకాల అమల్లో ప్రభుత్వ అధికారుల అలసత్వాన్ని సహించేది లేదని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హెచ్చరించారు. శనివారం ఉదయం విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పంచాయతీపారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు ఇతర సిబ్బందిని సన్మానించి వారికి ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లను, దాతల సమకూర్చిన దుస్తులు, నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే యార్లగడ్డ చేతుల మీదుగా  పంపిణీ చేశారు.





ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో ప్రభుత్వంతో చర్చించి పలు కార్పొరేట్ సంస్థల ఏర్పాటుకు అనుమతులు తీసుకు వస్తే పలు కారణాలవల్ల అవి ఆగిపోవడం బాధాకరమన్నారు. వీటిలో భూమి కొరత కారణంగా ట్రిబుల్ ఐటీ ఏర్పాటుకుఆటంకం కలిగిందని, రామవరప్పాడులో రూ.70 లక్షల ఖర్చుతో భవనం నిర్మించేందుకు రామోజీ ఫౌండేషన్ ముందుకు రాగా ఇక్కడ రాజకీయ కారణాలతో వెనకడుగు పడిందన్నారు. ఇదే గ్రామంలో 32 కెవి సబ్ స్టేషన్ల రెండు మంజూరు చేయించగా ప్రభుత్వ భూములు కొరత కారణంగా అవి నిర్మాణానికి నోచుకోలేదని, రూ. 6 కోట్ల ఖర్చుతో ఎనికెపాడులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణానికి తాను అనుమతులు తీసుకొస్తే అదీ కార్యరూపం దాల్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సూపరిపాలన కార్యక్రమం సందర్భంగా 37 గ్రామాలు తిరిగిన తాను పలు సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించినా కొన్నిచోట్ల అధికారులు ఆశించిన స్థాయిలో పనులు చేయటం లేదని అధికారుల తిరుపై యార్లగడ్డ మండిపడ్డారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి కూటమి నాయకులు, కార్యకర్తలు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత కూటమి నాయకుల పై ఉందని హితబోధ చేశారు. నిడమానూరు, రామవరప్పాడు, నున్న, అంబాపురం గ్రామాల్లో గ్రామానికి ఒకటి చొప్పున క్రికెట్ బాక్సులు ఏర్పాటు చేయాలని 20 రోజుల్లో వాటిని సిద్ధం చేసి క్రీడాకారులకు అందుబాటులోఉంచాలని అధికారులు ఆదేశించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు కొరత ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తాను ప్రభుత్వం నుంచి గాని లేదా పరిశ్రమల సిఎస్ఆర్ ఫండ్స్ నుంచి గాని నిధులు తీసుకొస్తానని యార్లగడ్డ భరోసా ఇచ్చారు. నిడమానూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐలు ముందుకు రావాలని యార్లగడ్డ పిలుపునిచ్చారు. ఎన్నారైలు ఇచ్చే నిధులకు తాను కూడా వ్యక్తిగతంగా సొంత నిధులు ఇచ్చి అభివృద్ధిలో పాలుపంచుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 52 మంది సిబ్బందికి రూ. 60 వేలు విలువ చేసే దుస్తులు వితరణగా ఇచ్చిన ఎన్. వెంకటరత్నాన్నిఎమ్మెల్యేవెంకట్రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసయ్య, మాజీ చైర్మన్ కోటగిరి వరప్రసాద్, టిడిపి నాయకులు గూడపాటి తులసిమోహన్, కొలుసు రవీంద్ర,బొప్పనహరికృష్ణ,బండివెంకట్రావ్,గుజ్జర్లపూడిబాబురావు,మేడేపల్లిరమ,గండికోటసీతయ్య,కోనేరు సందీప్, సాంబు, కానూరి యుగంధర్, నరేష్, బాబీ, చంటి, కొల్లా ఆనంద్ కుమార్ వార్డు సభ్యులు జ్యోతిరాణి, నర్రా సీతమహాలక్ష్మి, తోటకూర విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలు చట్టబద్ధంగా అమలు చేయాలి

## సామాజిక కార్యకర్త కురగంటి హనుమంతరావు

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.20.

వ్యవసాయభూములకుసంబంధించిభూ యాజమాన్య హక్కులు కల్పించేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1971లో పట్టాదారు పాసు పుస్తకంల చట్టం అమలులోకి తీసుకురావడం జరిగింది. 1989లో (రూల్స్)నిబంధనలు రూపొందించడం జరిగింది. అయితే ప్రస్తుతం రీ వాల్యూ తాసిల్దార్ కార్యాలయంలో ఆన్లైన్ విధానం వచ్చిన తర్వాత పట్టాదారు పాస్ పుస్తకం యాక్ట్ సంబంధిత తాసిల్దార్ పాటించకుండా ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయని ఫోరం ఫర్ డెమోక్రసీ ఫౌండర్ మరియుసామాజికకార్యకర్తకురగంటిహనుమంతరావు తెలియజేశారు.

ఈ విషయాలను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లా గుడివాడ డివిజన్ లో శుక్రవారం ఫోరమ్ ఫర్ డెమోక్రసీ క్రియాశీలక సభ్యులైన బాపట్ల సుధీర్ మహిళా క్రియాశీలక సభ్యులు శ్రీమతి బాపట్ల లూదియ క్రియాశీలక సభ్యులు ఆకుల సుబ్రహ్మణ్యం తో కలిసి ఆర్డిఓ కార్యాలయం ఇన్చార్జి ఏవో బాలాజీ కిపట్టాదారు పాసుపుస్తకం ఇంప్లిమెంట్ సంబంధించి రిజిస్టర్ నోటీసు ఇవ్వడం జరిగింది.అంతేకాకుండా డివిజన్ స్థాయిలో భూమి యాజమాన్య హక్కులు సంబంధించిన అనుబంధం ఉన్నటువంటి రిజిస్టర్ శాఖ (స్టాంపులు) సబ్ రిజిస్టర్ కార్యాలయంలో 1908 రిజిస్టర్ చట్టంపై ప్రతి సబ్ రిజిస్టర్ కి కూడా రిజిస్టర్ నోటీసు తమ సంస్థ సభ్యులతో కలిసి ఇవ్వటం జరిగింది.

ఈ సందర్భంగా క్రియాశీలక సభ్యులు మాట్లాడుతూ ఎన్ని మంచి చట్టాలు ఉన్న అవి వినియోగంలో రాకపోతే ఆ చట్టాలు చట్టబద్ధంగా అమలు కాకపోతే సమాజంలో అసమానతలకు నేటి పాలకులు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత వహించవలసి ఉంటుందని పేర్కొన్నారు. నేటి ప్రభుత్వాలకు పట్టాదారు పాస పుస్తకం చట్టం, 1908 రిజిస్టర్



చట్టం పూర్తి వినియోగంలోకి వచ్చేందుకు నిధులు కేటాయించి కార్యాచరణ రూపొందించి ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని తమ సంస్థ సభ్యులతో కలిసి ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము,అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ డెమోక్రసీ ఫౌండర్ కురగంటి హనుమంతరావు, క్రియాశీలక సభ్యులు బాపట్ల సుధీర్, బాపట్ల లూదియ,ఆకుల నాగసుబ్రహ్మణ్యం ,తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఉచిత నట శిక్షణ శిబిరం





జనసముద్రం న్యూస్,ద్వారకానగర్, విశాఖపట్టణం,సెప్టెంబర్20:

క్రమశిక్షణ, సంకల్పం ఉంటేనే విజయాన్ని అందుకోగలమని బాలల హక్కుల పరిరక్షణ సంస్థ (సి.ఆర్.పి.ఎఫ్.) జిల్లా కన్వీనర్ మునీర్ ముషీద్ అన్నారు. నేర్చుకునే తపన ఉంటేనే  విజయం అందుతుందని చెప్పారు.

ఆరిలోవ ధీనదయాలపురంలో గల ప్రభుత్వ బాలల గృహంలో నవరస థియేటర్స్ ఆర్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన ఉచిత నట శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మూడు వారాలు పాటు నిర్వహించిన ఈ నట శిక్షణ శిబిరం శుక్రవారంతో ముగిసింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాలలకు నట శిక్షణ ఇవ్వడం శుభ పరిణామం అన్నారు.క్రమశిక్షణ, ఆలోచన శక్తి, వ్యక్తిత్వ వికాసం నాటక రంగంలో ముడిపడి ఉన్నాయని తెలిపారు. విశిష్ట అతిథిగా హాజరైన బాలల హక్కుల పరిరక్షణ సంస్థ కో  కన్వీనర్ సిహెచ్. విశాలాక్షి మాట్లాడుతూ పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. క్రమశిక్షణ అందించే ఇలాంటి శిక్షణ శిబిరాలు ప్రతి హెూమ్ లో నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ బాలల గృహం సూపరింటెండెంట్ పి. రమణ మాట్లాడుతూ నవరససంస్థతోతాముచాలా కాలంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. ఇక్కడ పిల్లలకు నవరస సంస్థ చక్కటి నట శిక్షణ శిబిరాలు నిర్వహిస్తూ వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీస్తుందని వివరించారు. అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బాలురగృహంవైద్యులు డాక్టర్. జీవన్ ఉపాధ్యాయిని వరలక్ష్మి ప్రసంగించారు. కార్యదర్శి పివిఆర్ మూర్తి మూడు వారాల శిక్షణ శిబిరంలో ఇచ్చిన తర్ఫీదును తన ప్రసంగంలో వివరించారు. గడిచిన ఆరేళ్లుగా తమ సంస్థ ప్రభుత్వ బాలుర గృహంలో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తుందని తెలియజేశారు. తమకుఅవకాశంకల్పించినగృహం యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

సంఘం ప్రతినిధి డి హేమ వెంకటేశ్వరి వందన సమర్పణ చేశారు. కార్యక్రమాలు బాలుర గృహం డిప్యూటీ సూపర్ అంటే సత్యనారాయణ ఇతర సిబ్బందినవరససంస్థప్రతినిధి  యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

# వరదనీటిలోకొట్టుకుపోయి మృతి చెందడం దురదృష్టకరం.. బాధాకరం.

## - తల్లీ కొడుకుల బౌతికకాయాలను సందర్శించి నివాళులు  శ్రీకాంత్ రెడ్డి

రామాపురం జనసముద్రం న్యూస్  సెప్టెంబర్ 20

అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో శుక్రవారం నాడు కురిసిన భారీ వర్షాల వల్ల నలుగురు వ్యక్తులు వరద నీటిలో కొట్టుకుపోయి, మృతి చెందారు.ఈ మృతుల్లో రాయచోటి పట్టణం ఎస్ ఎన్ కాలనీ లో నివాసం ఉన్న రామాపురం మండలం చిట్లూరు గ్రామం పాలన్నగారిపల్లె ఫక్కీరు పల్లె కు చెందిన షేక్ మునీరా, మరియు ఆమె కుమారుడు ఇలియాస్ లు వున్నారు.

తల్లీ కొడుకుల మృతదేహాలను శనివారం  పాలన్న గారిపల్లె ఫక్కీరుపల్లె లో  వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి సందర్శించి నివాళు లర్పించారు.బాధితకుటుంబాలనుపరామర్శించి, ఓదార్చారు. కన్నీటితో విలపిస్తున్న  కుటుంభ సభ్యులను చూసి ఆయన తీవ్ర దిగ్భ్రాంతికి గురయి ఆవేదన వ్యక్తం చేశారు.వారి మృతి పట్ల సంతాపం తెలిపి,వారి కుటుంభ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని  తెలిపారు.బాధిత  కుటుంబాలకు తోడుగా ఉంటామన్నారు.

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, రాయచోటిపట్టణకన్వీనర్‌నవాజ్,సర్పంచ్‌రామాంజులు, మాజీ ఎంపిటిసి హరినాధ రెడ్డి, జిల్లా మైనారిటీ



స్టీరింగ్ కమిటీ సభ్యులు రసూల్, అమరనాధ రెడ్డి, శ్రీను,  తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడిలో ఆర్టీసీ బస్సు డిపో ఏర్పాటుకు నివేదిక కోరిన ఎమ్మెల్యే రోషన్ కుమార్

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 20

చింతలపూడి నియోజవర్గంలో ప్రజలు సరైన ప్రజా రవాణా సౌకర్యం లేక పడుతున్న ఇబ్బందులను గుర్తించిన శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆ సమస్యను అధిగమించడానికి ఇక్కడ బస్ డిపో ఏర్పాటు చేయాలని తలచి ఆ మేరకు ప్రయత్నాలు మొదలుపెట్టారు అందులో భాగంగా గత వారం రాష్ట్ర రాజధాని కి వెళ్లి రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు ప్రత్యేకంగా కలుసుకొని బస్సు డిపో ఏర్పాటు  చేయాలని కోరడంతో పాటు ఆవశ్యకత గురించి సుదీర్ఘంగా చర్చించారు ఈ మేరకు ప్రభుత్వం తరపున రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి బస్సు డిపో ఏర్పాటుకు సంబంధించి ఆ శాఖ కమిషనర్ ను రవాణా శాఖ ఎం డి ని నివేదిక కోరింది రవాణా శాఖ ఉన్నతాధికారులు ఆర్టీసీ అధికారులు ఈ ప్రాంతంలో క్షేత్రస్థాయి పరిశీలన జరిపి త్వరలో వేదిక సమర్పించనున్నారు.



# జిల్లా కలెక్టర్ ఆనంద్ ని కలిసి నిరసన కార్యక్రమాల ముందస్తు

## సమాచార పత్రాన్ని అందజేసిన ఏపీ విడబ్లివ్ఎస్సి,జాక్  నాయకులు



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20 ( పామిడి)

సెక్రటరీలు యొక్క ప్రధాన సమస్యలైన ఇంటింటికి తిరిగి చేసే సర్వే సమస్యల గురించి జిల్లా కలెక్టర్ కు విన్నవించగా  ప్రతిస్పందిస్తూ మీకు ఏడాది కి ఒకసారి మాత్రమే ఇంటిగ్రేటెడ్ సర్వే ఇచ్చేలా చర్చలు జరుగుతున్నాయి. అని తెలుపారు.

మన ఇతర సమస్యలైన  ప్రమోషన్స్, నోషనల్ ఇంక్రిమెంట్స్,ఇంచార్జ్‌డ్యూటీస్ గురించి ప్రస్తావించగా.మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జేఏసీ నాయకులు వరప్రసాద్, హనుమంతు, షణ్ముఖానంద రెడ్డి,  సల్మాన్ బాషా, మహేష్,జి.కొట్టాల వెల్ఫేర్ అసిస్టెంట్ రవి కుమార్, శ్రీకాంత్, బాలు యాదవ్, గోవర్ధన్ తదితరులు హాజరయ్యారు.

# బాలారం గ్రామంను గొలుగొండ మండలంలో విలీనం చేయటం వలన గిరిజనులకు ఏ ఇబ్బంది ఉండదు.

## టీ. డి. పి. కొయ్యురు మండలం ప్రధాన కార్యదర్శి, ఎస్టీసెల్ అధ్యక్షులు బంటు లక్ష్మణ్

కొయ్యూరుజనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 20

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలంలోని బాలారం పంచాయతీ కేంద్రమైన బాలారం గ్రామాన్ని గొలుగొండ మండలంలో విలీనం చేయడం వల్ల గిరిజనులకు ఎలాంటి నష్టం జరగదని బంటు లక్ష్మణ్ స్పష్టం చేశారు.గిరిజనేతరులు గత 45 సంవత్సరాలుగా (1979 అక్టోబర్ నుంచి సుమారుగా) ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం పొందలేదని,వ్యవసాయ విత్తనాలు,రైతు భరోసా,అన్నదాత సుఖీభవ,డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం,బ్యాంకు పంట రుణాల వంటి సౌకర్యాలు అందుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ 45 ఏళ్లలో గిరిజనేతరుల నుంచి గిరిజన సోదరులకు ఎలాంటి ఇబ్బంది కలగలేదని  పేర్కొన్నారు. కావున, బాలారం గ్రామాన్ని గొలుగొండ మండలంలో విలీనం చేయడంపై గిరిజన సహోదరులు అభ్యంతరం తెలపకుండా సహకరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.



# మా స్మశాన వాటికలను కూడా అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి.



కొయ్యూరు,జనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 20

అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం, మూలపేట గ్రామంలో స్మశాన వాటికకు వెళ్లే రహదారి చాలా ఇబ్బందిగా ఉండేదని, కొద్దిరోజుల క్రితం గ్రామస్తులు అందరు కలిసి సొంత డబ్బులతో జేసీబీ సహాయంతో రోడ్డు ఏర్పాటు చేసుకున్నామని,ఈ వర్షాకాలంలో గ్రామంలో ఎవరైనా మరణించిన ఎడల చాలా ఇబ్బందిగా ఉంటుందని, కావున మా స్మశాన వాటికకు వెళ్లడానికి సిసి రోడ్డు మంజూరు చేయాలని సీనియర్ నాయకులు,పీసా ఉపాధ్యక్షులు రాజుబాబు,గ్రామ ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.ఇప్పటివరకు ఏ అధికారులు గానీ  ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు.

మైదాన ప్రాంతాలలో ఉన్న స్మశాన వాటికలకు సిసి రోడ్లకు,రేకుల షెడ్లకు,వాటర్ సదుపాయానికై బోర్లకు నిధులు మంజూరు చేసి డెవలప్ చేస్తున్నారని,మా గిరిజన ప్రాంతాల గ్రామాలలో ఉన్న స్మశాన వాటికలకు ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు.ఇప్పటికైనా మా గిరిజన ప్రాంతంలో ఉన్న స్మశాన వాటికలకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.ఇంతవరకు ఏ స్థాయిలో ఉన్న అధికారులు కానీ మేము గెలిపించుకున్న ప్రజా ప్రతినిధులు గాని ఎవరు పట్టించుకున్న పాపాన్ని పోలేదు,ఒక్కొక్క పంచాయతీల్లో  ఒక మూడు పెద్ద గ్రామాలను మొదట విడతగా తీసుకొని అభివృద్ధి చేయలని, మరల ఒక రెండు సంవత్సరాలు పోయాక  మరికొన్ని గ్రామాలను ఎంపిక చేసి అభివృద్ధి పదంలో గిరిజన గ్రామాలలో ఉన్న స్మశాన వాటికలను అభివృద్ధి చేసి ముందుకు తీసుకువెళ్లాలని,అధికారులను ప్రజాప్రతినిధులకు కూటమి నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

# కేసరపల్లిలో  వేములపల్లి కోదండ రామయ్య కళాశాల వీకేర్ కాలేజ్ నందు వాలీబాల్ టోర్నమెంట్

గన్నవరం నియోజకవర్గ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20

కృష్ణా జిల్లా, గన్నవరం నియోజకవర్గం, కేసరపల్లిలో (వేములపల్లి కోదండ రామయ్య కళాశాల) VKR కాలేజ్ నందు వాలీబాల్ టోర్నమెంట్  లో విద్యార్థులను క్రీడా పోటీలలో ప్రోత్సహిస్తూ, ముందుగా వేములపల్లి కోదండ రామయ్య, విగ్రహానికి పుష్పాలంకరణ చేసి PRK ఫౌండేషన్ చైర్మన్ పారా రామకృష్ణ వీకేర్ కాలేజీ టీమ్ మరియు కేసరపల్లి టీమ్ కి టీషర్ట్స్ & షార్ట్స్ వారికి బహుకరించారు, అనంతరం వారు మాట్లాడుతూ విద్యలో మరియు క్రీడా పోటీలలో ముందు ఉండాలి అని ప్రోత్సహించారు.





ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు

గన్నవరం గ్రామ సర్పంచ్  నిడమర్తి సౌజన్య , గన్నవరం బిజెపి నాయకులు నిడమర్తి నాగేశ్వరరావు, KVR కిషోర్ , గొల్లనపల్లి PTమాస్టర్ వెంకటేష్ పాఠశాల యాజమాన్యులు, ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిఓఇ అలుగునూర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



కరీంనగర్(జనసముద్రం న్యూస్):

సిఓఇ గురుకుల ప్రతిభా కళాశాల అలుగునూర్ యందు ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థినిలు మరియు కళాశాల సిబ్బంది కలిసి పూలు సేకరించి కళాశాల ఆవరణలో శనివారం రోజున పూల పండుగ బతుకమ్మను పేర్చి ఆటపాటలతో సందడి సందడిగా విద్యార్థినిలతో కలిసి కళాశాల సిబ్బంది జోనల్ అధికారి ప్రత్యూష గారి ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు బతుకమ్మ పండుగ వేడుకల కోసం కళాశాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో ఆనందం వ్యక్తం చేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No  APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# ప్రకృతి వ్యవసాయ పంటలను పరిశీలించిన: డి ఏ ఓ శివనారాయణ



రామాపురం, జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20

మండలంలో కొండవాండ్లపల్లి దగ్గర పప్పు దినుసుల మోడల్ ని గౌరవ జి డి ఏ శివ నారాయణ సందర్శించి ఇలాంటి మోడల్స్ ప్రతి ఒక్క రైతు కూడా వేసుకుంటే చాలా లాభదాయకమని అలాగే ఖర్చులు తగ్గి ఆదాయం వస్తుందని తక్కువ వర్షపాతమైన పంటలు వస్తాయని తెలియజేశారు.

ఈ మోడల్ లో కందితోపాటు అనుములు అలసందులు ఉద్దులు, పెసర్లు ఆముదం గోరుచిక్కుడు తోపాటు బార్డర్ క్రాప్ వేయడం జరిగిందని ఇలా వేసుకుంటే ఒక పంట పోయిన ఇంకొక పంటలో ఆదాయం వస్తుందనితెలిపారు.

ఎం ఏ ఓ నాగమణి మాట్లాడుతూ ఇలాంటి మోడల్స్ ఆదర్శంగా ఉండాలని తక్కువ ఖర్చుతో పండించుకోవచ్చు అని తెలిపారు. రామాపురం మండలం ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ మధుకర్ మాట్లాడుతూ ఇది మోడల్ ప్లాట్ గా ఆరు రకాల పప్పు దినుసుల మోడల్ వేయడం జరిగిందని బార్డర్ కాప్స్ ఎర్ర పంటలు వేశామని ఇలా ప్రతి రైతుల కూడా వేసుకోవాలని తెలిపారు..

మామిడి తోట ఉన్న ప్రతి రైతు కూడా నవధాన్యాలు సాగు చేయాలని అలా చేస్తే మామిడిలో దిగుబడి పెరగడమే కాకుండా పొలంలో సూక్ష్మజీవులు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు వెంకట్రాంరెడ్డి, సుధాకర్, చిట్లూరు క్యాడర్, వి ఏ ఏ పాల్గొనడం జరిగింది.

# పామిడిలో “స్వచ్ఛత హి సేవా కార్యక్రమం”,
## హాజరైన ప్రభుత్వ అధికారులు,కూటమి నాయకులు, కార్యకర్తలు



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20 ( పామిడి)

పామిడి మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీలలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా,(గ్రీన్ ఏపి) కార్యక్రమం ను పామిడి నర్సరీ నుండీ అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించి మొక్కలు తీసుకొని మొక్కలు నాటు కార్యక్రమం జరిగింది.పామిడి మేజర్ గ్రామ పంచాయతీ కొండాపురం గుట్ట రోడ్డు పక్కన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపీడీఓ తేజోష్ణ, పంచాయతీ కార్యదర్శి అశ్వర్ధ నాయుడు ప్రారంభించారు. స్వచ్ఛ ఆంధ్ర హరిత సేవా కార్యక్రమం కింద చేపట్టారు. చెట్లు ప్రగతికి మెట్లు అని ఎంపీడీఓ అన్నారు.అటవీ శాఖ అధికారులు, టీడీపీ నాయకులు బొమ్మ మోహన్, ప్రభాకర చౌదరి, జనసేన మండల అధ్యక్షుడు ధనుంజయ మరియు స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయవాడ ఉత్సవ్ పండగలో.
## మనమందరం భాగస్వామ్యులమవుదాం: ఎమ్మెల్యే రాము



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.20.

విజయవాడ ఉత్సవ్ కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను... ఆహ్వానించిన ఎంపీ కేసినేని చిన్ని, మంత్రి కందుల దుర్గేష్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
విజయవాడ ఉత్సవ్ పండగలో... మనమందరం భాగస్వామ్యులమవుదాం: ఎమ్మెల్యే రాము

ఈనెల 22వ తేదీన ప్రారంభం కానున్న ‘విజయవాడ ఉత్స వ్’కు విచ్చేయవలసిందిగా కోరుతూ విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఉత్సవ కమిటీ సభ్యులు ముత్తవరపు మురళీకృష్ణ....ఏపీ సచివాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

విజయవాడ నగర ఖ్యాతి ప్రపంచ నలుమూలల తెలియచేయాలనీ, ఒక మంచి సంకల్పంతో విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ, కేశినేని శివనాథ్ చిన్ని తలపెట్టిన విజయవాడ ఉత్సవ్ కార్యక్రమన్ని జయప్రదం చేయాలనీ శనివారం విడుదల చేసిన ఓ ప్రకటన ద్వారా ఎమ్మెల్యే రామ్ము విజ్ఞప్తి చేశారు.ఈ పండుగ కార్యక్రమంలో మనమందరం భాగస్వాములు అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

# క్యాటగిరీ ల వారీగా ఓటర్ల జాబిత - తహసిల్దార్ గోపాల కృష్ణ



పినపాక,జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 20.

రాష్ట్ర ఎన్నికల అధికారి, భద్రాద్రి జిల్లా కలెక్టర్ ల ఆదేశానుసారం 2022 -2025 ఓటర్ల జాబితాలోని ఓటర్ల వివరాలను కేటగిరీల వారీగా తయారు చేస్తున్నామని పినపాక తహసిల్దార్ గోపాలకృష్ణ తెలియజేశారు. శనివారం పినపాక తహసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. క్యాటగిరి – ఎ లో 2002 మరియు 2005 ఓటర్ల జాబితాలో పేరు నమోదు అయిన వారు, క్యాటగిరి- బీలో ఓటర్ల జాబితాలో పేర్లు లేకుండా ఉండి 01- 07-1987 కంటే ముందు జన్మించిన వారు, క్యాటగిరి- సీ లో 1987 నుండి 2004 సంవత్సరాల మధ్య జన్మించిన వారు, క్యాటగిరి- డీ లో 2004 తర్వాత జన్మించిని విభజిస్తున్నామని తెలిపారు. ఈ ఏబిసిడి కేటగిరీలో వచ్చిన సంఖ్య మొత్తం వాటర్ జాబితాలో ఓటర్ల సంఖ్యకు సరిపోయే విధంగా బిఎల్వోల సహాయంతో పూర్తిస్థాయిలో పని నిర్వహిస్తున్నామని తెలిపారు. తుది నివేదికను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి, జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని తెలియజేశారు.

# నిరు పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం



వెల్దండ,సెప్టెంబర్,20(జనసముద్రం న్యూస్)

నిరుపేదల వైద్యం ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఆర్థికంగా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో గంటల రమేష్ ముదిరాజ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను శనివారం ఎమ్మెల్యే బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల వైద్యానికి సీఎంఆర్ఎఫ్ పథకం భరోసా కల్పిస్తూ వారిని ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్ ,శివ, సమీర్, రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ వర్షాల వల్ల చనిపోయిన వారినీ పరామర్శించిన మంత్రి మండిపల్లి , కలెక్టర్ నిశాంత్ కుమార్...

**- ప్రభుత్వం తరపున కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం**
**- మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ద్వారా 1 లక్ష రూపాయల తక్షణ సహాయం అందజేత**

రాయచోటి, జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20 :

రాయచోటిలో భారీ వర్షాల వల్ల చనిపోయిన వారి కుటుంబాలను శనివారం ఉదయం రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లాకలెక్టర్ నిశాంత్ కుమార్ లు పరామర్శించారు. రాయచోటిలో సెప్టెంబర్ 19న రాత్రి భారీ వర్షం కారణంగాగల్లంతైనబాలికయామినికుటుంబసభ్యుల ను మంత్రి పరామర్శించారు. అదే విధంగా ఎస్. ఎన్.పురంలోమృత్యువాతపడినముగ్గురుకుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి భరోసా ఇచ్చారు.

ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి 5 లక్షల ఆర్థిక సహాయం అందజేయబడుతుందని ప్రకటించారు. అదనంగా మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ద్వారా తక్షణ సహాయం కోసం 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

భారీ వర్షం కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను రాష్ట్రరవాణా, యువజన క్రీడాశాఖల మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జిల్లా ఎస్పీ ధీరజ్ లు పరిశీలించారు. భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగాఉండాలని,జిల్లాఅధికారికయంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలని మంత్రి మండిపల్లి ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, రాయచోటి తాసిల్దార్ నరసింహాకుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఉపాధ్యాయుడును మాకు వద్దని ఎం, ఆర్, సి కార్యాలయం ముట్టడి

**-విద్యాశాఖ అధికారులకు, ఆ గ్రామస్తులు వినతితో అడ్డుకున్న వైనం.**
**-ఆ ఉపాధ్యాయుడిని వేరే చోటుకు బదలీ చేయండి.**
**-విద్యార్థులకు విద్యా బోధన చేయని, విధులకు హాజరుకాని ఉపాధ్యాయుడు మాకొద్దని నిరసన....**
**-విధులకు సక్రమంగా హాజరుకాని ఆ ఉపాధ్యాయుడు.**

కుందుర్పి, సెప్టెంబర్ 20 జనసముద్రం న్యూస్

మండలంలోని మహంతపురం గ్రామ ప్రభుత్వ పాఠశాలకు జక్కల, శివశంకర్ ఉపాధ్యాయుడు మాకు వద్దని నిరసిస్తూ ఆ గ్రామస్తులు, ఎస్ఎంసి, కమిటీ సభ్యులు, చైర్మన్ లు , ఆధ్వర్యంలో శనివారంమండలవిద్యాశాఖఅధికారులకార్యాలయం ను ముట్టడి చేశారు. తద్వారా ఆ ఉపాధ్యాయుడును మా పాఠశాలకు మీరు నియమిస్తే తాము విధులకు రానివ్వకుండా అడ్డుకుంటామని పేర్కొన్నారు. కాగా మండల విద్యాశాఖ అధికారులకు డి, లక్ష్మీదేవి, శంకర్ అధికారులు కు వినతి పత్రాన్ని సమర్పించి అడ్డుకున్నారు.

ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు ,చైర్మన్ లు, సభ్యులు మాట్లాడుతూ. ఆ పాఠశాలలో 120 మందిదాకావిద్యాకుసుమాలువిద్యనుఅభ్యసిస్తున్నారు



. 2021లో జె శివశంకర్ అయిన ఉపాధ్యాయుడు ఇక్కడికి బదిలీపై రావడం జరిగిందని వివరించారు,. మహంతపురం ప్రభుత్వ పాఠశాలలో విధులకు హాజరు కాకుండా, విద్యా కుసుమాలకు విద్యాబోధన చేయకుండా ఇప్పటిదాకా సుమారు నాలుగేళ్లగా హాజరు కాలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ ఉపాధ్యాయుడు తిరిగి మా గ్రామ పాఠశాలలో విధులు నిర్వహణకు ఆయన హాజరువుతున్నారని గుర్తు చేశారు, ఆయన జిల్లా విద్యాశాఖ అధికారి నుంచి ఉత్తర్వులను తీసుకొచ్చారని వారు తెలిపారు. తద్వారా ఉపాధ్యాయుడును దయచేసి తమ పాఠశాలకు విదులుకు హాజరు కాకుండా దుమ్మా కొట్టిన ఉపాధ్యాయుడి పైన చట్టా రీత్యా చర్యలు తీసుకొని తమ పాఠశాల అభివృద్ధికి పాటు పడాలని మండల విద్యాశాఖ, జిల్లా విద్యాశాఖ అధికారులును వారు కోరారు.

గతంలోను ఎస్ఎంసి చైర్మన్, గ్రామస్తులు ,జిల్లా విద్యాశాఖ అధికారికి ఆ ఉపాధ్యాయుడి మాకు వద్దని,ఆయన పైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన చర్యలు లేవన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ఆయనపై చర్యలు తీసుకోని పక్షంలో ఉద్యమాలనుఉదృతంచేస్తామనివారుహెచ్చరించారు. ఎంఈఓ అధికారులుకు ఈ విషయంలో మీరు స్పందించి సక్రమంగా పనిచేయని ఉపాధ్యాయుడు పాఠశాలకు నియమించ కాకుండా, వేరే చోటు నియమించేలా డిఈవో ఉన్నతాధికారికి బదిలీ చేసేలాచర్యలుతీసుకోవాలని కోరారు.

ఈ విషయంపైన ఆ గ్రామస్తులు ,ఎస్ఎంసి, కమిటీ సభ్యులు ,చైర్మన్ ఆ ఉపాధ్యాయుడను మాకు వద్దని మండల విద్యాశాఖ అధికారులు అడ్డకోగా,

ఈ విషయంపైన జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి నివేదికనుచేరవేసేలా తీసుకెళ్తామని వారు తెలుపగా వారు ఇకచేసేదేమి లేక శాంతించి వెనుకరిగారు.

ఈ కార్యక్రమంలో ఆ గ్రామస్తులు, ఎస్ఎంసి కమిటీ, సభ్యులు, చైర్మన్ వైస్ చైర్మన్లు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న త్రిమూర్తులు
## భాస్కర్ నాయుడు గంగాధర్ నాయుడు నరసింహులు నాయుడు

రైల్వే కోడూరు జనసముద్రం, న్యూస్ సెప్టెంబర్ 20

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం బోటు మీద పల్లె గ్రామస్తులు త్రిమూర్తులు ముగ్గురు అన్నదమ్ములు వారి తల్లి జ్ఞాపకార్థం ముక్కా వారి పల్లె సమీపంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని ప్రభుత్వ సిండికేట్ బ్యాంక్/ కెనరా బ్యాంక్ ప్రక్కన ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి/ అనుబంధం/ ఆధ్వర్యంలో పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు 20.09.2025 శనివారం మహా అద్భుత అన్నదానం జరిపించి గొప్ప మానవత్వం చాటుకున్నారు, ఈ కార్యక్రమంలో సన్నపు నేని వారి కుటుంబ సభ్యులు ఓబులవారిపల్లె మండలం బోటు మీద పల్లె గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు సన్నపునేని పద్మావతి వారి శ్రీవారు సన్నపునేని. శివయ్య నాయుడు, వీరి కుమారులు త్రిమూర్తులు సన్నపునేని భాస్కర నాయుడు, సన్నపునేని గంగాధర్ నాయుడు, సన్నపునేని నరసింహులు నాయుడు మరియు కోడళ్ళు మరియు మనవళ్లు మరియు మనవరాళ్లు కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని వారి చేతుల మీదుగాఎంతోమందిఆకలి తీర్చి గొప్ప మానవత్వం చాటుకున్నారు



ఇలాగే ఎవరైనా పుట్టిన రోజులు/పెళ్లిరోజులు మరియు ఎన్నో రకాల శుభకార్యాలకు అన్నదానం జరిపించుటకు ఒక వారం రోజులు ముందుగా క్రిందిఫోన్నెంబర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొనవలెను 9703105755,9030068619,7382868619 ,8501005384,7893603901,9440883354

# భూ సమస్యలపై దృష్టి పెట్టిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**- నియోజకవర్గ రెవిన్యూ యంత్రాంగంతో సమావేశమైన ఎమ్మెల్యే.....**
**- అనాధీనం, సొసైటీ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు....ఎమ్మెల్యే రాము**
**- గత పాలకుల అస్తవ్యస్త విధానాలతో.... ప్రజల భూ సమస్యలు రెట్టింపయ్యాయి**

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.21.

గుడివాడ నియోజకవర్గంలో దశాబ్దాలుగా సమస్యాత్మకంగా అనాధీనం, సొసైటీలు, కండిషన్ పట్టాల భూ సమస్యలను పరిష్కరించడంపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దృష్టి పెట్టారు.

సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై గుడివాడ, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల తాసిల్దార్లతో ప్రజా వేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే రాము శనివారం సమావేశం అయ్యారు.

నియోజకవర్గంలో ప్రధానంగా నందివాడ మండలంలో నెలకొన్న సమస్యలను తాసిల్దార్ గురుమూర్తి రెడ్డి ఎమ్మెల్యే రాముకు వివరించారు.

మండలంలో ప్రధానంగా నెలకొన్న భూ సమస్యలను ఫోన్ ద్వారా...ఎమ్మెల్యే రాము జిల్లా కలెక్టర్ బాలాజీ దృష్టికి తీసుకువెళ్లారు.

ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలతో ప్రజలు పడుతున్న కష్టాలను ఎమ్మెల్యే రాము కలెక్టర్ కు వివరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ నేడు నిర్వహించిన సమావేశంలో నందివాడ మండలంలోని ఇలపర్రు, తమిరిశ, పోలుకొండ, రుద్రపాక గ్రామాల్లో భూ సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. ఆ గ్రామాల్లో అనాధీనం, సొసైటీ భూములు 19 వందల ఎకరాల వరకు సమస్యాత్మకంగా ఉన్నట్లు ఆయన చెప్పారు.

ప్రజల భూ సమస్యలను ఫోన్ చేసి తెలపగా తక్షణమే స్పందించిన కలెక్టర్ బాలాజీ... సమస్యల పరిష్కారానికి శాఖాపరమైన నివేదికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారని ఎమ్మెల్యే రాము తెలిపారు. కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో భూ సర్వేలు పూర్తిచేసి సమగ్ర నివేదికలను కలెక్టర్ అందించడం ద్వారా... దశాబ్దాల భూ సమస్యలకు పరిష్కారం లభించినట్లు అవుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.

గత ప్రభుత్వా అనాలోచిత విధానాలతో ప్రజల భూ సమస్యలు రెట్టింపయ్యి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వచ్చిందని ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో నందివాడ, గుడివాడ, గుడ్లవల్లేరు మండల తాసిల్దారులు గురుమూర్తి రెడ్డి, కిరణ్, లోకరాజు, పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మద్దిరేవుల రెడ్డివారి పల్లి, నెహ్రూ నగర్ నందు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20

లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం లో రెడ్డివారిపల్లె, నెహ్రు నగర్ ప్రభుత్వ చౌక దుకాణం డీలర్లు సోమేశ్వరమ్మ, కట్టమీద ఆంజనేయులు , టిడిపికూటమి ప్రభుత్వం, మంజూరు చేసినటువంటి కొత్తరేషన్ కార్డులను, రాష్ట్ర రవాణా యువజనక్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి , వారి సోదరులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు, రేషన్ కార్డులను, లబ్ధిదారులకు అతివేగంగా పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముమ్మడి రెడ్డి బాబు రెడ్డి, పంచాయతీ సెక్రటరీ, రజినిస్ రెడ్డి, ముమ్మడిరెడ్డి యర్రం రెడ్డి, కట్టమీద ఆంజనేయులు,



జానకి బాలు, ఆవుల నాగార్జున, గంట రామ్మోహన్ భాస్కర్ రాజు, మంద సోమశేఖర, బాలకృష్ణ, విజయకుమార్రాజు,ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు



చక్రపాణి రెడ్డి, యోగాంజులు ఖాదర్ వలీ, బూడిదగుంటపల్లి రమణ టిడిపి గ్రామ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నూతన పెన్షన్ కోసం దరఖాస్తు తీసుకున్న వారికి వెంటనే పెన్షన్ మంజూరు చేయాలి

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు బీబీనగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముట్టడి

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.20)
జనసముద్రం న్యూస్ బీబీనగర్:

తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి కొరకు గ్రామ శాఖ అధ్యక్షులు గోస్కొండ మహేష్ ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ రూ. 6000 పెంపు కొరకై మరియు నూతన పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే పెన్షన్ మంజూరు చేయాలిఅని,మరియువృద్ధులు,వితంతువులు,ఒంటరి మహిళలకు,నేత,గీత,బీడి కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారులకు రూ,4000 పెన్షన్ మంజూరు చేయాలి అని బీబీనగర్ గ్రామ పంచాయతీ కార్యాలయన్నిముట్టడిచేయడంజరిగింది.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదికారంలోకి వచ్చిన నెలకే పింఛన్లు పెంచుతాం మ్యానిఫెస్టోలో పెట్టి,వికలాంగుల ఓట్లతో గెలిచిన తరువాత పెన్షన్ దారుల ఊసే లేకుండా పెన్షన్ దారులను రెండేళ్లుగా మోసం చేయడం జరిగింది.ఇప్పటికైనా ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని లేని యెడల మంద కష్ణమాదిగఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రభుత్వం పైన తిరగబడతమాని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలి ఇంచార్జ్ ఇటుకల దేవేందర్,మండల అధ్యక్షులు మద్దూరినర్సింగరావు,మండల ఇన్చార్జి గొలనుకొండ లాలయ్య,బీజేవైఎం జిల్లా నాయకులు పొట్ట

నవీన్,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి పొట్ట మహేష్,ఒగ్గు నాగరాజు,పొట్ట రాజు పొట్ట స్వామి,పాశం జంగయ్య,ఊట్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మీడియా ప్రజలకు జవాబు దారిగా వ్యవహరించాలి:-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట:సెప్టెంబర్ 20:

మీడియాప్రజలకుజవాబుదారిగావ్యవహరించాలనీ,సమాజంలో మీడియా కీలకమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకకు కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....

నిజాలను తెలుసుకుని ప్రజలకు జవాబుదారీగా మీడియా వ్యవహరించాలని సూచించారు. ఒకప్పటి మీడియాకు ఇప్పటి మీడియాలో ఎన్నో మార్పులు జరిగాయని పలు ఉదాహరణలతో వివరించారు. ముఖ్యంగా తొందరపాటుతో తప్పడు సమాచారం వలన సమాజాన్ని పక్క దారి పట్టించిన వారు కావద్దని హితవు పలికారు. భారత రాజ్యాంగం ఫోర్త్ ఎస్టేట్ కు ఎంతో ప్రాధాన్యత కల్పించిందన్నారు.

జిల్లాలో కొందరు జర్నలిస్ట్ లు మీడియా ద్వారా బయట ప్రపంచానికి చూపుతున్న కథనాలపై స్పందిస్తున్నామని వెల్లడించారు.

ప్రజలను ఎప్పటికప్పుడు మీడియా అప్రమత్తం చేయాలని కోరారు. అంతకుముందు పలువురు నాయకులు మాట్లాడుతూ లక్షెట్టిపేటలో ప్రెస్ క్లబ్






భవన్ అనేది ఎన్నో కష్టాలు ఎదుర్కొని జర్నలిస్ట్ లు సాధించారని కొనియాడారు. జర్నలిస్ట్ లకు ఎప్పుడు పార్టీ లకు అతీతంగా అండగా ఉంటామన్నారు. మీడియాకు సమాజంలో ప్రధాన పాత్ర ఉందని గుర్తు చేశారు.జర్నలిస్ట్ లు బాధ్యత యుతంగా పని చేయాలని సూచించారు. అనంతరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను ఘనంగా శాలువాతో సన్మానించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చల్లా నాగభూషణం,మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్, పట్టణ అధ్యక్షులు ఆరీఫ్, తహసీల్దార్ దిలీప్ కుమార్, ఎస్సై సురేష్, సబ్ రిజిస్ట్రార్ సాయి కుమార్, ఎస్టీఓ వసంత్ కుమార్, ఐకేపీ ఏ పీ ఎం భూమక్క, ఏ ఓ శ్రీకాంత్, వెటర్నరీ వైద్యులు యాకుబ్ రెడ్డి, ఐక్య వ్యాపార సంఘం అధ్యక్షులు మైలారపు సుధాకర్,సింగల్ విండో చైర్మన్ కాంతయ్య,సురేష్ నాయక్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుఅభినయ్,రమేష్పాత్రికేయులుపాల్గొన్నారు

## ఉపాధి హామీ పథకంతో వలసలు లేని కుటుంబాలు : ఎమ్మెల్యే పాయం

**- ఉపాధి హామీ పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం.**

**-ప్రజలకు ఉచిత పథకాలను అందించేదే కాంగ్రెస్ ప్రభుత్వం.**

జనసముద్రం న్యూస్, పినపాక, సెప్టెంబర్ 20.

గ్రామాలలో ప్రజల వలసలను ఆపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే పాయం అన్నారు. అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం తోటే ప్రజలు అభివృద్ధి చెందుతారన్నారు. ప్రతి ఒక్క పథకాన్ని ప్రజల వద్దకు చేర్చి వారి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని తెలియజేశారు.

రైతులకు కింటాకు 500 రూపాయల బోనస్, రైతుబంధు, రైతు బీమా మొదలైన పథకాలను ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత పథకాలను అందిస్తుందన్నారు.భద్రాద్రికొత్తగూడెం జిల్లా,పినపాక మండలం,ఎంపీడీఓ కార్యాలయం నందు ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు పంపిణీ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ 2006 వ సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వంలో ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టారు. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ పనులు లేని రోజుల్లో పేదలని ఆదుకునే విధంగా పని కోసం వలసలు వెళ్లకుండా నివసిస్తున్న గ్రామంలోనే ఉపాధి దొరికే విధంగా, గ్రామ అభివృద్ధి పనులను




ప్రోత్సహిస్తూ ఈ పథకాన్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చింది ఇందిరమ్మ ప్రభుత్వమని తెలిపారు. ఒక రోజుకి అధికారులు ఇచ్చిన కొలతల ప్రకారం పనిచేసిన వారికి 307 రూపాయలు వర్తిస్తాయి. 15 రోజుల్లో మీ ఖాతాలో డబ్బులు జమవుతాయని తెలియజేసారు. పనిచేసే ప్రదేశాల్లో త్రాగునీరు, సేద తీరేందుకు టెంట్లు, మెడికల్ కిట్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. మండల వ్యాప్తంగా 14.70 లక్షల రూపాయలతో 885 టీములకు గాను 4237 మంది ఈ పథకం ద్వారా ఈ ఒక్క పనిముట్లను అందుకుంటున్నారని తెలిపారు. ఇందిరమ్మ పథకం అవలంబిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కనిరుపేదకుటుంబంసద్వినియోగపరుచుకోవాలని తెలిపారు.

మంజూరైనటువంటి ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇంటి పనులను పూర్తి చేసుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఎవరు అధైర్య పడవద్దని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీఓ సునీల్ శర్మ, ఏడిఏ తాతారావు, విద్యుత్ ఏఈ వేణుగోపాల్, ఏవో వెంకటేశ్వర్లు, ఏపీవో వీరభద్ర స్వామి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు మధు, ఇరిగేషన్ ఏఈ మహేష్,హౌసింగ్ఏఈ వినీత, ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, కొర్స ఆనంద్, మాజీ సర్పంచ్ కృష్ణంరాజు, బందారు సాంబశివ, తోళెం కళ్యాణి, దాట్ల రాజేష్, ఉడుముల లక్ష్మారెడ్డి, నవాతి శ్రీను, కస్తూరి లింగయ్య, కంది సుబ్బారెడ్డి, తాళ్ల గుట్టయ్య, గంగిరెడ్డి వెంకటరెడ్డి, మధ్యల సమ్మయ్య, కొరసా కొర్స బాలకృష్, మండల ముఖ్యనాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారులుతదితరులు పాల్గొన్నారు.

## ఇష్టం వచ్చినట్లు ఎక్కడపడితే అక్కడ మట్టి మాఫియా తవ్వకాలు,పట్టించుకోని తహసిల్దార్, క్వారీ గుట్టలను సందర్శించిన సిపిఎం బృందం,

జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 20. మధిర

మండలంలో కొంతమంది మట్టి మాఫియా సిండికేట్ గా ఏర్పడి ఎక్కడ గుట్ట కనపడితే అక్కడ గుట్టలు త్రవ్వి అక్రమ సంపాదనకు పాల్పడుతున్నా, తహసిల్దార్వాటివైపుకన్నెత్తి కూడా చూడకపోవటంతో మట్టి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట లేకుండా వ్యవహరిస్తుండటంతో దీనిని నివారించేందుకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి క్వారీ గుట్టలను సందర్శించారు.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు మాట్లాడుతూ అక్రమ త్రవ్వకాలకు అడ్డుకట్ట వేయకుండా వారికి పరోక్షంగా మండల అధికారులు ప్రోత్సహిస్తూ అవినీతిని పెంపొందించే విధంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. మండల అధికారుల వైఫల్యం వలన మట్టి మాఫియా దందా జరుగుతుందని విమర్శించారు. రోడ్డుమీద ప్రయాణం చేసే సామాన్య ప్రజలను ఆపి బైకులను తనిఖీలు చేసి సరైన ధ్రువ పత్రాలు లేవని వేధించి టాక్సీలు వేసే అధికారులు ఎటువంటి అనుమతులు లేకుండా

ఇష్టానుసారముగా వ్యవహరిస్తున్న మట్టి మాఫియా వాహనాలను తనిఖీ చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. అక్రమ మట్టి మాఫియా కు అడ్డుకట్ట వేసే నాథుడే కరువైపోవడంతో అందుకు నడుము కట్టిన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 22వ తారీకుసోమవారం జమలాపురం నుండి ఎర్రుపాలెం తహసిల్దార్ కార్యాలయం వరకు నిర్వహించే ప్రజా చైతన్య పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద వంటావార్పు



కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

ఈ ప్రజా చైతన్య యాత్రలో ప్రజలు భాగస్వాములై ప్రకృతి సంపదను కాపాడుకునేందుకు ప్రజలు సహకరించి పాల్గొనాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆంగోతు వెంకటేశ్వర్లు, భేతి శ్రీనివాసరావు దివ్వెల ఆంజనేయులుఆంగోతురంగా తదితరులుపాల్గొన్నారు.

## గురు రాఘవేంద్ర పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు





జనసముద్రం న్యూస్,20 సెప్టెంబర్ బిజినపల్లి

బిజినపల్లి మండలంలో గురు రాఘవేంద్ర పాఠశాలలో పండుగ వాతావరణం సంతరించుకుంది.

దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పాఠశాలకు దసరా సెలవులు ప్రకటించడంతో పాఠశాల చివరి రోజు అయినాశనివారంపాఠశాలలో చిన్నారులు ఆహ్లాదకరమైన వేషధారణలో బతుకమ్మను అమర్చి మధ్యలో గౌరమ్మను పెట్టి భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో ఉత్సాహభరితంగా ఘనంగా బతుకమ్మ సంబరాలు .తోటి విద్యార్థులతో, పాఠశాలను ఉపాధ్యాయునులతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎద్దుల పద్మ జాదేవిమరియుఉపాధ్యాయినిఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## ఎస్ జి ఎఫ్ జిల్లాస్థాయి ఆటల పోటీలలో జ్ఞానదీప్ విద్యార్థుల ప్రతిభ.



జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 20 )ఎల్లారెడ్డిపేట

గత మూడు రోజుల నుండి రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరుగుతున్న అండర్ 14 అండర్ 17 జిల్లాస్థాయి ఆటల పోటీలలో ఎల్లాడిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ జ్ఞానదీప్ హై స్కూల్ కు చెందిన విద్యార్థిని,విద్యార్థులు, జోనల్ స్థాయికి,రాష్ట్ర స్థాయికి, ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి లక్ష్మీనారాయణ తెలిపారు. అండర్ గర్ల్స్ 14 వి రిషిక, బి.అక్షర, అండర్ 17 గర్ల్స్ బి.తన్విక బి. శ్రీవిద్య అండర్ బాయ్స్ 14 ఏం. రిషిత్ అండర్ 17 జిల్లాస్థాయి హై జంప్ ప్రథమ స్థానం సిహెచ్. శ్రీహర్షన్ అండర్ 14 కోకో ఎన్.గౌరీష్ జి. అభిజ్ఞ జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి విద్యతో పాటు క్రీడలు కూడా అవసరమని తెలియజేశారు.

## గీత విద్యాలయంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండిలోని గీతా విద్యాలయంలో ఈరోజు ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు తీరో క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో విద్యార్థినిలు పాఠశాలకు వచ్చి బతుకమ్మ ఆటలు ఆడుకున్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డైరెక్టర్ లింగారావు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి అని దీనిని తప్పకుండా తెలంగాణలో పుట్టిన వారందరూ



ఘనంగా జరుపుకోవాలని, పిల్లలకు అవగాహన కొరకు ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గుర్రం ఆనంద రెడ్డి ప్రిన్సిపాల్ కనకయ్య విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ టీ. మోహన్ ఆర్ఎంపీ డాక్టర్లకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.




కోరుట్ల నియోజకవర్గ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20:

మెట్ పల్లి ఇట్టి కార్యక్రమంలో బయో వేస్ట్ (ఇంజక్షన్స్, సిరంజేస్ )బయో మెడికల్ వేస్ట్ నీ బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా మాత్రమే తీసుకు వెళ్లగలరని కోరడం జరిగినది. అట్టి బయో మెడికల్ వేస్ట్ ని బహిరంగ ప్రదేశంలో వేయడం వలన చెత్త సేకరించే పారిశుద్ధ కార్మికులకు, పట్టణ ప్రజలకు మూగజీవాలకు జరిగే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదనీ, ఇట్టి బయో మెడికల్ వేస్టుని బహిరంగ ప్రదేశాల్లో వేయవద్దని కేవలం ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా మాత్రమే ఇవ్వగలరని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ మరియు పట్టణ ఆర్ఎంపీలు పాల్గొనడం జరిగింది.

## SRSP కాలువలో మృతదేహం లభ్యం

### మృతుడు ఫార్మసిస్ట్ అమరేందర్ గా గుర్తింపు




చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామ శివారులో చిట్యాలపల్లికి వెళ్లే SRSP కాలువ వంతెన వద్ద రేవెల్లి నుండి SRSP కాలువలో కొట్టుకువస్తున్న తులసినగర్ జగిత్యాల పట్టణానికి చెందిన ఆవారి అమరేందర్ (55) మృతదేహాన్ని స్థానికులు గుర్తుతెలియని మృతదేహంగా పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న చొప్పదండి పోలీసులు మృతుని జేబులు తనిఖీ చెయ్యగా అందులో పర్స్ మరియు ఫోన్ ద్వార అతని ఆచూకి తెలుసుకొనగా జగిత్యాల వాసిగా గుర్తుంచి వారి కుటుంబసభ్యులకి సమాచారం ఇవ్వగా, మృతుడు నిన్న మధ్యాహ్నం ఇంట్లో నుండి వెళ్లిపోగా జగిత్యాల పట్టణ పీఎస్ లో పిర్యాదు చేశామని చెప్పగా మృతదేహాన్ని బయటకి తీసి పోస్టుమార్టం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి పంపించి వారి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి పోలీసులు తేలిపారు. మృతుడు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఫార్మసిస్ట్ అని తేలిపారు.

## భద్రాద్రి రామున్ని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ దంపతులు





జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20
బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భీమపాక .నగేష్ దంపతులు శనివారం దివ్య క్షేత్రంభద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు ఆలయ అధికారులు సాంప్రదాయ రీతిలో జస్టిస్ నగేష్ దంపతులకు స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం వేద పండితులు, అర్చకులు జస్టిస్ నగేష్ దంపతులకు శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామాలయ కార్య నిర్వహణ అధికారి శ్రీ దామోదర్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

తమ స్వగ్రామం భద్రాచలం వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ శుక్రవారం నాడు మహాలయ పితృపక్షాల సందర్భంగాతమ సోదరులతో కలిసి తమ తండ్రిగారికి పిత్రు కార్యం నిర్వహించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## నవోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా





**చింతపల్లి సెప్టెంబర్ 20 (జనసముద్రం న్యూస్)**

చింతపల్లి మండలం కుర్మేడ్ గేట్ ఎక్స్ రోడ్‌లో ఉన్న నవోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బతుకమ్మ పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయులు అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. పూలతో అలంకరించిన బతుకమ్మ చుట్టూ విద్యార్థులు పాటలు పాడుతూ ఆడిపాడగా, సాంప్రదాయ వాతావరణం అలముకుంది. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ పాల్గొనడంతో పాఠశాల ఆవరణ పండుగ వాతావరణాన్ని తలపించింది. విద్యార్థులు సాంప్రదాయ ఆటలు, పాటలు ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జంగయ్య మాట్లాడుతూతెలంగాణ సాంప్రదాయాలను ఈ తరం పిల్లలకు పరిచయం చేయడం మా ప్రధాన లక్ష్యం. ఇలాంటివేడుకలు పిల్లల్లో ఆనందాన్ని పెంచడమే

కాకుండా సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వంశీకృష్ణ, పాండు, వెంకటేష్,సంధ్యారాణి,కావ్య, మాలతి, అమ్రిన్, మమత, శివాని, శిరీష, దివ్య తదితరులు పాల్గొన్నారు

## జ్ఞానదీప్ హై స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు.

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా**
**(సెప్టెంబర్ 20 )ఎల్లాడిపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ జ్ఞానదీప్ హైస్కూల్లో లో ఈరోజు ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. బతుకమ్మను తంగేడు పూలు గునుక పువ్వు బంతిపూలు రంగురంగుల తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులుస్కూల్‌కరస్పాండెంట్ మిట్టపల్లి లక్ష్మీనారాయణ



తోకలిసి బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

## అక్రమ ఇసుక రవాణాపై మధిర పోలీసుల ఉక్కుపాదం



**జనసముద్రం న్యూస్ మధిర ,సెప్టెంబర్ 20**

మధిర ప్రాంతంలో రాత్రి వేళలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను అదుపులో తీసుకున్న పోలీసులు.. మధిర నియోజకవర్గం వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా పై కఠినమైన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరిస్తున్న మధిర ప్రాంతంలో మాత్రం ఆగని ఇసుక అక్రమ రవాణా...మధిర జరుగుతున్న అక్రమ ఇసుక మట్టి రవాణాపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ .




## అనురాగ్ యూనివర్సిటీలో సూక్ష్మజీవ సాంకేతికతలు మరియు వ్యవసాయ నియమాలపై అవగాహన కార్యక్రమం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(సెప్టెంబర్.20)జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్ అనురాగ్ యూనివర్సిటీ,వ్యవసాయ శాస్త్రాల పాఠశాలలోని మొక్కల వ్యాధిశాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రేయ్ బోధంకర్ వ్యవసాయ ఇన్పుట్ డీలర్ల కోసం డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ సర్వీసెస్ (డిఏఈఎస్ఐ) కోర్సులో 40 మంది పాల్గొనువారికి అవగాహన తరగతి నిర్వహించారు.ఈ కార్యక్రమం “అజీవ మరియు జీవ ఒత్తిడుల నిర్వహణలో సూక్ష్మజీవులపాత్ర’అనే అంశంపై జరుగగా,ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ (ఎఫ్సిఓ) 1985 మరియు కేంద్ర పురుగుమందుల బోర్డు మరియు రిజిస్ట్రేషన్ కమిటీ సిఐబిఆర్సినియమావళిగురించి కూడా వివరించారు. డాక్టర్ శ్రేయ్ బోధంకర్ పంటల ఉత్పాదకత పెంపు,నేల ఆరోగ్యం మెరుగుదల, వ్యాధుల నియంత్రణలోఉపయోగపడేసూక్ష్మజీవులప్రాముఖ్యత ను వివరించారు.





అదేవిధంగా,బయోఫెర్టిలైజర్లుమరియుబయోపెస్టిసైడ్స్‌వినియోగంలోశాస్త్రీయ,చట్టపరమైననియమాలనుపాటించాల్సినఅవసరాన్ని కూడా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.నారాయణ రెడ్డి (డీన్),ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయణ సీనియర్ ప్రొఫెసర్,అగ్రానమీ విభాగం,డాక్టర్ ఎస్.నర్సింహ రెడ్డి రిటైర్డ్ సీనియర్ సైంటిస్ట్,కెవికె గడ్డిపల్లి,డాక్టర్ ఎం.శ్రీశార్ అసిస్టెంట్ ప్రొఫెసర్,జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్ విభాగం తదితరులు పాల్గొన్నారు.

వారి సమక్షం కార్యక్రమానికి మరింత ప్రాధాన్యతను తీసుకువచ్చింది.

ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం వ్యవసాయ ఇన్పుట్ డీలర్లకుతాజాశాస్త్రీయజ్ఞానాన్నిచేరవేయడం.ఎందుకంటే వారు శాస్త్రవేత్తలు మరియు రైతుల మధ్య వంతెనలుగా పనిచేస్తారు.

ఈవిధంగా రైతులకు నేరుగా ప్రయోజనం కలగడం, స్థిరమైనమరియు నియంత్రిత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం జరుగుతుంది.

## నర్మెట్టలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభానికి సిద్ధం
## - డ్రై రైన్ తో ఫ్యాక్టరీ సామర్థ్యాన్ని పరిశీలించిన మంత్రి తుమ్మల





**జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 20 కోహెడ : (కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట్ట గ్రామంలో నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీనీ శనివారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి తో కలిసి శనివారం సందర్శించి డ్రై రన్ ద్వారా జరుగుతున్నముడిపామాయిల్‌ఉత్పత్తినిపరిశీలించారు . ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రపంచంలోని అత్యాధునిక యంత్రాలతో కూడిన యంత్రాలతో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచేలా నార్మెట్టాలో అయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ని నిర్మించారని తెలిపారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించి, ఫ్యాక్టరీ వద్ద రాష్ట్రంలోని లక్షమంది ఆయిల్ ఫామ్ రైతులతో సభ నిర్వహిస్తామని అధికారులు వెల్లడించారు.రాష్ట్ర మంత్రిగా మొదటి సంతకం ఈ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీనిర్మాణానికిసంబంధించినదిచేశారనితెలిపారు. ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపి నిధులకు ఎక్కడ సమస్య రాకుండా చూశారు. జిల్లా అధికార యంత్రాంగం మరియు ఆయిల్ ఫెడ్ అధికారులు ఫ్యాక్టరీ నిర్మాణ వేగంగా జరిగేలా చూశారు. వారికి అభినందనలు.

అధిక వర్షాలతో మధ్యలో కొంత అంతరాయమైన పనులు వేగంగా జరిగాయి. మన దేశం ప్రతి సంవత్సరం వంట నూనె కోసం లక్ష కోట్ల రూపాయలను ఇతర దేశాలకు చెల్లిస్తుంది. కేవలం మూడు శాతం నూనె మాత్రమే మన దేశంలో తయారవుతుంది.ముఖ్యమంత్రి ఆదేశాలతో ఇక్కడ ఆయిల్ రిఫైనరీ కూడా నిర్మిస్తున్నారు

కల్తీ లేని స్వచ్ఛమైన వంట నూనె ఇక్కడ ఉత్పత్తి అవుతుంది వెల్లడించారు.

ఎలాంటి పొల్యూషన్ రాకుండా పామాయిల్ గింజల పిప్పి తో 4 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామనీ తెలిపారు.

కరెంటు ఇబ్బందికి కూడా ఫ్యాక్టరీ కి ఉండదని పేర్కొన్నారు.గింజల నుంచి కూడా ఆయిల్ ను ఉత్పత్తి చేస్తున్నాము. దాంతో రైతులకు మరింత ఆదాయం సమకూర్తుంది.ఈ ఫ్యాక్టరీలో ఓ.ఇ.ఆర్ కూడా అధికంగా ఉండడంతో భవిష్యత్తులో ఇక్కడ నిర్ణయించే ధరను నిర్ణయించి దేశంలోని ఆయిల్ ఫామ్ రైతులకు చెల్లించడం జరుగుతుందని అన్నారు. సిద్దిపేట జిల్లా పీఠభూమిలో ఎత్తైన స్థానంలో ఉంది రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కేంద్ర స్థానంలో ఉంది ఎక్కడి నుండైనా సులభంగా ఆయిల్ ఫామ్ గెలలను రవాణా చేయవచ్చు నని చెప్పారు. రైతులకు మూడు రోజుల్లోనే పేమెంట్ చెల్లిస్తున్నారు.

దేశంలో 13 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగుతుందని చెప్పారు

దానిలో సుమారు పది లక్షల ఎకరాలు తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ లోనే ఉందని తెలిపారు.

మానవ జన్మ ఉన్నంతవరకు ఆయిల్ ని వాడుతూనే ఉంటారు. కాబట్టి పామాయిల్ రైతులకు డోకా లేదు భయపడకుండా ఆయిల్ ఫామ్ సాగు చేయాలని కోరారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 2 లక్షల 79 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట వస్తుంది. ఈ సంవత్సరంలో మరో లక్ష ఎకరాలు అదనంగా రావాలి రాష్ట్రంలో ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక లక్ష ఎకరాల పామాయిల్ సాగు జరగాలి. రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల భూమి ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూలంగా ఉంది. 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరిగితే మనమే దేశంలో మొదటి స్థానంలో ఉంటామని వెల్లడించారు.

ఆంధ్రాలో 40 సంవత్సరాల క్రితం ఆయిల్ ఫామ్ మొక్కలనను నాటడం ప్రారంభించారు.

ఇప్పుడు అక్కడఐదు, ఆరు లక్షల ఎకరాల్లో సాగు అవుతుందని పేర్కొన్నారు.

రాబోయే రెండు, మూడు సంవత్సరాల్లోనే 6 లక్షల ఎకరాల్లో సాగు చేసి దేశంలోనే నెంబర్ వన్ గా తెలంగాణని నిలపాలని అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా మొదటి స్థానంలో నిలవాలనేది తమ ఆకాంక్ష అన్నారు.

ఉద్యానవన శాఖ రాష్ట్ర డైరెక్టర్ జిల్లా కలెక్టర్లు మరియు జిల్లా అధికారులతో సమన్వయం చేస్తూ మండలాల వారీగా ఆయిల్ ఫామ్ తోటల పెంపకం టార్గెట్ పెట్టి దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

అంతర పంటగా కోకో, జాజి లాంటి పంటలు వేసుకోవాలని సూచించారు. పామాయిల్ పంటలలో దిగుబడి తగ్గకుండా వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఉద్యానవన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ దిగుబడి పెంచేలా రైతులకు సూచనలు సలహాలు అందించాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వం టన్నుకు25 వేల రూపాయల ధర చెల్లించాల్సి అవసరం ఉందన్నారు.

రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ, రైతుల కోసం నిరంతరం పరితపించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సమయానికి సమకూర్చేలా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతులకు యూరియా అందించేలా కేంద్రంతోఎప్పుడుమాట్లాడుతూనే ఉన్నారని అన్నారు. ఆయిల్ ఫామ్ ప్యాక్టరీన పూర్తయి రాష్ట్ర ముఖ్యమంత్రి చే ప్రారంభించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు.

జిల్లా కలెక్టర్ హేమావతి మాట్లాడుతూ, సిద్దిపేట జిల్లా రైతుల అదృష్టవంతులు అని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ పంటను అమ్మకానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా స్థానికంగానే ఫ్యాక్టరీ సిద్ధం

అయిందని. ప్రభుత్వ ఆదేశాలతో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీనిర్మాణంద్వారాపూర్తిచేసి నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ రఘునందన్ రావు, ఉద్యానవన శాఖ రాష్ట్ర డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమా అగ్రవాల్, అయిల్ ఫెడ్ ఎండి. శంకరయ్య, జిల్లా ఉద్యానవఅధికారి సువర్ణ, ఆయిల్ ఫెడ్, ఉద్యానవన వ్యవసాయ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వింజమూరులో గ్రామంలో మహాలక్ష్మి డెవలపర్స్ అక్రమ వెంచర్ ఏర్పాట్లు.

### వింజమూరుగ్రామపంచాయతీకిరావాల్సినఆదాయం దెబ్బతింటూ గ్రామాభివృద్ధి ఆటంకం ప్రభుత్వ నిబంధనల వర్తించవా... ?



**సెప్టెంబర్ 20(జనసముద్రంన్యూస్ చింతపల్లి)**

చింతపల్లి మండలం వింజమూరు గ్రామ శివారులో మహాలక్ష్మి డెవలపర్స్ పేరిట భారీగా భూములను అక్రమంగా వెంచర్‌గా మలుస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సుమారు 9 ఎకరాలు 16 గుంటల వ్యవసాయ భూమిని ఎలాంటి ప్రభుత్వ అనుమతులులేకుండానేనాన్‌అగ్రికల్చర్ భూములుగా మార్చిప్లాట్లరూపకల్పనకుప్రయత్నాలుజరుగుతున్నాయి.సర్వే నంబర్లు 749/4, 749/5, 749/6, 750/4, 750/5, 750/A పరిధిలో ఉన్న

ఈ భూమిలో ఇప్పటికే అంతర్గత రోడ్లు, సిమెంట్ ప్రహరీ గోడ గేట్లు ఏర్పాటు చేసినట్టు స్థానికులు తెలిపారు.

గ్రామస్థుల ఆవేదన ప్రకారం, ఈ అక్రమ వెంచర్ కారణంగా వింజమూరు గ్రామపంచాయతీకి రావాల్సిన ఆదాయం దెబ్బతింటూ గ్రామాభివృద్ధి ఆటంకం ఎదుర్కొంటోంది.

ఈ విషయమై గ్రామస్థులు ఇప్పటికే తహసిల్దార్ ఎంపీడీవో ఆర్డీఓలకు వినతిపత్రాలు సమర్పించినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు.తహసిల్దార్ కార్యాలయాన్ని

సంప్రదించిన ప్రజలకు ఈ వెంచర్‌కు మేము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు అని అధికారులు స్పష్టంచేశారు. అయినా రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా పనులు కొనసాగిస్తూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు.ఇప్పటికైనాఅధికారులుక్షేత్రస్థాయిలో విచారణ జరిపి అక్రమ వెంచర్‌పై తగిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ నిబంధనలు కఠినంగా అమలు చేయాలిఅని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# సిపిఎం శ్రేణులలో ఉత్సాహం నింపిన పాదయాత్ర

- లక్ష్మీపురం నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర
- తహసిల్దార్ కార్యాలయం వద్ద పాదయాత్ర ముగింపు సభలో
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు



**బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, సెప్టెంబర్ 20 :-**
మల్లుభట్టివిక్రమార్కకాంగ్రెస్‌కు ఉపముఖ్యమంత్రివా, తెలంగాణ రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రివా సమాధానం చెప్పాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ లో ఉన్నవారే పేదవారా, కాంగ్రెస్ లో లేకపోతే వారు పేదవారు కాదా, ఇందిరమ్మ ఇల్లు మంజూరులో పక్షపాతం మానుకోకపోతే మీ ఇంటిని ముట్టడిస్తామని పోతినేని సుదర్శన్ రావు మల్లు భట్టి విక్రమార్కను హెచ్చరించారు. అర్హులైన వారికిందరమ్మ ఇల్లు ఇవ్వాలని, ఇందిరమ్మ గ్రామ కమిటీలను రద్దు చేయాలని, గ్రామపంచాయతీలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర మండల పరిధిలోని లక్ష్మీపురం నుంచి బోనకల్ తహసిల్దార్ కార్యాలయం వరకు సాగింది. ఈ పాదయాత్రను లక్ష్మీపురం గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు మాదినేని నారాయణ సిపిఎం జెండా ఊపి ప్రారంభించారు. అమరజీవి కిలారు తిరుపతయ్య స్థూపం నుంచి
ఈ పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా కిలారు తిరుపతయ్య స్థూపానికి పోతినేని సుదర్శన్ రావు పూలమాలవేసి నివాళులర్పించారు. సిపిఎం పతాకాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఎగరవేశారు. అనంతరం పోతినేని సుదర్శన్ రావు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభమైంది. ఈ పాదయాత్ర లక్ష్మీపురం, గోవిందాపురం ఎల్, గార్లపాడు, రావినూతల, బోనకల్, మండల తహసిల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది.
తహసిల్దార్ కార్యాలయం ముందు రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల తహసిల్దార్ మద్దెల రమాదేవికి పోతినేని సుదర్శన్ రావు, మడిపల్లి గోపాలరావు, చింతలచెరువు కోటేశ్వరరావు, మాదినేని వీరభద్రరావు తదితరులు అందజేశారు. అనంతరం ముగింపు సభ జరిగింది.ఈ సభలో పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ ఆనాడు మధిర ఎమ్మెల్యేగా ఉన్న బోడెపుడే వెంకటేశ్వరరావు సిపిఎం కార్యకర్తల అభివృద్ధి కోసం పనిచేయలేదని, మధిర నియోజకవర్గ అభివృద్ధి కోసమే పనిచేశారన్నారు. ఆనాటి సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఆనాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నియోజకవర్గాల లాగా మధిర నియోజకవర్గం అభివృద్ధి చేయాలని బోడెపుడి వెంకటేశ్వరరావు కృషి చేశారన్నారు. కానీ ప్రస్తుత మధిర ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కేవలం కాంగ్రెస్ కు చెందిన వారికి మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇస్తున్నారని, ఇది ఎక్కడ న్యాయమని ఆయన ప్రశ్నించారు. సిపిఎం పోరాటాలు ఎలా ఉంటాయో గతంలో అధికారంలో ఉన్న పాలకులకు తెలుసునని, మరల అదే పరిస్థితి తమకు కల్పించి ఇబ్బందులు ఎదుర్కోవద్దని బట్టి విక్రమార్కకు హితవు పలికారు. ప్రభుత్వం అంటే ప్రజలందరికీ సమానంగా సంక్షేమ పథకాలు అందించాలే గాని కేవలం కాంగ్రెస్ లో ఉన్న వారికి మాత్రమే సంక్షేమ పథకాలు ఇస్తామంటే సిపిఎం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రజలకు ఇస్తుంది ప్రజల సొమ్మేనని, మీ సొమ్ము కాదని అది తెలుసుకొని పక్షపాతంగా కాకుండా ప్రజాస్వామ్యతంగా వ్యవహరించాలని హితవు పలికారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తాము రాజకీయాలకి అతీతంగా పనిచేస్తామని, పక్షపాతం వహించమని భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి నేడు పక్షపాతంగా మల్లు భట్టే విక్రమార్క వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ పద్ధతి మానుకోవాలని లేకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. డిప్యూటీ సీఎం గా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు ఇంత కుంచితబుద్ధి ఎందుకని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కండువాకప్పుకుంటేనే ఇల్లు ఇస్తామని బెదిరింపులకు దిగటం బాధాకరమన్నారు.

మల్లు భట్టి విక్రమార్క తన పద్ధతి మార్చుకొని ప్రజాస్వామ్యతంగా ప్రవర్తించకపోతే వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు.
ఈరోజు పాదయాత్రకు వచ్చిన వందలాదిమంది నిరుపేదలు తాము డబ్బులు ఇస్తే రాలేదని కడుపు మంటతో పాదయాత్రకు వచ్చారన్నారు. మీలాగా సభలకు,సమావేశాలకు, శంకుస్థాపనలు,
ప్రారంభోత్సవాలకు డబ్బులు ఇచ్చి ప్రజల్ని తెచ్చుకొనే అలవాటు సిపిఎం కి లేదన్నారు. గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ఎర్రబోయిన నాగేశ్వరరావుని కాంగ్రెస్ గూండాలు అతి కిరాతకంగా హత్య చేశారని, ఆమెకు కూడా
ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదంటే భట్టి విక్రమార్క ఎంత పక్షపాతంగావ్యవహరిస్తున్నారోఅర్థంఅవుతుందన్నారు.
అదేవిధంగా గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన వికలాంగుడు కన్నెపోగు బాబు ఇల్లు కూలిపోతే ఇల్లు ఇవ్వలేదంటే మల్లు భట్టి విక్రమార్క బుద్ధి ఎంత నీచంగా ఉందో అర్థమవుతుందన్నారు. ఇది పోరాటానికి ప్రారంభం మాత్రమేనని మల్లు భట్టి విక్రమార్క తన పక్షపాతాన్ని విడనాడకపోతే అర్హులైన ఇందిరమ్మ పేదలందరితో భట్టి విక్రమార్క ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యతంగా వ్యవహరిస్తారో పక్షపాతంగా వ్యవహరిస్తారో మల్లు భట్టి విక్రమార్క తేల్చుకోవాలని సూచించారు.

# నిరక్షరాష్ట్ర నిర్మూలన కోసం అందరూ కృషి చేయాలి

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 20 :-**
మండలంలోని ముష్టికుంట్ల ఎంపీపీ ఎస్ పాఠశాల నందు ఉల్లాస్ వాలంటీర్స్ ట్రైనింగ్ శనివారం ఉదయం నిర్వహించారు. ఈ శిక్షణకు ఈవో ఏ ఎస్, వాలంటీర్స్ హాజరయ్యారు. 12 మంది వాలంటీర్స్ కు మార్గదర్శి పుస్తకాలను పంచడం జరిగింది వారికి ఒక్కొకరికి పది చొప్పున అక్షరాత పుస్తకాలను ఇవ్వడం జరిగింది. నిరక్షరాక్షిత నిర్మూలన కోసం అందరం కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేశారు.
ఈ కార్యక్రమానికి ఆర్పీలుగా జి నిర్మల, ఎం రామ్మోహన్ ఆచార్యులు, జె కృష్ణవేణి వివరించారు.
ఈ కార్యక్రమంలో ఆర్పిలు, ఈవో ఏలు పాల్గొన్నారు.



# MBBS సీటు సాధించిన COE అలుగునూర్ విద్యార్థిని అవంతి ఘనంగా సన్మానించిన జోనల్ అధికారి కె.ప్రత్యూష



**కరీంనగర్(జనసముద్రం న్యూస్):**
తేది:20.09.2025 శనివారం రోజున విద్యార్థిని అవంతికి ఘనంగా సన్మానం జరిగింది. ప్రతిభ గురుకుల కళాశాల ఆలుగునూర్ COE యందు బైపిసి పూర్తిచేసిన ఈ సంవత్సరం NEET మెడికల్ ఎంట్రన్స్ యందు ఉత్తీర్ణత సాధించిన గ్రామం గురుడుపేట, కౌటాల మండలం, కొమురం భీమ్ జిల్లా, ఆసిఫాబాద్ కు చెందిన బూర్ల అవంతి, 383 మార్కులతో మంచి ర్యాంకు సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో ఎంబీబీఎస్ సీట్ సాధించింది.
ఈ సందర్భంగా విద్యార్థిని అవంతిని జోనల్ ఆఫీసర్ కె ప్రత్యూష మేడం గారు మరియు సిఓఈ అలుగునూర్ స్టాఫ్ శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.

# ఎం.ఎల్.హెచ్.పి లకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించిన జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికార రాజశ్రీ సిపిసిహెచ్ కార్యక్రమంలో భాగంగా





**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ , సెప్టెంబర్ 20:**
నిజామాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో శనివారం రోజున సిపిసిహెచ్ కార్యక్రమములో భాగముగా ఎం.ఎల్.హెచ్.పి లకు
జరుగుచున్న శిక్షాన కార్యక్రమములో భాగముగా ఇంటర్నల్ ఎగ్జామ్స్ మరియు ప్రాక్టికల్ పరీక్షల ను జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి రాజశ్రీ అధ్వర్యంలో నిర్వహించినారు.
శిక్షణ కాలం పూర్తి అయిన పిదప నిర్వహించిన
ఈ మౌకిక పరీక్షలో వారు ప్రదర్శించిన ప్రతిభ ఆధారంగా మార్కులు కేటాయించినట్లు డిఎం అండ్ హెచ్ ఓ డా.రాజశ్రీ తెలిపినారు.
దీనికి గానూ ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్ గా డా.నిరూప్ రెడ్డి పిల్లల వైద్య నిపుణులు మరియూ ప్రోగ్రామ్ అధికారి ఏ ఏ ఎం డాక్టర్ రాజు గౌడ్ ఇంటర్నల్ ఎగ్జామినర్ గా విధులునిర్వహించారు.మొత్తం10మందిఎం.ఎల్.హెచ్.పి లు ఈ ప్రాక్టికల్ పరీక్షలకు హాజరైనట్లు డా.రాజశ్రీ జిల్లా జిల్లావైద్యమరియుఆరోగ్యశాఖ అధికారి తెలియజేయడం జరిగింది.

# గర్శకుర్తి గ్రామ చెరువు కబ్జ అక్రమ మరియు నీటి వినియోగం పై చర్య తీసుకోవాలి చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కు వినతి

**జనసముద్రం న్యూస్ , సెప్టెంబర్ 20:**
గంగాధర మండలం గర్శకుర్తి గ్రామ చెరువు కబ్జ అక్రమ నీటి వినియోగం గురించి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అద్వర్యంలో మత్స్యకార కుటుంబ సభ్యులు పెద్ద ఏత్తున M L A క్యాంపు అపిసు గంగాధర వెల్లి చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ను కలిసి వినతి పత్రం ఇచ్చారు.
దానికి వారు సానులంగా స్పందించి, మీకు అండగా వుండి సమస్యను పరిస్కారం చేస్తానని హామి ఇచ్చినారు. గర్శకుర్తి గ్రామ ఊర చెరువును మొత్తం సర్వే నిర్వహించాలని గంగాధర తహసిల్దార్ కు శాసన సభ్యులు మేడిపల్లి సత్యం చెప్పారు.
ఈ కారిక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం గ్రామ అధ్యక్షుడు కోలకాని సంజీవ్ కుమార్, కోలకాని ఆనంద్, కోలకాని భూమయ్య, కోలకాని కనకయ్య, తోపాటు చాలా మంది మత్స్యకారులు పాల్గొన్నారు









Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram